గౌరీ రామాయణము



చాగంటి గౌరీదేవి

గౌరీరామాయణము

THIS BOOK IS PUBLISHED
WITH THE
FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATHI DEVASTHANAMS
UNDER THEIR SCHEME AID TO PUBLISH
RELIGIOUS BOOKS

దాగంటి గౌరీదేవి
గ్రేడు I హిందీ పండితులు (రిటైర్డు)
ఆర్. పి. యమ్. హైస్కూలు
పెదబొడ్డేపల్లి, వయా నర్సీపట్నం
విశాఖపట్నం జిల్లా

చాగంటి గౌరీదేవి

ప్రతులు : 1000
ప్రథమ ముద్రణ ; మార్చి 1992

వెల : 15-00 రూ.

PRINTED AT
SRINIVASA TYPESETTERS
(Computerised Composing)
1-18-12 Post office Street,
Sriramnagar,
Kakinada 533 003
Phone : (0884) 71839

గౌరీ రామాయణము

రెండవ భాగము

సుందరకాండ నుండి ఉత్తరకాండ వరకు

విషయ సూచిక

సుందరకాండము

యుద్ధకాండము

ఉత్తర కాండము







శ్రీ గౌరీరామాయణము

సుందరకాండము

కం:- శ్రీరామ రామయని మది
కోరి భజించెదను సతము కోసలపతికిన్
నీరాజనముల నిడిభవ
భారము దొలగించి వేగ పాలింపుటకై ॥ 1

వచనము:- ఆ సముద్రము దాఁటి కపివరులందరును తమతమ బలంబులు చెప్పుకొని శతయోజన పరిమితిగల సాగరమును దాట జాలక జాంబవంతుని బురస్కరించుకొని హనుమంతుని కొనియాడి, నీవు దేవాంశసంభూతుడవు. పరాక్రమశాలివి. నీవు దక్క ఈకార్యమును సాధింపగల వారు లేరని, ప్రోత్సాహపరచిన - వాయునందనుడు తన భీమ విక్రమమును దలచుకొని విజృంభించి ఒక్క యుదుటున నా సముద్రమును దాటుటకై పైకెగిరెను. ఆ ఉరుకునకా పర్వతమదరి దద్దరిల్లెను. అతని పూనిక కతని పాదముల వద్దనున్న బండరాళ్లన్నియు క్రిందకణచబడెను. మిగిలిన వానరులొక్కసారి తమతమ స్థానములనుండి కదలిరాయిరి. 2

కం:- శ్రీ రామదూతగానా
ధీరోదాత్తుండు హనుమ తేజముతోడన్,
చేరుట కొఱకాలంకను
వారిధి లంఘించి యెగిరె వాయుబలమునన్ ॥ 3

కం:- శతయోజన పరిమితిగల
అతి దుర్గమమైన జలధిపతి సాహసియై
చతురత తానెగిరెనయా
యతులిత బలశాలి దాఁటి యంబుధివేగన్ ॥ 4

తే.గీ.:- వారు విస్మయయుతులగు తరలిరావు
వాయునందనుఁగనుఁగొని వారి విభుడు

సాని సత్త్వమ్ము దెలియంగ సానికెదురు
నిలుచి కెరటాలు పొంగెను నింగి వరకు ॥ 5

కం:- మునుదేవత లందరు నను
పనియని ప్రార్థింప సుధను బడయుట కొఱకున్
వినయంబున నఖగిరినే
ఘనుడగు నామౌనివరుడగస్త్యుడు ద్రావన్ ॥ 6

తే.గీ.:-ఒక్క కోతికి భయపడి యుండనేల
నీని గర్వమ్మునిప్పుడే వేసరింతు
ననుచు లేచెను అంబుధి యాకసమున
యాంజనేయుని గమనమ్మునడ్డగింప ॥ 7

వచనము:- హనుమంతుడును ఉత్తుంగ తరంగములతో నెగురు జలరాశిని జూచి, ఈసాగరము నాపయనమున కాటంకము గలిగింపుచున్నది. నేనిట్టులైనను లంకాపురముచేరవలసియున్నది. ఆకాశమార్గమున బోవలెనని యోచించి, అయినను పెద్దలయెడ వినయమున ప్రవర్తింపవలయును కార్యసాధనకు గర్వము పనికిరాదని భావించి, సాగరునకును, వరుణ, వాయువులకును మనమ్మునందే అంజలిఘటించి, శ్రీరాముని కార్యార్థమై పోవు నన్ను దీవించుడని వినయమ్ముప్రకటించి సూక్ష్మదేహుడై రామనామము స్మరించి మరల నెగిరెను. అంతట సాగరుడు శాంతించి అతని శ్రమనివారించుటకై తనలోనున్న మైనాకపర్వతమును బంపెను. ఆ పర్వతము మహావేగమున సముద్రమునుండి పైకిలేచెను. హనుమంతడది జూచి యిది యేదేరక్కసి గాబోలు, నాదారి కాటంకము గలిగించుచున్నదని భీమరూపమున తన ముష్టితో నెట్టిన నాగిరియొక దివ్య రూపముతో నిలచి, వాయునందనా! నీవు శ్రీరాముని కార్యార్థమై పోవుచున్నావు యిట ఒక క్షణమాగి అలసట దీర్చుకొనుము. ఇందలి ఫలమూలములనారగించి యొక్కింత విశ్రమింపుము. ఇంద్రుడు తన వజ్రాయుధముతో పర్వతముల రెక్కలు ఛేదించెను. అప్పుడు నీ తండ్రి నన్ను రక్షించి ఈ సాగరమున నుంచెను. అప్పటి నుండియు నిందుమునిగియుంటిని. నీవు వాయుపుత్రుడవని తెలిసి, నీకు

మార్గాయాసము నివారింపవచ్చితివని, హనుమంతుడు సంతోషించి, నీ
యుపకారమునకు మెచ్చితిని. కాని ఈ సాయంకాలమునకే నేను
లంకానగరమున కరుగవలయును. అయినను నీవు వచ్చితివిగాన
నీకక్షణముందుండెదనని, తనకాలాపర్వతముపై మోపి, మరల
వాయువేగంబున ముందుకు సాగెను. 8

కం:- అమరాధిపుడంతట తన
అమరుల బిలిపించి యిపుడు హనుమయొకండే
తమకమున నేగుచుండెను
అమరారిపురంబు జొచ్చియవనిజ జూడన్ ॥ 9

తే.గీ.:-ఉక్కు మిగిలిన రక్కసుల్ లెక్కమంది
గా ముమున్నారు లంకని కపిని జూచి
జేరనిత్తురె ఏవినా సీత కడకు
అంజనేయుండు వారిని దంచగలడె ॥ 10

కం:- పన్నగ జనని సురసన్
దిన్నగ జనివాని బలముదెలియుట కొఱకున్,
ఎన్నక జేసితి నిపుడే
మన్నన యేయనిన వారు మంచిదియనగన్ ॥ 11

వచనము:- దేవతల పంపున నాసురసయుభీకరముగా నోరుదెరచి
హనుమంతుని యెదురనిలచి మ్రింగబోయెను. హనుమంతుడు
దానియాకారము జూచి ఓసి రక్కసీ! నేను శ్రీరాముని కార్యార్థినై
బోవుచుంటిని దారి తొలగు మన. ఆ సురస నోరుతెరచి వానిని
బట్టుకొన, వాయునందనుడు, నేను రామకార్యము సాధించి మరల
వచ్చిన కాహారమయ్యెద విడువుమన నాసురస. ఓయీ వానరా
నీమాట నేను నమ్మను నిన్నిపుడే మ్రింగెదనని భీ
నోరుదెరచెను. హనుమంతుడు తన కాయమును పెంచి
బోయెను. ఆ సురసయు నింకను తన ఆకారమును పెంచెను. అంత
వాయునందనుడు సూక్ష్మరూపుడై దాని యుదరమున ప్రవేశించెను.
దాని సాహసమునకు మెచ్చి సురస నిజరూపమున నిలచి

వాయునందనా! నీ బలంబును పరీక్షించుటకే దేవతల పంపున వచ్చితిని. నీవద్వితీయ బలసంపన్నుడవు. పోయిరమ్ము. నీకు విజయముకలుగునని పలికి యదృశ్యమయ్యెను. హనుమంతుడును ముందునకు సాగెను. ఇంతలోతన్నెవరో క్రిందికి లాగుచున్నట్లుగా దని పరికించి చూడ ఛాయాగ్రాహియైన సింహికయను నొక భయంకరమైన జలచరము ఆంజనేయుని నీడను గ్రహించి వానిని క్రిందికిలాగుచుండెను. దక్షిణసాగరమున ఛాయాగ్రాహియను రక్కసి గలదని తాను మున్ను సుగ్రీవుని వలన వినియున్నందున తన కాయమును పెంచి దానితో తలపడెను. అట్లు కొంతసేపు సింహికతో పోరాడిదానిని బరిమార్చి దాని రక్తముతో దడిసిన శరీరము గలవాడై అస్తమించు సూర్యబింబముతో సమానముగా శతయోజనపరిమితమైన ఆ సముద్రమున కవ్వల తీరమున గల త్రికూట పర్వతముపై దుమికెను. వాని యురుకునకా పర్వతముదద్దరిల్లి అందలి వృక్షములనున్న పుష్పములన్నియురాలెను. వాయునందనునిపై దేవతలు కుసుమ వృష్టి గురిపించిరోయనునట్లుండెను. ఆ పర్వత శిఖరమునెక్కి జూడనా పర్వతము నానుకొని యున్న భూ భాగమున కవ్వల లంకానగరము గోచరించెను. ఆ వనమంతయు శోభాయమానమై కన్నులకు విందొనర్చెను. ఆ వనసౌందర్యమున కలరి యందునిలచెను. సాయం సమయమున మలయ మారుతములు వీవ తన శ్రమ యంతయు మరచి నూతనోత్సాహంబు నిండ మనసంతయు సంతోషంబున పొంగి పోయెను. 12

ఆంజనేయుడు లంకానగరమును ప్రవేశించుట

సీ:- మారేడునేరేడు మామిడి వృక్షముల్
కరవీర ఖర్జూర ఘనరసాల
నారికేళవనము, నాగపున్నాగముల్
చందన వృక్షముల్ జాలగలిగి

సింధూర యశ్వత్థ కింశుకాశోకముల్
పకుళ బిల్వకపిత్థ వనములన్ని
నిమ్మ కదంబముల్ నింగినంటుచు నుండె
విరియ బూసిలతలు విస్తరింప. 13

తే.గీ.:—మాలతీ మాధవీలతల్ మధువునింప
తనివిదీరంగ భ్రమరముల్ ద్రావిద్రావి
భ్రమరకన్నెల దరుముచు బడియె వెంట
మధుకరంబులు అన్నియు మత్తుజెంది ॥ 14

వచనం:— సాయం సమయమగుచున్నదిగాన, పట్టణము ప్రవేశింప వలయును. అని ఆ పర్వతమునుండి క్రిందికి దిగెను. ఆ దిగువనున్నయా కాసారములు జలపూరంబులై, కలహంస, క్రౌంచ, చక్రవాక, చకోర పక్షి సంకులంబులతో, అల్లిబిల్లిగ విరియబూసిన తామరపద్మములతో, నా పద్మములపై వ్రాలి మధువును గ్రోలిగ్రోలి మత్తిల్లిన భ్రమరములతోడను, తామరలకాంతులు తగ్గించుచు తమ సోయగమును వెల్లివిరియ విచ్చుకొనిన కలువలతోడను, కన్నుల కానందము గూర్చు నాసరోవర తీరమున గల చంద్రకాంత శిలా నిర్మితములైన సోపానములును, వానికిరుప్రక్కల నిలువబడిన సాలభంజికలును, నందనవనమునే ధిక్కరించుచున్నట్లున్నది. దూరమునుండి యగుపడు పెద్దపెద్దగోపురములును, పెద్దపెద్ద బురుజులు గలిగిన కోటయు, గమింపశక్యముగాకయున్నతమై యొప్పుచుండెను. కోటచుట్టునుగల అగడ్తలు మత్స్య, మకర, కూర్మంబుల తోనిండి యుండ, యందు మదగజంబులు జలక్రీడలలో నిత్యము మునిగిదేలు చుండును. భయంకరాకారులగు రాక్షస వీరులాపురము చుట్టును కాల, పక్షుస, అర్ధహస్తులై తిరుగు చుందురు. అట్టి లంకానగరమునకుత్తర ద్వారదేశమున నిలచియూరి హనుమంతుడు ఆశ్చర్యముతో పట్టణమువంక జూచెను. 15

కం:— సురలైనను గనజాలని
పురమిది గమియింపవలయు, బిందుగనైనన్

దరి చేర్చుచు రాఘవు డీ
పురనాథుని దునిమియెట్లు బొందును సీతన్! 16

కం:- హరచతురాననులిచ్చిర
సురవైరికి వరములన్ని, కోటలిదానన్
నరునకు వశమా వీనిని
దురమునగెలువంగ జూడ దుస్సాహసమే ॥ 17

కం:- నేనెటు జొచ్చెదనీపురి,
జానకినెటు గందునిందు, సంగతి ఏవియున్
మానిని జాడలుచెప్పక
ఘు నాయకు వద్దకెట్లు బోయెదమరలన్ ॥ 18

కం:- వాయువు గూడను జొరదీ
నాయకులకు గానబడక నాకెటు జెల్లున్.
బోయినచో ప్రాణంబులు
దీయక ఏడువంగబోరు తెరవేదియికన్ ॥ 19

వచనము:- అని చింతించి. శ్రీరామచంద్రుని కార్యార్థమై వచ్చితిని గాన. ఆ రామచంద్రుడే నాకు సహాయంబగుగాకయని. మరల్ధైర్యము దెచ్చుకొని. భక్తితో రామునకు మనె వందనం బాచరించి. ఉత్సాహంబును జెందుకొని. సూక్ష్మరూపముతో అంగుష్ఠ మాత్రదేహుండై ద్వారప్రవేశము చేయబోయెను. అంతనా పుర ద్వారము గాచుకొని యుండు రక్కసి భీకరాకారముతో పెద్దగా నార్చి. ఓరీ! మర్కటాధమా! ఎందుండువాడవు! ఏమిందేల వచ్చితివి? నన్నుగమనింపగలవే! యని యదలించిన వాయునందనుడు మెల్లగవినయము దీపింప ఈ పురసౌందర్యమును జూడవచ్చితి నంతియేకాని వేరుకాదు. అంతకును నీవెవరు? దారిబిడువుమన, నారక్కసి. నేనిలంకిణియను గ్రామదేవతను. లంకాధీశుని ఆజ్ఞమేరకు నిందుగాపుందును. నన్ను దాటి యెందెవరును ప్రవేశింపజాలరు. నీవు వానరుడవయ్యును మనుజభాషణము జేయుచున్నావు. నీవి పురికి క్రొత్త వాడవు అగపడుచుగాన నిన్నుపుడే హతమార్చెదనని నోరుతెరచి ముందుకు దుమికిన హనుమంతుడు

తనకాయమును పెంచి, యొక్క ముష్టిఘాతమున వామెయురమున పొడిచెను. వాని దెబ్బకా రాక్షసి దాళజాలక గిలగిలదన్నుకొని ప్రాణములు విడచె. లంకిణిని బరిమార్చి అంజనేయుడా నగరమ్ముఁబ్రవేశించి, సౌధములపైనుండి దాటుచు, పోవుచుండ, సౌధ ద్వారములకు గట్టినతోరణములందలి ముక్తామణులును, రత్నమాణిక్యములును తమతమ కాంతులు వెదజల్లుచు, చీకట్లను దరుముచుండ, ఆ వెలుగులలో సౌధ ద్వారంబుల శిల్పసౌందర్యముల వీక్షించుచుపోయిన, రాజమందిరమందలి ద్వారములన్నియు సువర్ణమయములై వాని మధ్యలో స్థాపించ బడిన వజ్రముల కాంతులు ధగధగ యమానములై, అంధకారమును బారద్రోలుచుండెను. వాయు నందనుడా వెలుగు నాధారము జేసికొని తిన్నగా రాజమందిరము ప్రవేశించెను. ఆకాశము నల్లని ఛత్రము పగిదినుండ లంకానగరమంతయు నవరత్నకాంతుల ప్రభలీను రత్నకిరీటము వలె రావణుని శిరమున శోభిల్లు చున్నట్లుగపడెను. అంజనేయుడు ఆనందాతిశయమున కొంత తడవు వచ్చినపని మరచె తన్మయత్వమందెను. బంగారు పట్టెలు, దంతపు నగిషీలు గల పవడపు కోళ్లు గలిగి, వజ్రవైడూర్య, గోమేధిక, పుష్యరాగ, మరకత, మాణిక్యములతో ప్రకాశించు హంసతూలికా తల్పంబున శయనించియున్న రావణుని గాంచెను నల్లని శరీరముగల్గి, ఏనుగు తొండంబులవంటి బాహువులు ప్రియురాళ్ల వక్షంబునపడి, రతి క్రీడల వలన అలసిసొలసి, మధుపాన మత్తుడై నిద్రించు రావణుని వైభవమున కాశ్చర్యము నొందెను. పాన పాత్రల నుంచుచు స్త్రీ ఆ పాత్ర బట్టియే నిద్రించె. తాంబూల మందించు పూఁబోడి చేతియందలి విడెము ప్రభువునోట కందించుచునే నిద్రించెను. ఒకతె రావణుని వక్షంబున శిరవిడి నిద్రించె, మరియొకతె, యతని తొడమీదనే నిద్రించె, యింకొకతె పాదములచెంతను, వేరొకతె హస్తముల మీదను బడినిద్రించెను. యిట్లా సుందరులందరును, అలంకారములు చెదరి, ముడిచిన పూలునలిగిరాలిపడ, మేనియందలి యాభరణంబులస్త వ్యస్తములై చెదరి, కట్టిన వస్త్రంబులుదొలగి, యవ్వనపు చిహ్నములు పొడసూప కదళీతరువులబోలు, నూరువులును, కనక కలశంబుల బోలు స్తనములును, బయటపడ కంచుకంబులు విడువడి, వారు

అర్ధనగ్నంబుగ దీపకళికలవలె ప్రకాశించుచుండిరి. రావణుని హత్తుకొని నిద్రించు మండోదరిని జూచి, ఈమె సీతయేగానోపునని, నిమేషమాత్రము పరికించి, సంతసంబున గంతువైచి సీతను జూచితినని ఆనందమున పరవశించి మరల యొక్కింత ఆలోచించి, సీతాదేవి రావణుని శయ్యాగారమున నింతనిశ్చింతగా నిద్రించునా? భర్తయనురాగమున దృష్టి నొంది రతి క్రీడల సలిపి సొలసి నిద్రించిన ఈతరుణి రావణుని దేవేరిగా నోపు. ఇంతియేగాని జానకీదేవి కాదని నిశ్చయించి, అర్ధరాత్రి సమయమున రహస్యమందిరములలో వారల నగ్న శరీరముల గనుట పాపహేతువని అటనుండి గదలి, నగరము వెలుపల నుద్యానవనముల వెదకుచుబోవుచుండ, అష్టమి చంద్రుడు దయించి తన కాంతులతో ఆంజనేయునకు దారిగనుపింప వచ్చెనోయన చిరువెన్నెల దోచెను.

అశోక వనమ్ము బ్రవేశించి యొక చెట్టుపైనుండి మరియొక చెట్టుమీదకు నెగురుచు క్రింద పరిశీలించు చుండ అటనట కొన్ని మండపములును, అందు పడి నిద్రించు రాక్షస వీరులను జూచుచుండ వెళ్ళివిరల వలన నేమియుగానుపింపక సందేదిరుగుచుండెను. ఇంతలో తెల్లవార బోవుచున్నదని సూచించుటకై వేగుచుక్క పొడసూపె. ఆ వేగుచుక్క కాంతి తనకు దేర్పడనొక శింశుపావృక్షముగుపడెను. దానినధిరోహించి చుట్టును పరికించి, తన నేరక్కమునైన జూచిన మానవమువాటిల్లునని, అంగుష్ఠమాత్రుండై ఆ చెట్టు యాకుల సందున నొదిగి యుండెను. తెల్లవారిన, తరువాత సీతను వెదుక వచ్చునని అచటనే యుండెను. 20

హనుమంతుడు సీతను జూచుట

తే.గీ.:-జనకసుత జాడచెప్పంగ జలజ మిత్రు
డుదయపర్వత మందున నుద్భవించె
పసిడి కాంతుల తోరణా యాకసంబు
తెల్ల వెన్నెల దిశలెల్ల తేజమొందె ॥ 21

తే.గీ.:-ఒడలువిరుచుకు దొరలుచు కుందరెళ్ల
విదుర మేల్కొని జారిన విభుషణముల
గొంతలందరు లేచిన గరుసలంత
వెళ్లు లద్నియు నెకవరి వశ్యుపతలె ॥ 22

వచనము:- తామున్న వెళ్లంతయు కొళ్ళ వారి గదలి ఆ కులుగాల్పు నష్మతి చేయ. అప్పుడే దిన్నమిద్రకు జారిన హనుమంతుడు ఉల్లిపడి లేచి క్రిందకు చూడగా, క్రింద మున్నరక్కస వనితలందరును లేచి ఒళ్లు విరుచుకు నిలబడ వారికదలిక గాలి వలన చెట్టు ఆకులురాలిన ధ్వనియే తానుమేల్కొనుటకు కారణమయ్యెనని క్రిందకు పరికించి జారిన, ఆ వృక్షమూలమున కూర్చున్న శోకమూర్తిగనపడియె. అంత హనుమంతుడా మూర్తి సీతాదేవియని నిశ్చయించి ధ్యానముగా గమనించెను. ఆ ఆభరణముగట్టిన చీర చెరగు సరిగా ఉమెగట్టిన చీర చెరగే, సందియములేదు. అని మహానందమునొంది, తాను వచ్చినపని ఫలించెనని యుప్పొంగెను. 23

సీ.:- కట్టిన చేలంబు కరుమాసి పోయెను.
జడలు గట్టెను శిరోజంబులెల్ల
విన్నమై వదనంబు వెలవెల బారెనా
నెలవంక పై మబ్బు నిండినటుల
వెక్కుట చెయిచేర్చి చింతించ కనుగవల్
నిండిన నశ్రువుల్ నేలజార
దిక్కుమాలినదాని దీనత నొందెను
వానరేకలంతలు రాలినట్లు. 24

ఆ.వె.:-రాజసంబుచెదరి రాణిమూలలె
వనిత భయముచేత వణకుచుండ
పూలు మర్దగొట్టు పోలిక నడలుచు
గాంచి వగచె హనుమ కన్నులందు. 25

తే.గీ.:-[illegible]
[illegible]

యుక్తి యుల్లాలి నెరజాణ యొప్పుచుండె
రామ చంద్రుండు దుఃఖ భారంబుతోడ ॥ 26

ఉ:- అక్కట జానకీ పతికి నక్కట వుండెటు వ్రాసెని గతిన్
ఒక్కగ జేసె, రాక్షసుని జేతికి దీనత తోడ జేయ్యుచున్
రక్కసి మూకలోన బడి రాముని నామమునే స్మరింపుచున్
మక్కువ కోసలాధిపతి మానిని యొక్కడ లంకయొక్కడ! 27

కం:- ఈ వనితకు వీశోకము
నే విధిరచియించె దైవ మేమనదగు, నా
భూవిభుని జానియిట్టుల
నీ విపినమునందు నొంటి నేర్వగ వలసెన్ ॥ 28

వచనం:- అని సీతాదేవిని జూచి దుఃఖించిన వాడై, యిప్పుడిమె తో తనరాకనెరింగించిన, యీ రక్కసాంగనలు బసిగట్టెదరు. గనుక రాత్రిదనుక యిందుదాగి, తరువాత బలుకరింపవలయును. నంతవరకును దొందరపడరాదు. అని యింకను సూక్ష్మరూపియై ఆకులనడుమ నణగియుండెను 29

కం:- పగలరుదెంచెను వడిగా
దిగులొందిగమించె రాత్రి దినకరుతోడన్ ॥
బగతెంది దాగి యుండెను
గగనము వెలుగొందె వరుణకాంతుల తోడన్ ॥ 30

తే.గీ.:- వల్లుకుంబంత వెంతయో ప్రభలు క్రమ్మ
రాజసౌధంబులన్నియు తేజరిల్లె
ప్రజలు మునిగిరి తమతమ పనులయందు
లోకమంతయు చైతన్యలోకమనగ ॥

వచనము: తెల్లవారిన తోడనే రాజనగరులో భేరి మృదంగములు మ్రోయ ముష్టెను. రాకపోకలు, కార్మిక, కర్షక ప్రజలెల్లరును, తమతమ పనులయందు నిమగ్నులయ్యారి. అశోకవనంబులోనున్న రాక్షసాంగనల రూపములు జూడ [illegible] భయంకరములుగను గనుపించెను. ఒకతె పెద్దనోరు[illegible] [illegible]

నేత్రముంతోను, వేరొకతె పెద్దశిరస్సుతోను, ఒకతె దీర్ఘబాహువులు, కురచకాళ్లను గలిగి గుహవలెనున్న వదనగహ్వరముతో భయంకరముగా నుండెను. మరియొక రక్కసి దీర్ఘమైన నాసికను ఏనుగు చెవుల వంటి పెద్ద చెవులును గలిగియుండెను. అంతమంది సుందరాంగనలుండ రావణుడేలనో ఇట్టి వికృతరూపులను, భయంకరాకారులను సీతాదేవికి గాపుంచెను. ఆ స్త్రీలందరు సీతాదేవిని, దిట్టుచు, బెదిరించుచు, మాంసపదార్థములను దినుమనియు మధువును త్రాగుమనియు బలవంతము చేయుచుండ, సీతాదేవి చెవులుమూసికొని వారి మాటలు వినవల్లక వారికి నమస్కరించి తల్లి! నాకేమియు వలదు. నన్ను మన్నించి నా కొరకు రావలదని మ్రొక్కుచు, వాయుపానముననే, ఆ వృక్షమున చేరబడి దుఃఖించుచుండెను. వాయునందనుడామె పరిస్థితికి బాధపడి వెంటనే క్రిందికి దూకి ఆమె దుఃఖమును బాపదలచి, రాముని వార్తను తెలియజేయవలెనని తొందర చెందెను. కాని సమయముగాదని అతి కష్టమున ఆ చెట్టుమీదనే యుండి కన్నీరు గార్చెను. ఈ విధముగా దినముగడచి సాయంసమయమాసన్నమయ్యెను. ప్రజలందరును తమతమ విద్యుక్త ధర్మములాచరించి గృహోన్ముఖులైరి. పక్షులును తమ తమ గూళ్లను చేరి పిల్లలతో కిలకిలారావముల కుశలప్రశ్నలు వేసుకొనుచుండెను. అప్పుడు పట్టణమునుండి ఏదియో! కోలాహలము అశోకవనము దరికి వచ్చుట గమనించి, ఆంజనేయుడతి జాగరూకుడై ఆకులనడుమ నక్కి యుండెను. 32

తన్ను వరింపుమని రావణుడు సీతను గోరుట

సీ.:- బంగారు రథమెక్కి భటులెల్లఁగొల్వగా
వందిమాగధులెల్ల పరుస పరుస
మంగళ తూర్యముల్ మరి మరి మ్రోయంగ
గంధర్వ కన్నెల గానములను

పరిమళ ద్రవ్యముల్ బాగుగా పలదిన
పట్టు వస్త్రంబులు ప్రభలుకమ్ము
నృజకిరిబమ్ము వైఢూర్యవరకముల్
కంకణమ్ములు దాల గాంతులీన 33
తే.గీ.:-దేవతాంతలు సేవింప దివమైరి
యింద్రభోగంబులందుచు నింతిజార
వైభవోపేతుడైనట్టి నవితొరుడ
సుప్రభాతసమందున నుండి బలికె ॥ 34
సీ.:- భామరాసుబాది బలుకరింపవదేల
మవ్వంచి నాతోడ మాటలాడు,
మెత్తనిచేలముల్ మేనధరింపక
మాసిన చీరెల మగువవీవు,
పరిమళ ద్రవ్యముల్ పట్టుబట్టలువీడి
నేలపై బొరలంగ నేల నీకు
పంచభక్ష్యంబులు పరతువి వెల్లక
యుపవాసములతోడ నుండనేల 35
ఆ.వె.:-నాతివీవు దగదు నరుడు రాముడుగాదు
నావి కొరకు ఏడ్పు నగరవేల
యింద్రభోగములను పందుమానాతోడ
రాజ్య భోగము అంత రాజ్యమునకు ॥ 36
సీ.:- అష్టదిక్పతులు నా యాజ్ఞలో నడువంగ
నింద్రుడు నాసేవ తెలయిచేయు
వరుణుండు నీ మొన్న నాకులగుదియించు
వాయుదేవుడు నను నాటమొనర్చ
నగ్ని దేవుడుగారు నన్నుజూచి వణికించు
వైద్యుడితడు ...
...
... 37

ఆ.వె.:- సూర్యుడు దివిటీలు జూపును రాయుండి
మిత్త్రుడిల్లు నాకు చిక్కుదావు
వంచరూడు నాకు వంచన మందుడు
నాటిగములు చేయుచుందురెపుడు ॥ 38

వచనము:- ఇట్టి మహాభోగంబులు పొందెడి నారెందు నీకు స్వర్గాధిపత్యము
కంటెనుమిన్నగాన. నీ మూర్ఖత్వమును వీడి నన్ను పొందుము. 39

కం:- వనములు దిరుగుచువనటి
దినములు గడుపుచును నుంటె దీనుని వలెగా
మనుజాని తోడను రాముం
డవిలోనను గెలిచి నన్ను నందునె తెవుమా ॥ 40

కం:- హరిబ్రహ్మాదులు సహితము
దరిచేరగలేరు లంక దారుణియందున్
నరులెటు చెనకె దరిల నను
తరుణీ నామాట నమ్ము దరిచేరు వరిన్ ॥ 41

వచనము:- అని పలుకు రావణుని మాటలకు సీతాదేవి చెవులు మూసికొని,
హరహరా! ఎంతటి మాటలు వినవలసి వచ్చెను? అని చింతించి
యొక తృణమును చేతబట్టి. ఓరి రావణా! నీవు తృణముకంటెను
నధముడవు. 42

ఉ:- పాపపుచింతతోడనను బట్టుట నీమది నీదు గర్వమున్
దీనిక తెల్లతోడనని బ్రమించక మానదు రామచంద్రుడే
కోపము తెంచి నీపురము గాల్చును నిన్నును నీదు సైన్యమున్
నాపతి వచ్చి రూపుమాప నాశము చేయుట నిశ్చయ మెఱుగన్. 43

కం:- ఎరిగి నాతి వచ్చెర
వాఖాయుని తోడ రాక్షసాధిప, దీనికి
నీ రాజ్యమునగ నెంతయు
శ్రీకరుడు శ్రీరామచంద్రుడు శీఘ్రము మెచ్చుడున్ ॥ 44

వచనము:- శ్రీరాముడు సత్యసంధుడగు తనదు మహారాజా తెలియుము.

మరి నీవు నీవొక పేద బ్రాహ్మణుని పుత్రుడవు. ఈ విస్తృ లంకారాజ్యమున కధిపతివి. గాని శ్రీరాముడు కోసల రాజ్యమునకే రాజు. శివధనువు నెక్కుపెట్టిన ధీశాలి. పరశురాముని గర్వమణచిన వీరాధివీరుడు. మారీచ సుబాహువాది రక్కసుల నుక్కడించిన పరాక్రమవంతుడు. అహల్యా శాపవిమోచనము చేసిన మహాత్ముడు. తండ్రి సత్యమునకు పుత్రుడై రాజ్యమును త్యాగముచేసి వనముల కరుదెంచిన త్యాగధనుడు. అట్టి శ్రీరామునకు నీవు సాటియా! రామునకును నీకును హస్తిమశకాంతర భేదమున్నది. మశకమెంత బలసినను గజము కాగలదా! గాజు మెరసినంత మాత్రమున కంకణము గాగలదా! నీవు శ్రీరామునకు సరియగుదువా! నీవు నీచుడవు. పరాక్రమ హీనుడవు. రామునితో జాలలేక, దొంగవేషమున వచ్చి, మోసముతో నన్నెత్తుకొని వచ్చితివి. సిగ్గుమాలినవాడవు. నీకును శ్రీరామునకును పోలికయా! పరదారనగు నన్ను బంధించి తెచ్చితివి. నీకు చావు దగ్గర పడినది. లేనిచో అయోనిజను, జనక చక్రవర్తి కుమార్తెనునగు నన్ను గోరుదు. వివాహమును గోరుటయే! అని పలికిన సీత మాటలకు పౌలస్త్యుడు మండిపడి. ఒరనుండి ఖడ్గముదీసి - ఏమీ! నీకింత కావరమా! నాలావు తెలియక పలుకుచున్నావు. ఇప్పుడే నా ఖడ్గమునకు బలియిచ్చెదను. ముందు కురక ధాన్యమాలిని యను పత్ని రావణునడ్డగించి - ఆడుదానిని జంపనేల, నీయందిచ్ఛలేని స్త్రీని బొందిన నీకేమి సుఖము! ఈమెను తలదన్ను సుందరీమణులెందరుండ యీమెయే కావలయునా! పదపదమని యతని చేయిబట్టి తీసికొని పోయెను. రావణుడును అక్కడనున్న రక్కసినులను జూచి, రెండు నెలలు గడువిచ్చుచున్నాను. ఈమెను నయమునకో భయమునకో నాకనుకూలముగా చేయుడు. అప్పుడును వినకపోయిన, యీమెను జంపి తినుడని ధాన్యమాలిని వెంటనంటి పోయెను.

రాక్షసాంగనలు సీత చుట్టు చేరి తర్జన భర్జనముల బెదరించుచు. ఈ రాక్షసుని పౌలస్త్యుని భావింపుము. అతని చేబట్టి సుఖింపుము.

కం:- బ్రహ్మవంశమందు బ్రభవిల్లియున్నాడు.
లంక నేలుచుండు శంకలేక.
రామరామయనుచు రావణునెదిరించి
మనగజాలవింక మగువవినుము ॥ 46

వచనము:- బ్రహ్మమానసపుత్రుడగు పులస్త్యతనిజాత మహాతపస్వియగు విశ్రవసుడితని తండ్రి. శివభక్తి దురంధరురాలగు కైకసియను యక్షకాంత యితని తల్లి. బ్రహ్మకు నాలుగవ తరము వాడు. మండోదరితో సమానులగు వేయిమంది సుందరీమణులున్నను, నీయందు మక్కువ గలిగి యున్నవాడు. నిన్ని నీవేల వరింపవు. నీకు దగదని దలంచక మామాటలువిని వీనిని పొంది సుఖింపుము. లేనిచో నిన్ను జంపి.నమిలి మ్రింగెదము. అన సీత గోడుగోడున నేడ్చుచు నేను మనోవాక్కాయకర్మల శ్రీరామునిదక్క నితరులను దలంచను.
47

కం:- మానవియై జనియించిన
మానిని తన జాతియైన మనుజుని దక్కన్
మానవభక్షకునెట్టుల
నే నియమముతోడ గోరునెరుగరె మీరున్ ॥ 48

వచనము:- అనిన సీతను జూచి యొక రక్కసి మేమెంత బోధించినను వినకుంటివి. యిన్ని మాటలేల నీవు రావణుని కోరిక దీర్చెదవో లేక జచ్చెదవో నిర్ణయించుకొనుమని బలికె యూమె నెరుంబరువజాలకున్నాము. దీని జంపి తినెదము రండని, మిగిలిన స్త్రీలందరును దాని జుట్టుముట్టిరి. అంతవరకును నచ్చటనే నిద్రించుచున్న త్రిజటయను రాక్షసాంగనలేచి, ఓహో! నాకొక వింత స్వప్నము వచ్చినది. వినుడు. దీని వలన మన రాక్షసకులమునకు కీడు మూడించుచున్నదని ఆస్త్రీలందరు సీతను విడచి ఆమె యొద్దకేగి యేమి కలవచ్చెనెరిగింపుమనిరి. త్రిజటయు - రాముడు తెల్లని యేనుగనెక్కి వచ్చినట్లును, శృంగారించియున్న ఈ సీతను దీసుకొని పోవుచున్నట్లును, రావణుడు నల్లని వస్త్రములు ధరించి

కొండచరియందుగా శైలము జారినది. పరాహాము చెప్పి దక్షిణదిశగా
వేగు మనుష్యులను కలగంటిని. లంకాపురము భగ్నమైన గోపురములతో
సముద్రమున మునిగిపోవుచున్నట్లు స్వప్నమున గాంచితిని. దీనిని
బట్టి జూడ ఈ సాధ్వివలన మనలంకకుపద్రవము గలుగునని దేమ
మున్నది. ఈమెను హింసించిన మనకుహాని వాటిల్లును. అప్పుడైనను
ఈమెను శరణుగొందిన మనకు మేలు కలుగును. సందేహించక
నామాట నమ్ముడని, ఆ స్త్రీలందరును భయభీతులై సీతకు నమస్కరించి
దూరముగా బోయిరి. త్రిజట చెప్పిన స్వప్న వృత్తాంతము విని సీత
యూరట జెందెను. అంతలో నామె భుజంబును నేత్రమును నదిరి
శుభము గలుగునని మాటలాడెను. 49

హనుమంతుడు శ్రీరామముద్రికను సీతకిచ్చుట

తే.గీ.:- చెట్టుపైనుండి చూచెను సీత దశను
ఆంజనేయుండు దెసదెస యందుదరలి
సీత వినునట్లు మెల్లగా జెప్పదొడగె,
రాముడంపెను వినుగాత రమణి వినుము ॥ 50

తే.గీ.:- రఘుకులంబున బుట్టిన రాఘవుండు
తండ్రి సత్యమ్ము సలుపగ తమ్ముడైన
లక్ష్మణునితోడ తనగృహ లక్ష్మితోడ
వచ్చెనడవికి పదునాల్గు వత్సరములు ॥ 51

ఆ.వె.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 52

ఆ.వె.:- [illegible]
[illegible]
[illegible]

యేమి జరుగ నుండె నెరుగ లేక ॥ 53

కం:- వింటివా రావణు పల్కులు
వింటివి యాత్రికుల నన్నుప్రాంతంబున్
కంటివి నీ దుఃఖంబును
కంటివి నను తల్లి నీదు కష్టములెల్లన్ 54

కం:- ఇచ్చట నీ దుఃఖంబును
వచ్చట రామునకు దెల్పి నతివేగమునన్.
నిచ్చటకు దేటి దెచ్చెద.
హెచ్చిన కోపమున నిని నెమ్ముపురింపున్ ॥ 55

వచనము:- తల్లి నీవు దుఃఖించకుము. శ్రీరామచంద్రుడు, కపివీరులతో వచ్చి రావణుని సంహరించి నిన్ను గొంపోవునని పలుక, అమృతోపమానములగు నా పలుకులు విని జానకీ దేవి తలయెత్తి జూచిన అచెట్టునయున్న అంజనేయుడగు పడెను. వానిని జూచి సీత సంశయంబున. 56

తే.గీ.:- కలముగంటిని గాదేలు గాకనిచట
రాముగానియాడుటదియేమి రక్కసులకు
గలవు యెన్నెన్ని మాయలో గానినిదియు
రావణునిమాయ యిది నమ్మ రాదు నాకు 57

వచనము:- నేను రామునెడ బాసి నిద్రకు దూరమైతినే! స్వప్నమెట్లు వచ్చునని పరికించి జూచెను. హనుమంతుడును చెట్టు దిగి ఆమెయెదుట నిలచి, తల్లి! ఇది స్వప్నముగాదు, నేను శ్రీరాముని దూతను, నిన్నుదొందియు ఈ చెట్టు మీద నేయుండి, నీతో చెప్పునవకాశములేక యుంటిని. ఇప్పటికి నిన్ను బలుకరింప గలిగితిని. నీ సంశయమును వీడుము. శ్రీరాముడు తనయానవాలుగా నీ రత్నముద్రిక నిచ్చె. ఇదే స్వీకరింపుమని ఉంగరమిచ్చి నమస్కరించెను. సీతయు నాయుంగరమును జూచి ఆనందాశ్రుధారలు నిండుగాను కన్నులకద్దుకొని, శిరమునందుంచుకొని, హృదయమునకు హత్తుకొను కొంత సమయము తన్మయస్థితినొందెను. ఆనందభాష్పములు జాలువార వానిని జూచి,

ఓ వానరోత్తమా! నీవింత చిన్న వాడవు. ఆ మహాంబుధి నెట్లు దాటితివి! ఈ లంక నెట్లు ప్రవేశించితివి? ఇదియును రాక్షస మాయగాదుగదా! ఈ ముద్రిక జూడ శ్రీ రాముని ముద్రికయే యనిపించు చున్నదని పలుక, హనుమంతుడు తల్లీ! నేను పరాక్రమమును బలమును గామరూపమున గల వాయునందనుడను. ఈ రాక్షసులకనుమరుగై సూక్ష్మరూపమున నుంటిని అని తనకాయమును పెంచి జూపిన సీతాదేవి సంతసమున, ఆంజనేయా! నీవు నిజముగా రామదూతవే, నన్నుద్ధరింపవచ్చిన పరమేశ్వరుడవే. శ్రీ రామచంద్రుడు కుశలమేనా! లక్ష్మణుడు క్షేమమేగదా! ఎట్లున్నారు? వారునన్ను దలంచుచున్నారా? వివరముగా జెప్పి పుణ్యముగట్టు కొనుమన, హనుమంతుడు, తల్లీ ఆ శ్రీ రామ ప్రభువున వర్ణింపనేనశక్తుడను. అయినను నాప్రభువు. 58

సీ.:- శ్రీరామచంద్రుండు శృంగార గాత్రుండు,
నీలమేఘంబును బోలువాడు,
ఆజానుబాహుండు, యరవిందనేత్రుండు,
చిరునవ్వుమోమున జెందువాడు,
కోదండరామయ్య కోమలదేహంబు,
తపసి వేషములోన దాగియుండె,
నీలి మొయిలు తోర, మేలుమెరుపువోలె
అన్నవెంటను తమ్ముడరుగువేయ ॥ 59

తే.గీ.:-అమర రాజ్యమ్మునేయేలు నధిపులగుచు
నన్నదమ్ములు హరిహరులనగనెల్ల
కోసలేంద్రుని ముద్దుల కొడుకులయ్యు
తిరుగుచున్నారు కానలో దేవి కొఱకు ॥ 60

కం.:- అని వాయు సుతుడు బలుకగ
విని జానకి పొందముందు వేడుక దేవన్
మనమున దలచెడి రూపము
దన కన్నులబడినయట్లు దన్మయమందెన్ ॥ 61

తే.గీ.:-చేతనున్నట్టి ముద్రికన్ కరము జేర్చి

నాడు పరిణయమొనరించి నాపువేడి
నేడు విభువెడబాసి వేసేర్పుచుంత
వచ్చియున్నావు నాపతి వద్దనుండి ॥ 62

కం.:- నీ మూలంబున మరలన్
రామునితో పొందుగలుగ రాదనాకున్.
యీ మనుజాధమురాలిపై
యేమని దండించినన్ను హింసింపుమనెకో? ॥ 63

వచనము.:- అని ముద్రిక తో తెప్పుకొని యేడ్చుచున్న సీతాదేవిని జూచి
ఆమెనూరడించుచు హనుమంతుడు- 64

కం.:- నా విపునవిను విదు కొని
నీ విభుకర చేర్పగలను నిముషములోనన్.
నీ విధి బొగలగ నేటికి
రావమ్మా యిపుడె నీదు రాముని కడకున్ ॥ 65

వచనము.:- అని వాయునందనుడు బలుక జానకి దేవి, అతని భక్తికి
మెచ్చి, నీవంతవాడవే యగుదువు. 66

కం.:- ఎంతటి ధీశాలివిగా
వింతటి జలరాశిదాటి యీపురమునకున్
వింతగు రూపముతో నా
చింతను దీర్చగవచ్చి చేరితివిగదా! 67

వచనము.:- అయినను యీపాపకర్ముడు శ్రీరాముడు చెంతలేని సమయమున
నను మోసగించి దెచ్చి బంధించె. గాన శ్రీరాముడే తన పరాక్రమమున,
రావణుని సంహరించి, నా చెర విడిపించి, నన్ను చేపట్టును. గాన నీవు
త్వరితగతిని బోయి రామునకు నాయీయవస్థనెరిగించి నా చెర
విడిపింపుమని నా మనవిగా తెల్పుము. మరదియగు లక్ష్మణుని
తాలనాటినందుకు ఫలితమనుభవించుచున్నాను. మన్నింపుమని
కోరితినని తెల్పుము. అన, హనుమంతుడు తల్లీ! నాకాకలియగుచున్నది
ఉపవనమందలి ఫలముల నారగింప నానతిమ్మని వేడెను. సీతయు
నాయనా! పరిచ ఫలములకోరితివిని పాపముండదని పెద్దలు

చెప్పుడురుగాని అట్లు చేయుమన, హనుమంతుడామెకునమస్కరించి సెలవొసంగుమన, సీత తన శిరోమాణిక్యమునిచ్చి రామునికానవాలుగా దీనినిమ్మని చెప్పి దీవించి పంపెను. హనుమంతుడును తాను వచ్చిన పని నెరవేరినయుత్సాహముతో, తనరాక రావణున కెరిగించుటయే మంచిది. ఇంక కూడ తన యుద్యోగమిదే యీలంక కోర కాలదని వెళ్ళ పిగు సీతనికి తన పరాక్రమము దెలియ చేసెదనని- 68

ఆ.వె.:- వనములోన జొచ్చి, వనపాలకులఁజంప
పరుగులెత్తి ప్రజలు ప్రభువు కడకు,
చెప్ప వానరుండు ముక్కడించెను మున
రక్కసులను జంపి రణమునందు ॥ 69

తే.గీ.:- దేవవరులంచి యున్నట్టి దేవ దూత
రాముడే చెప్పి పంపిన రామ దూత
సీతతోడుత ముద్దులు చెప్పి చెప్పి
వానరుండొక్క యుద్యాన వనము చెరిచె ॥ 70

వచనము.:- రాక్షసవీరుల పల్కులు విని రావణుడాశ్చర్యముతో మంత్రి కుమారుడగు జంబుమాలిని నాది పిలిచేని ఆ కోతిని బరిమార్చి రమ్మని పంపెను. వారును గోపురద్వారమున ముందపడుచు, యాంజనేయుని పై వాడి యైన బాణంబులనేయ, మారుతియు నొక పెద్ద శిలను జంబుమాలిపై బడవైచిన వాడు దాని క్రిందపడిగెను. అదివిని రావణుడు యూపాక్ష, విరూపాక్ష, దుర్ధర ప్రఘస, భాసకర్ణులను నైదుగురు వీరులంబంపెను. ఆ ఐదుగురుసేనానాయకులకు దేరుగా అక్షయకుమారుడును వెళ్లి ఆయుద్ధమున హనుమంతుని చేతిలో చచ్చెను. అదివిని రావణుడు. 71

కం.:- ఎప్పటి వానరమనియు
[illegible]
[illegible]
[illegible] ॥ 72

తే.గీ.:- [illegible]
[illegible]

యింత ధీ శక్తి యీ కోతి కెట్లు వచ్చె
ననుచు నాశ్చర్యమును బొందె దనుజవిభుడు || 73

హనుమంతుడు రావణునికి నీతి గరపుట

వచనము.:- అప్పుడు రావణకుమారుడైన ఇంద్రజిత్తు మహాక్రోధంబున నశోకవనమున కేగి అరివీర భయంకరుడై యురలు వెంచి గగన మధ్యంబున దిరుగు వాయునందనుని జూచి యోరీ! మర్కటాధమా! నిలునిలుమని వాడిబాణముల వాని నొప్పించి, నీవు సామాన్యుడవు గావు. జంబుమాలిని, అక్షయుని జంపిన వీరుడవు. నీకిట్టి బాణములేలొంగవని బ్రహ్మాస్త్రంబు ప్రయోగించిన, నయ్యది పెనుమంటలతో వచ్చి వాయుసుతుని బంధించెను. హనుమంతుడా అస్త్రంబునకు లొంగి కట్టుబడియె. రాక్షసులు విజయోత్సాహమున వానిని రావణుని సభకుగొంపోయిరి. ఆ సభాభవనమున కాంచనరత్నమయ సింహాసనంబున, అష్టమంత్రి పరివృతుడై యున్న యారావణుడు, అష్టదిక్పతులలో దేవేంద్రుని వలె దేదీప్యమానుండై వెలుగొందుచున్న యావైభవము జూచి హనుమంతుడు తనలో యితడు పరదారాపహారుడైయుండెగానిచో యీ ముల్లోకములనే యేలగాల లేకొనరాజకుండని యనుకొని యొక్కసారి తనబంధంబుల సడలించివిలచెను. రావణుడాతని జూచి, యోరీ, వానరా! 74

కం.:- ఎవ్వరి వాడవు రా! నీ
వెవ్వరు బంపంగ వచ్చితిచ్చట! కపిగా,
నెవ్వరికి జడిసి దొంగై
వెవ్వరి వలె దెచ్చినావు యెరుగవె నాకున్ 75

కం.:- శ్రీరాముని బంటును నే
నోరావణ[illegible], నిన్ను [illegible]!
యారాముని సతి వెదుకన్
[illegible] సంధ్య [illegible]! 76


తే.గీ.:-హనుమయందురు నన్నని యవని లోన
వాయునందనుడను నేను వాయుబలుడ.
భానుతనయుండు సుగ్రీవు బంటు నేను.
రామచంద్రుని దూతను రాక్షసేంద్ర. 77

వచనము.:- ఆ రామ చంద్రుడసమాన పరాక్రమ తేజోవిరాజమానుడు. తన వాలపాశమున నిన్ను ముప్పు తిప్పలు పెట్టిన వాలినే యొక్క బాణమున గూలవేసెను. నిన్ను చెరబట్టిన కార్తవీర్యార్జునుని నిర్జించిన పరశురాముని గర్వమడంచిన ధీశాలి. ఆ మహాత్మున కెగ్గొనరించిన యెడల హరిబ్రహ్మాదులు సహితము నిలువ జాలరు. నీ వనగానెంత? ఇప్పుడైనను మించినది లేదు. సీతామాత నతని కప్పగించి ఆ మహాత్ముని శరణుబొందుము. నీ పుత్ర మిత్ర కళత్రాది బంధువర్గంబుతో సుఖంబున నుండుము. యూరక చెడిపోవనేల. అట్లుగాదేని, రాముడే రానక్కరలేదు. నేనే నిన్ను నీ సైన్యముతో నీ లంకతో గూడ సముద్రమున ముంచి వేయగలను. గావున నామాట విని రాముని శరణు బొంది సుఖింపుమని చెప్ప. రావణుడు క్రోధంబున మండిపడి-ఓరీ మర్కటాధమా! నీతావరమడంచెదనిదే గామకొమ్మని కరవాలముదీసి ముందునకురుక, అక్కడ నేయున్న విభీషణుడు వానినడ్డుకొని. అన్నా! శాంతింపుము. దూతనుజంపుట ధర్మవిరుద్ధము. శిక్షించి పంపుమన, రావణుడు భటులను జూచి కోతికి తోక చాల ప్రియమైనది గాన నీకోతితోకను అగ్నిచే గాల్చి పురంబున ద్రిప్పుడను. ఆ రాక్షసభటులు తోకకు గుడ్డలు జుట్టి తైలంబు బోసి నిప్పంటించిరి. 78

హనుమంతుడు లంకను గాల్చుట

వాయునందనుడంత వరకును యూరక చూచుచు ఒక్కసారి వారివద్దనుండి యెగిరి మండుచున్న తోకను రాడవుగా చేసి యొక సౌధమునుండి మరియొక సౌధము పైకి దుముకుచు తన తోకతో నా భవనముల నన్నియు గాల్చుచుండ. అగ్ని జ్వాలలు రగిలి అచ్చట.

తోరణ స్తంభములను గవాక్షములను దగ్ధము చేయదొడంగెను. కొందరు రాక్షసస్త్రీలు సీతవద్దకేగి, నీతో మాటలాడిన ఆ కోతి తోకకు నిప్పంటించి పురమున త్రిప్పుచున్నారని చెప్పిరి. అది విని జానకీదేవి దుఃఖించుచు. అయ్యయో! నాకుపకారము చేయబూనిన [illegible]ంత కష్టముగలిగెనని 70



తే.గీ.:-నాదు నాథుండ సద్ధర్మ నాథుడేని
మనము సందున రాముని మరువనేని
చెలగి పతిసేవ లేనేను చేతునేని
యాంజనేయుని గాపాడు మగ్నిదేవ ॥ 80

వచనము:- అని ప్రార్థింప, అచ్చట హనుమంతు[illegible]తోకతో పురమంతయు గాల్చెను, వానికి ఉష్ణబాధలేకయుండె. నగర మందలి ప్రజలు గోలుగోలున నేడ్చుచు తమతమ వస్తువులను, పిల్లపిల్లలను, ముసలులను అగ్నినుండి రక్షించుకొనుచు, పరుగులు పెట్టదొడంగిరి. లంకానగరము దగ్ధముగావించి సముద్రమున తోక చల్లార్చుకొని యీ అగ్నిజ్వాలలు సీతామాతకే యాపదయుకలిగి లేదుగదయని కొంత తడవు చింతించి, శ్రీరాముని దూతనగుటవలననే అగ్ని నన్ను గాల్పక కరుణించె. సద్గుణ సీతామాత కాపదలుగలిగించునా! యని ధైర్యము దెచ్చుకొని సాగరములంఘించి, అంగద జాంబవంతాది కపివీరులగలసి వారలనానందంబున నోలలాడించెను. ఆ వానరులు ఆనందాతిశయమున ఒకరి నొకరు కౌగలించుకొనుచు, మధురఫలంబులారగించుచు, హనుమంతుని ప్రశంసించుచు వాలములు త్రిప్పుచు తమ సంతోషమును ప్రకటించిరి. అంగదుడును హనుమంతుని కౌగలించుకొని 81

తే.గీ.:-దుర్గమంబైన యీ జల మార్గమందు,
దాటగ రాక్షసయాలంక గాల్చినావు,
రాముపత్ని జాడ, చెలరేచ్చి రాజాజ్ఞ
మాకు ప్రాణాలు నిలిపితి మహాత్మ!॥ 82

వచనము:- అని పొగడెను. వానరులందరును ఆనందాతిశయమున గెంతుచు,

సుగ్రీవుని మామయగు దధిముఖుని రక్షణలోనున్న మధువనమునే ధిక్కరించి మధువనమునకేగిరి. అంగదుని ఆజ్ఞతో అందరి ఫలపుష్పంబులన్నియు చిందరవందర చేసి, ఫలములుదిని, మధువుమగ్రోలి, మత్తెక్కి ఒకరిపైనొకరు బడి అరుచు గోలచేయుచుండ, ఆ వనపాలకులు వానరులనదలించగా ఆ వనపాలకులను రక్కియు, కరిచియు, కాళ్లను, చేతులును గలిపి కట్టి కొట్టిరి. అంత వారందరును ఏడ్చుచు, రామలక్ష్మణ సహితుడైయున్న సుగ్రీవుని పాలికిబోయి వానరుల దుండగములు చెప్పిన, సుగ్రీవుడు వారలనోదార్చి భయపడవలదు. హనుమదంగదాదులు సీతాదేవిజాడలు గనుగొని వచ్చిరిగానోపు. అందుచేతనే ఆనందంబున వనమందలి ఫలములందిని మధువును గ్రోలిరి, యని నిశ్చయించిన వాడై రామునకా శుభవార్త తెలియజేసెను. అంతలో హనుమంతుడు అంగద, జాంబవంతాది కపివరులతో విజయోత్సాహమున పెద్ద కోలాహలముగా వచ్చిరి. ముందుగా హనుమంతుడు రామునకు ప్రణమిల్లి - 83

తే.గీ.:-చూచివచ్చితి రామయ్య సుదతి సీత
నెవ్వరలయుచు ప్రాణముల్ నిలిపెనమ్మ,
సేమమేయనినేనెట్లు చెప్పగలను
నీదునామమునే గ్రోలి నెలతయుండె!! 84

తే.గీ.:-క్షుద్రహారంబు తెరుగక నెవ్వ దలచి
తన్ను బాధించు రక్కసి తరుణులందు
లంకావనముల మధ్యగా లేత చేరియట్టి
నామజపమే చేసి వనితయుండె !! 85

వచనము.:- అని విన్నవించిన వాయునందనుని గాగలించిగొని రాముడు ఆనందభాష్పములు జాలువార, నీవు నా సీతను జూచి వచ్చితివా! నా మీద ప్రీతితో యున్నది గదా? యని దుఃఖించు రాముని యూరడించి సీతాదేవి యిచ్చిన శిరోరత్నమును రామునకిచ్చి నమస్కరించెను. రాముడా చూడామణిని జూచి సీతను జూచినట్లుగా భావించి దుఃఖము, ఆనందమును పొందిరి గాక, అంతేకా! నేనిక సీతను జూడక

విభునేతను, వెన్నెన్నిన సౌశీల్య వర్తను గాని రామ్యు- 86

తే.గీ.:- కనులు మూసినదెరవగా గాంచుదాన
గాననదుయుప్పదేనాకు గనులముందు
వెళ్ళునైరింతునీదుఁడ జేసి దారి!
ఎల్లు జేరుదు నాలంక యెరుంగ జెప్పుమ || 87

కం.:- అని హారోయిత రాముని
యనిల సుతుడు పేరదిర్చి యురతు మనుమున్
వనితనుచిత్పుతకిప్పుడు
కనుగొనవలె నెళ్ళు దారి కరలిని దాటన్ || 88

వచనము.:- అని రామునకు ధైర్యము చెప్పుచు, లంకలో తాను జూచిన విశేషములును, అచ్చట జరిగిన సంగతులును చెప్పుచు రాముని కానందము గలిగించెను. అంతట రాముడు లక్ష్మణుని సుగ్రీవుని పురస్కరించుకొని లంకను, జేరుటకై యేమి చేయవలయునోయని. ఆలోచనలతో ఆనాటి ప్రొద్దుపుచ్చెను. 89

గద్యము.:- ఇది అత్రేయ గోత్రోద్భవులును ఆర్వేల నియోగి బ్రాహ్మణులును దాగంటి వంశీయులునగు శ్రీ గి రాజుగారి ధర్మపత్నియు శివభక్తి దురంధరురాలును " శ్రీ వాసు లింగేశ్వర చరిత్ర" మను కావ్యకృతి కర్త్రియునగు గౌరీదేవి విరచితంబగు
" గౌరీ రామాయణము" నందలి సుందరకాండ సంపూర్ణము

శ్రీ గౌరీరామాయణము

యుద్ధకాండము

కం:- శ్రీరామా! గుణధామా
శ్రీరఘువంశాబ్ధిరామ త్రిజగత్పాలా!
వీరాధి వీరదనుజవి
దారా! జగదేకవీర దశరథరామా! ॥ 1

ఉ:- అంగదులాదిగా కపుల సందడి దప్పిచి యాంజనేయుడు
శృంగ తరంగమాలికల దుర్గమ సాగరలంఘనమ్మునే
భంగి నొనర్చగాదగు సహాయము నెవ్వము జాంబవంతుని
వెంగళమంచు ఏ బలిమి జరిపి మార్గము విడెరుంగనే? 2

తే.గీ:- అనుచు వేడిన వారికే సంజీవిల్లు
తల్లి యుల్లిన వరలం తల్లితనువును
వినుచున్నారు మునీల వీని చింత
యాతడే వినుచి కల్పవధిక బలుడు ! 3

తే.గీ.:- చిన్న నాటను వినుడు చిన్ని చిన్ని
పన్నుపులవెల్ల వినిన్ జారవేయ
తనయునే మునిజాలక తల్లి జతి
యుండనీ వీని జతి రేల వేడిన్నా ॥ 4

తే.గీ.:- గాన వినుడు వారధి గల్లగలదు
కల్పతరువుల్ని వినిని వశ్లి మీదడు
వీని యెందున వేడంగ వినుకగలదు
అందులన్నియు గగనేగ మీరు మీరు ॥ 5

కం! జలధి జని యోజన్యూనాలజని
గగన మార్గము వేగ దరుమ మేలనెన్.

నడి నడుమున తమలోతము
గరళమును పలుగులను బూని తడబడి గట్టిన్ ॥ 6

కం:- శ్రీరాముడు సుగ్రీవుని
చేరి ఇటికె వేగిరము చేయుము పనులన్,
కోరగ సంయమము రక్షని
ఏదులంత మనసు చెదరి వేవేగంబే ॥ 7

కం:- అంతట నా కపులందరు
సంతులు వారిగను దెచ్చి పర పర్వతముల్,
గంతులు వేయుచు సుందరి
సంతసమున రామ కార్య సాఫల్యమునై ॥ 8

కం:- సాగరతటమున నిలచియు
వేగముతో వెనుదు బంధ వీక్షించుచు సం
దిగని తొంగెడి దివిని
వేగని సంక్షు మార్గమేర్పరుచుచున్ ॥ 9

వచనము:- అని శ్రీరాముడు గొంత తడవు యోచించి కపుల కార్య దీక్షను
సంతసించి వారల పనుల కాలంకము గరిగించుకయుండ్ను
సముద్రమును దాటి వంతెనొద్దు 10

తే.గీ.:- అందరైకను నేను వియోగరంబు
నగ్ను దాతుంబునే విన్న వారలెను
కపుల అనుంతు సుంథన గలుగనేయు
పనులు సంఘించి దాదున్ను నవ్వెదర్లు 11

కం:- గరగర నడకను సాగరు
[illegible]
[illegible]
[illegible] ॥ 12

తే.గీ.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 13

[illegible]

వచనము:- అవిసంతరంగములాగ సరోవరంబునకు మందిరం: 14

తే.గీ.:- వల్లవతి యుంటినన్నుగా సాగరమ్ము,
యుల్లసంబున వానరులురుకుచుండ,
నేలయూనిన గతిదెలె విలదినట్టి,
కోతిమూకలజాడయా కోపలవతి. 15

తే.గీ.:- మారుతిభుజా విరివి కార్యమయ్యె
ధైర్య సాహసముందు సుద్ధయులగుచు
ముల్లగంబుల యుందున్న ముత్యమైన
వల్లగతిగిన వారలే వీల్లలగుట 16

తే.గీ.:- లంకయునవిరోధ్యైన బంకుగలదె
రక్కసుల చీదమరవగా దిక్కులదర
నక్కు ముక్కులె విరిలో చెక్కుమంది
కార్యఫలమున కింకేమి గలదు చింత || 17

వచనము:- అని రామచంద్రుడు కపుల కార్యనిర్వహణకు
సంతసించుచుండ - 18

తే.గీ.:- అచటమున్నట్టి చెట్టునై, అందమైన
యువతి యొందుంటె తన చిన్ని బిడ్డ తోడ,
చిన్ని యువతకు విదియంత విరమయ్యె
జాముహారతి. రాముని జాము మరల || 19

ఆ.వె.:- ఉరికి చెట్టునుండి యువతి వేగమ్మున,
చెటుమునుండి తోక విలచి మరల
యువతి సందుమునది యుంహార రాజ్యము
గపులతోడ గట్టు గట్టుచుండె || 20

ఆ.వె.:- నాని భావమురవి దశరథరాముడు
చేరవిని దాని చేత బట్టె,
బుజ్జగించె దాని మురిపించు ప్రేమతో,
విప్పు మీద వేయు చేతి నిమిరె || 21

ఆ.వె.:- రాము ప్రేమయుతమ రంగుల చిట్టు



ధన్యమయ్యె యుయుత ధరణిలోన
ప్రభువు సేవ జేయు ప్రజలకు భాగ్యముల్
గలుగ గలవటన్న గల్గయగుచె ॥ 22

వచనము:- రామభక్తి తత్పరులగు వానరులయుత్సాహంబున, వగలంతయు శ్రమించి పదియోజనముల మేరకు వారధి గట్టి మార్గ్యప్తమైన తదుపరి రామునిచెంతకు వచ్చి నమస్కరించి, సెలవంది విశ్రమించనేగుచుండిరి. వానరులు తమనిద్రలోగూడ కొండలు పెకలించుచున్నట్లును, తరువులు పెరుకొనివచ్చుచున్నట్లును కలలుగనుచు, అహర్నిశలు సేవయందె చిత్తము లగ్నముజేసికొని యుండిరి. 23

రామునకు సీతనప్పగించుమని రావణునికి విభీషణుడు బోధించుట

అక్కడ లంకానగరంబున రావణుడు మంత్రి సామంత, పుత్ర మిత్ర, రాక్షస పరివృతుడై కొలువు కూటమునందుండ, వేగులవారు వచ్చి, రాముడు సోదర వానర సహితుడై సముద్రమున మార్గం చేర్పరుచుకొనుచున్న సమాచారము తెలిపిరి. విని ఆశ్చర్యమానసుడై కొంతతడవాలోచించి -

తే.గీ.:- నరుని వంపున నెక్కవానరము వచ్చి
చిత్రముగ జలధి లంఘించి చేరి లంక
గడిని కావలి వారల గప్పు గప్పు
నగర మంతయు కాల్చెను వానరమ్ము ॥ 24

కం:- వానరయుతుడై రాముడు
రావణుంజెనక నెన్నొ తరిరాపులే
మానవులని కాదనకా
వానర మానవులమాని వరలగ వలయున్ ॥ 25

కం:- నరులన్నదమ్ములిద్దరు

గరుడుండయిన జలధి దాటగ దలచిరి వా
నరులను జేరుగనిరుగాని
గర్వై లంఘించరలయు గమ్యం బౌళిక ॥ 26

కం:- అతివీర భయంకరులే
సుర్వైరిని దెలియు రక్కొ జూతగవారల.
నరులని మనుసారులు నా
నర మూకలంగొని వచ్చినను జల్పదురే ॥ 27

వచనము:- అని వీరాలగమ్మున రావణుడు బలుక, మంత్రులగు ప్రహస్తుడును, ధూమ్రాక్షుడును, మహాకాయుడును, అతికాయుడును, మహోదరుడును, వజ్రదంష్ట్రుడును, అగ్నికేతుండును, రశ్మికేతుండును మొదలగు వారు, మహారోషము, కరవాలంబులబెరికి, అసురులను వానరులను గూడవచ్చునే భరియార్పెదము, మాశాసింపుమని వీరావేశంబున బలుక, విభీషణుడు వారల శాంతపరచి, మనయందు తప్పుగలదు. వారలనని ప్రయోజనమేమి! యొకడు వానరుడు, ధైర్యంబుగా వచ్చి వనపాలురను, రాజును మర్దించి, న్యాయ, ధర్మంబులు దెలియజేసె. పదివారియొక్కత్వంబునే మాటింపు, గాని అల్పత్వముగాని, తప్పుగాని కాదు. ఆ రీతి అశోకవనమును నాశముచేయునప్పుడును, లంకను దగుల బెట్టునప్పుడును, మీ పరాక్రమమేమయ్యె! అదియును గాక 28

కం:- వారు మన [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 29

కం:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 30

[illegible]

విచారింపక ధర్మాత్ములు వారలంగనిషు రాక్షసులు
పరాక్రమముతో వారల హతమార్చుట వారిదేమిగునా! అట్టివారి
మాటలు విని గోరంతలు కొండంతలు చేసి మాయోపాయమున
రాముని పత్నినపహరించి తెచ్చుట మహారాజా చేయదగునా! అంతే
శూర్పణఖను మందలించిన, అంతవరకు వచ్చెడిది కాదు. రాజైనవాడు,
సత్యమును, న్యాయమును విడచి, అధర్మప్రవర్తనుడైన దేశమునకే
ముప్పువాటిల్లును. ఇంతమంది రాక్షసవీరుల నెత్తురు కోట
మునిగియుండెనన పాపాత్ము విషయముగాదు. ధర్మము వారి
పక్షమందున్నది. యందుచేతనే, వారికి జయము గలిగినది. గనుక
ఇప్పుడైనను, మన తప్పును తెలిసికొని సీతాదేవిని రామునికర్పించుట
తక్షణ కర్తవ్యము. పరసతిని బట్టుట పాపముగదా! అని
రావణునుద్దేశించి, అన్నా! నీవు మహా పరాక్రమ సంపన్నుడవు,
వేదవేదాంగ పారంగతుడవు, ధర్మవేత్తవు, శివపూజా దురంధరుడవు,
బ్రహ్మ వంశసంజాతుడవు. నీయంతటి మహాత్మునకు మూర్తికి
పరదారాపహరణము తగునా! ధర్మమును తప్పించిన కీర్తి నశించును,
యిప్పుడైనను జానకీదేవిని శ్రీరామునకునిచ్చి, నీ అపరాధమును
మన్నింపుమని, యతని శరణు పొందుము. నీవు నీ పుత్రమిత్ర
కళత్రాదులతో సుఖముగ నుందువు. రాక్షసకులమును కాపాడుము.
నేను నీకు చెప్పదగిన వాడనుగాను. అయిన నీ క్షేమము గోరి
చెప్పితిని. నా మాటలు మన్నించి యోచింపుము అదియుగాక
కైలాస పర్వతమును పెకలించిన, విష్ణు నెదిరించిన మహాబలశాలి
వాలిని జంపిన వీరుడు. కార్తవీర్యార్జునుని ఖండించిన పరశురామునే
జయించిన బలశాలి. నీవు మోహావేశముచే [illegible] [illegible]
పరాక్రమశాలి, అట్టి రామునితో వైరము తగదు. అని హితమును
బలుక రావణుడు దిగ్గునలేచి - ఓరీ దుష్టా! పగవారి
పెంపునుగ్గడించుచు [illegible] చేయుదువా! ఇప్పుడే
[illegible] [illegible] [illegible] - [illegible]
ప్రహస్తుడు [illegible] [illegible], [illegible] [illegible] [illegible]

యాదమ్మని ముఖము చూడలేక. నాకెంతో దైవికాలత
భ్రాతృయుత్నరంబున నవ్వెదిరించుచున్నారు. వెంటనే వీరిని నా
రాజ్యమునుండి వెడల్చ్రేయుదని. వధను విసర్జించి,
అంతఃపురమునకేగెను. భరతుడును 31

ఆ.వె.:- అన్నవేళ నాకు, అవమానమును కొంది
చిన్నబోయి తల్లి, చెంతచేరి
అన్నయన్నమాటలన్నియు వినిపించి
అమ్మ, నేను లేవ, నాశ్రయమ్ము || 32

తే.గీ.:- అనుచు చెప్పిన తనచిన్న తనయునాడి
తల్లి కైకవి యొంతయో తల్లడిల్లి
చిత్తమందున చాలగ చింతకొంది
వంతయు నాటునుగని పగద జలితె || 33

తే.గీ.:- అదివిన్నట్టి రాముడం వరయులేక
రణము సేయంగ దలచెను రావణుండు,
రామునుల సంహారమ్ము రాపురించె
దన్నదితడని సరిత్వల తరమె మునకు || 34

ఆ.వె.:- ధర్మమూర్తియైన దశరథరాముని
చెంత చేరి సుఖము చెందుమయ్య
తిరికరించుమిమ్ము కౌసల్యతనయుండు
లేయిరమ్ము శుభము చెందగలవు || 35

వచనము:- అని చెప్పి పంపిన తల్లికి వందనం చేసింది. తనకు
హితమైన సం. పిం. హిత. సంహారులను సలుగురు మిత్రులతో
కలిసికొని అడవికేగుచున్నయ్య శ్రీరాముడున్నచోటుకు వచ్చెను.
[illegible] 36

కం:- శరణం శరణం రామయ్యా!
శరణం సీతాపతి రామ శరణం సుధాత్మా!
శరణంబులను దీనమ్మం
[illegible] || 37

కం:- రావణు తమ్ముండితఁడని
గావక విడువంగఁదగదు కౌసల్యసుతా!
మాటలన తప్పుగాదిది
గావున శరణంబొసంగి కావుము మమ్ముకొ! 38

వచనము:- శరణని విభీషణుడు రాముని పాదములు బడగ సుగ్రీవాది కపివీరులు వానిని వెనుకకు త్రోసి పుచ్చి, రామచంద్రా! వీని మాటలు నమ్మరాదు. రక్కసి మాయలు అన్నియు మనల హింసింప వచ్చిన రావణుని భటులు. వీని నిక్కపు మంత్ర చెప్పెదమనగా, విభీషణుడు గడగడ వణంకుచు, రాముని పాదములంటి, మహాత్మా! నేను రావణుని తమ్ముడను విభీషణుడను. సీతామాతను రామునకప్పగించుమని నా అన్నయగు రావణునికి నీతిగరపి, నన్ను దన్నదరిమెను. నా మాటసత్యము. పంచభూతముల సాక్షిగా చెప్పుచున్నాను నేను నీ భక్తుడను. నా తల్లియగు కైకసి [illegible] యనుమతిని నీ శరణుజొచ్చితిని నా మాట నమ్ముమని ప్రార్థించెను. అప్పుడు వాయునందనుడు శ్రీరామునితో, రామా! వీని మాటలు సత్యములు. లంకానగరమున నేనారు రావణునికి నీతి బోధించ నన్ను జంపబోయెను. అప్పుడితడు రావణుని వారించి దూతను జంపుట న్యాయవిరుద్ధమని బోధించిన మహాత్ముడు. వీని మాటలు వినదగునవని, రాముడు - 39

కం:- పగవారైనను గాని
దగ శరణంబన్నవాని దాలిమితోడన్,
జగదీశ గావ వలయును
దగు ధర్మంబిదియె నాదు ధరణీపతికిన్ ॥ 40

కం:- అభయంబిచ్చుట యొండుట
[illegible] ఏ
[illegible]
[illegible] ॥ 41

కం:- [illegible]

గావింపగ వలయు నిపుడే, గావున వీరల్
భావింపుడి మిత్రునిగా
ద్రోహుడు శరణన్నవాని దురమునవెన్నడున్ ॥ 42

వచనము:- అని శ్రీరాముడు వానరులకు చెప్పి విభీషణుని లేవనెత్తి యతని భయముదీర్చి యాదరించిన, విభీషణుడు తనకును తన యన్నయగు రావణునకును జరిగిన సంభాషణ దెలియజేసెను. అని. రాముడు, విభీషణా! నేటి నుండి నీవు సుగ్రీవుని వంటి మిత్రుడవని బలికి ఆదరించి, లంకా రాజ్యమందలి విషయములు చెప్పుమనిన - విభీషణుడు రామచంద్రా! వినుము.

కం:- వరబలగర్వితుడై యా
సురవైరి దిశాధిపతుల స్రుక్కగజేసెన్
పురహరుని భక్తిగలిగియు
యరి వీర భయంకరుండు నైయుండెజుమీ॥ 44

తే.గీ.:- కుంభకర్ణుండు గలడొక క్రూరబలుడు
మధ్యముడు వాడు మాలోన మానవేయ
శక్తి గలవాడు యెంతయా యుక్తిలేర
మిత్ర వైపక్ష యుద్ధముల్ జేయగలడు॥ 45

కం:- లావును బలమును గలిగిన
రావణ తనుజాతుడింద్ర రాజ్యమునైనన్॥
గావలసిన జేకొనగల
ధీరుడాయింద్రజిత్తు తేజమునందున్॥ 46

తే.గీ.:- మేఘములయందు దాగియు మేటిశక్తి
బాణతతులను గుప్పించు బాహుబలుడు
మిత్ర గణులను జేర్చు మిత్రమైన
యుద్ధ విద్యల నేర్చిన యోధుడతడు ॥ 47

వచనము:- ప్రధాన మంత్రియగు ప్రహస్తుడు మహాపరాక్రమవంతుడు. అతికాయుడు, మహోదరుడు, అకంపనాదులందరును అరివీర సంహారదక్షులు గంధర్వులే గడగడలాడెదరు. కుంభకర్ణుడు,

విరూఢుండును, మహోదరుండును, మహాపార్శ్వుడును,
అతికాయుండును, మహాకాయుండును, నరాంతకుడును, దేవాంతకుడు,
అగ్నికేతుండును, రశ్మికేతుడును అనువారు మహాబలవంతులు.
అపార శక్తి సంపన్నులునైన రాక్షస వీరులు గలరు. ఇంకను
పదికోట్ల రక్షస వీరులా కోటను నగరంబును అప్రమత్తులై
గాచుచుందురు. అనిన శ్రీరాముడు 48

తే.గీ.:- ధర్మచింతనలేకయే దాగియుండి
యతివ గొంపోయె మాయచే నట్టి వార
లెల్ల బలశాలురైనను మట్టుబెట్టి
లంకరాజ్యము నీకిత్తు లంకలేశ ॥ 49

వచనము:- ఆ రావణుని హతమార్చి యా లంకారాజ్యమున
నిన్నభిషేకింతును. ఇది నా ప్రతిజ్ఞ. బ్రహ్మాదులడ్డుపడుగాక. అ
కాలమ్మున విడచిపెట్టనని బలికిన లక్ష్మణుడును సుగ్రీవుడును
సంతుష్టాంతరంగులై ఇదియేటి ప్రతిజ్ఞయని సందేహముదేర
లక్ష్మణుడిట్లనియెను. 50

కం:- సురవైరి తనదు తమ్ముని
బరబలమును దెలిసి వచ్చి ప్రార్థించినచో
గరుణించుమనుచు బలికిన
శరణంబిడి యతని రాజ్యసంపద నిడరే? 51

ఆ.వె.:- అనుచు బలుకు ననుజు ననునయించుచు దాశ
రాముడనియె, వినుము, రావణుండె
వచ్చి శరణమన్న వలదందునే వాని
నాదరించి యిత్తు నయోధ్యనైన ॥ 52

వచనము:- అని పలుకు శ్రీరాముని వాక్యములకలరి యాతని
యౌదార్యమును ప్రశంసించిరి. రాముడు లంకారాజ్యమున్నపుడే
విభీషణునకు ధారపోసెను. వానరులును విభీషణుని మున్నిడి
యెంతయు మహోదయ సమారంభములతో సేతు నిర్మాణమునకు బూనుకొనిరి.
తత్ఫలితముగ విస్తరమును, [illegible] సేతువు

నిర్మించిన వానరయోధులను గనుగొని, అసురులందరు [illegible] కుర్వీకందురు వారలకెల్ల విధంబుల వాయువ్యాగ్నేయములను శత్రు సైన్యప్రాణులను పరములుగా ప్రవహించిరి. కపులందరును, అనుసరించిన యుత్సాహముతో రామునికి నమస్కరించి జయమును గమ్మని విన్నవించిరి. అట్టి సమయమున రావణుని పంపున శుకుడను పేరి రాక్షసుడు దూతగా సుగ్రీవునిచెంతకు వచ్చి, రావణుని మాటలుగా - "సుగ్రీవా! నీకును నాకును వైరములేదు. నిన్ను నా మిత్రునిగా భావింతును. రాముని విడిచి నీవు కిష్కింధకు పొమ్ము, పరులకొఱకు నీవును నీ సైన్యమును బాధపడవలె. నీవు దప్పుకొనుము. మేము మా బలములు జూపుకొందుము. నీ మేలుకోరి చెప్పిన నా మాటవినుము." అని సందేశమును వినిపించిన రక్కసుని బట్టి, ముష్టిను బడి, రెక్కలనువిరువగ, వాడు భయభ్రాంతుడై పారిపోయెను. శ్రీరాముడును వరుణదేవుడు తనకిచ్చిన కవచము ధరించి, ధనుర్బాణములు చేతబూని శుభముహూర్తంబున అంజనేయుని మూపున గూర్చుండగా లక్ష్మణుడంగదుని మూపుపై గూర్చుండి బయలు దేరిరి. వానరులత్యుత్సాహమున గంతులు దుముకుచు కిలకిలనాదంబులు వారిధి గడచి యావలి తీరమున గల సువేలా పర్వతముపై విడిసిరి. ఆ వార్త విని రావణుడు కొంత కలత జెందిన మనమున - 53

కం:- రావణుడు [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 54

తాత్పర్యము:- [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

గడగడలాడించిన లోకేశ్వరుడవు. అట్టిగు నరవానరు గురించి చింతింపేల? పెరాకతివ్వున. నేనిదే యానరవానరుల నుగ్గుచేసి. యుద్ధమందు జయ్యమేయునే. యున యుతిరాయుడు లేచి అన్నయగు అగ్రజునకు మాటలు ఖండించుచు - వానరవానరులనట్టులని భావించరాదు. ఒకడు ఒక్కవానరము మహాంబుధిని దాటి అజేయమగు లంకానగరము ప్రవేశించి, అశోకవనము కెరచి, ఏరుపగు అక్షయకుమారునే హతమార్చి ప్రాముల్ పట్టణమంతయు దగ్ధమొనర్చి, జానకీ దేవిని గనిపోగా తన కార్యమును సాధించుకొనెను. వినుము పేరోలగంబున, అతివీర భయంకరుడగు తండ్రిగారి యెదుట నిలిచి ధైర్యసాహసంబులు చూపింప ధర్మోపదేశము గావించె. నేడు కోట్లకొలది వానరవీరులు విజృంభించి, మహాసముద్రమున కడయోజన పర్యంతము సేతువు నిర్మించి సువేలా పర్వతమున నిలిచి మనలనెదుర చున్నారు. అట్టి వారిని తేలికగా అంచనా వేయరాదు. అదియు గాక ధర్మవిరుద్ధమైన పరదారాపహరణ మొనరించిన. మన కంటె ధర్మబలంబుతో నున్న వారి బలమధికముగాదా? 55

తే.గీ.:- ఇప్పుడైనను జానకి దేవిచేత,
రామచంద్రుని కాంతనిరమణినిచ్చి
శరణు వేడిన నాతడు కరుణ జూపు
శాంతి నెలకొల్పు నిజ్జమీ సంగరమ్ము ॥ 56

వచనము:- అదియునుగాక సీతాదేవి చెరబట్టిన నాటినుండియు లంకలో పలేక అరిష్టంబులు గోచరమగుచున్నవి. గాన రామునితో లంకానాశనమును మాన్పించుచున్నది. మనకు రామునకును మనకును వైరము లేదు. అతని పత్నిని అపహరించి మనమే వైరము గల్పించితిమి. మనమే సంధిచేసుకొనుట యుక్తము. అది యట్లు, అతికాయుని మాటలనాదరింపక రావణుడు కుమారులను నిరుపుడు కట్టువెంటనే. మందు మాయాసేనంబుల ప్రకారాయుధము కలిగి, [illegible]
[illegible]

గలిసి లెక్కింపనలవిగాని సైన్యమును జూచిరి. సుగ్రీవుని కడనున్న వానరులు యుద్ధములో మాయారక్షసులతో పోరవలయునే ఒక్కొక్కరెంతమంది రక్కసుల పీచమణంచవలయునో, యెందరిని మట్టుపెట్టవలయునోయని సంతసులై మాటాడుచుండిరి. అప్పుడంగదుని కడనున్న వానరులు మా వంతుకు వచ్చిన రక్కసుల సంఖ్య తక్కువ అని బలుక, నల, నీల, గజ, గవయులుగూడ మావంతుకు ఇంకను పదివేల మందియుండ వలెను అని అందరును విభీషణుని జూచుచుండిరి. అడుగుచు అప్పుడే రక్కసుల బంపుచున్నట్లావేశములతో మెల్లపరుచుచు విజృంభించుచుండ శుకసారణులు భయభ్రాంతులై నక్కియుండిరి. వారిని జూచి విభీషణుడు మాయారక్షసులుగా గుర్తించి, వారిని రాముని యెదుట బెట్టి, దేవా! వీరు శుకసారణులను రక్కసులు రావణుని గూఢచారులు. మన బలాబలంబులు దెలిసికొనవచ్చిరని, వారును రాముని పాదముల బడి, అయ్యా! మమ్ము మన్నింపుడు రాజాజ్ఞ వలన మేము వచ్చిన మాట నిజమే తప్పు గలదని ప్రార్థించిరి. శ్రీరాముడు నవ్వుచు మీరు మీరాజు పంపిన వచ్చిన దూతలు. మీవంటి అల్పులను జంపనేల! మాబలముల జూచితిరి గదా! పోయి మీరాజునకు జెప్పుకొనుడు. మరియు నామాటలుగా మీరాజునకెరిగించుడు - 57

సీ:- మాయవేషము నైచి మారీచు బంపించి
  మగువను గొంపోవ మగతనంబె.
పతి యుంట లేవళ్ల జతుల దరిజేరి
  పట్టి బంధించుట బంటుదనమె.
అశోకవనమున సతిని జెరబెట్టి,
  బలుగాక గూఢచారి బలుక దగునె,
జానకి జూడగ జనుదెంచెనని నాదు
  దూతను బంధింప దొరతనంబె ॥ 58

తే.గీ.:- వేగరిగిన వీరుల జెనకవలయు.
సంభావనలయును తెలిరించి సంగరమ్ము.

బలము గలదని రమ్మను బవరమునకు,
లంకచేరెదను నీరాజా లంకమురకు ॥ 50

వచనము:- అని బలికి వారిని పొమ్మన, బ్రతుకు జీవుల, అని వారులంకానగరమున కరిగి రావణునికి మ్రొక్కి, అచ్చటి వృత్తాంత మంతయు నివేదించి, అసంఖ్యమైన ఆ వానర సేన జూడ శక్యంబుగాదు. దేవా! మీరిప్పుడైనను, ఆ రామునితో సంధిచేసుకొనుటయే మేలుమని పలుక, రావణుడు కోపించి, పగవారి పక్షమును బలుకు మిమ్ము బంపుటయే దప్పయ్యెను, పొండని కసరి, శార్దూలుండను రాక్షసుని బిలచి నీవు పోయి యారాముని సైన్యమును జూచిరమ్ము యీ శుక సారణుల మాటలు నమ్మ బనిలేదన, వారును బని విభీషణుని వలన తనమాయా రూపము బయటబడ రామునకు మ్రొక్కి ప్రాణములు చేత బట్టి బరువెత్తి వచ్చిన, రావణుడు చేయునదిలేక, విద్యుజ్జిహ్వుని బిలచి, నీమాయోపాయమున రాముని శిరమును గల్పించి సీతను భయపెట్టుమన, వాడును రక్తము గారుచు కంఠము తరుగుచున్న రాముని శిరము సృష్టించి సీతముందుపెట్టెను. సీతయు గోలుగోలున నేడ్చుచు ఆ శిరమునొడియందిడుకొని, రామా! నన్ను విడిచితివే, నీ శిరంబును జూచినను నా ప్రాణములు పోండని విడకున్నవే! యని యేడ్చుచు ఎదుటనున్న రావణుని జూచి నారామునితో నన్నును దగ్ధము చేయుమని ప్రతిమాలుచున్న వైదేహితో, యిప్పుడైనను నీవారాముని మరచిరమ్ము. నన్ను పొంది సుఖింపుమని బల్కిన సీత చెవులు మూసికొని, దుఃఖమునోపజాలక సొమ్మసిలి సోలబడెను. రావణుడు పోయినవెనుక రాక్షసకాంతలు సీత మూర్ఛించుచుండ నామాయా శిరము అదృశ్యమయ్యెను. అదిచూచి సీత రక్కసిమాయయని నాశ్చర్యము నొంది, రాముని మేలుమును దలచి ధైర్యముతో నుండెను. రావణుడును మంత్రులంబిలపించి యుద్ధసన్నాహము చేయుమన రావణుని మాతామహుండును మంత్రియునైన మాల్యవంతుడు రావణునికి రాజనీతిని దెల్పుచు - 60

కం:- తనబలము నెరిగి బలమును

గనుగాని నరునంగనలయు కార్యము చెప్పుడున్
నను మన్నించియు నాయా
మనమున గ్రిగానుము చెప్పు మాన్యతగనుమా 61

కం:- నగవారలయ్యెలనుమును
దగదు మనకా భావమందు దలపగ నీకున్,
మగువ కొలకు నీ పద్యము
దగులంటేల్పంగ దగునె దమునాథా! 62

కం:- మరలెవ్వరు ధర్మపరు. ల
మరులంగని నారినాక భాములరెప్పుడున్,
మరబలము ధర్మబలమును
పరులందునునుండె నేడు పరికింపవొకో? 63

కం:- వ్యసనపరుండగు రాజును
గ్రసియింపగ కామమందు గడుదేవంబుల్,
రసహీనుని జేయును రా
క్షస వల్లభ వైరమందు గాయము శుభముల్ || 64

తే.గీ.:- ధర్మ గ్రంథము చెప్పును జదని నీవు
భూరి పరములెన్నియో పొందినావు.
అమర పరుదైన గుణము యుక్తమైన
భాగ్యవిలయము లంకేశ్వరునకు || 65

తే.గీ.:- వినుము నామాట విశ్రుత గుణము మధము
ధర్మమార్గంబులోనున దాశరథిని
శరణు వేడుము మెండుగా వంటి నీవు
లంక గాపాడ ధర్మముల్ జాడు నావు 66

తే.గీ.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] || 67

కం:- [illegible]

దానవనాశంబుసేయ దశరథసుతుండై
యా నారాయణుడే జాని
మానవ రూపంబుతోడ మహిలో బుట్టెన్ ॥ 68

కం:- లంకేశవారు పల్కులు
శంకింపక వినుము శోయి శరణంబనుమా
పంకజనాభుడు విష్ణుక
లంకుండ్రైరోమనుమ్ము లంకాధీశా! 69

వచనము:- అని మాల్యవంతుడు నయవిషయంబుల బోధించిన, రావణుండాతని
మాటలులెక్కసేయక, యింకనానిశ్చయము మారదు. 70

కం:- జలవిధి గట్టిన నదియొక
బలమని యగ్గింపదగునె బగవారిని నా
బలమునెరుంగవె నేనా
జలజనయన సీత విడువ జగమెదురైనన్ ॥ 71

తే.గీ.:- మూడులోకంబులెదురైన మగుడ విడువ
నరుల సంపదునంతకు బురమునకును
వాలములబట్టి యీడ్వనే వానరముల
లేరు జగమందు నాకెదురాడువారు ॥ 72

వచనము: అని కృత నిశ్చయుడై మంత్రులతో నాలోచించి యుద్ధమునకై దగునేర్పాటులుచేయించి, వ్యత్యజము పలుమూలలా అసంఖ్య రక్షవీరుల నుంచి కోటముట్టున నాయుధులగు భటులగావుంచి, ఇంద్రాదులెత్తి వచ్చినను జడవని నేని నరవానరులకా భయపడుట యని బలికి యంతఃపురమునకు బోయెను. మరునాడు ప్రాతఃకాలముననే లేచి, తన సైన్యము యుద్ధమునకు సిద్ధముగ నేవిధముగనున్నదో చూచుటకై సౌధపరిభాగమున నిలచి రావణుడు దూరముగా సువేలా పర్వతముదిగి యుద్ధమునకై సిద్ధముగానున్న అసంఖ్య వానరసేనను జూచుచుండెను.

వానరసైనికులను జూచి విభీషణుడు వివి రాక్షసవీరులతో నేయు వానరవీరుల పరివారుదు ఎంచి వివరించుచుండెను.

నాలుగు దిశల నిలచిన రాక్షసవీరుల జూచి - 73

తే.గీ.:- సూర్యు దిశయందు గావెల దుష్టబుద్ధి
అతడె ప్రథమసేనా ప్రహస్తుడనగ
వాని వెనుకంగ జూచిన వాడు వీరు
డంగదుడితడు వికసించియుండు తేజు ॥ 74

తే.గీ.:- మేఘనాథుండు, జూడన మేయుబలుడు,
వానినెదిరింప గలిగిన వాడె హనుమ,
పశ్చిమద్వారమందుగా వరియుతంబె
యుత్తరంబున రావణుండె గనుడి ॥ 75

కం:- రావణునెదిరించంగా
నే వారును జాలరందు రినకులతిలకా
గావున నేనే నిలుపుము
నీ వెనుకను లక్ష్మణుండు నేనును నిలుచున్ ॥ 76

వచనము:- అని విభీషణుని వాక్యంబులకు, రాముడెదుర్కొని వారలక్ష్మ
సెలవిచ్చు సమయమున లంకాపట్టణంబు పైన అతిశీఘ్ర జూడదూరము
నుండి గాంచెమ్ము రాక్షసుని జూచెను. అతడే రావణుడు అని
రామునకుజూపి సుగ్రీవుడు అవేశమును జల్లకొ - 77

తే.గీ.:- లక్ష్మణాగ్రజుని వెనిగిరా దిక్కునకును
సక్కునెనెనుచ్చు రావణు నుక్కడింప
వాని మకుటంబుమెగరరా వచ్చి దొచ్చె
మరల యుద్ధానుభూతిన కదలి వచ్చెను ॥ 78

కం:- దశకంఠుడు క్రోధంబున
అతిబలమున వచ్చినట్టి వానరుగనుచు
కృపకుంగ జబ్బున జూచెను
దిక్కుల గలుగ నిల్చి చూచెద చూచెదమున్ ॥ 79

వ:- ఇది ఇది రాక్షసు వధమున
రాముడా పైనడచి యుండ్ల రాక్షసు నుగ్గడిన్,
బుద్ధిమంతుడా

నిరుపమ్యంబగుదుంగాత నాగముగనిన్ || 80

కం:- తప్పుడు నేలను విరువురు
దెబ్బగ తమతమ్మల బరిచి భీకరులగుచున్
ఉబ్బగ నార్పుచు మించిరు
లబ్బిగ సమయంగయుతలి రందరు గూడన్ || 81

వచనము:- మదగజముల వలెను, కదనసింగములవలెను, కొనగొండల వలె సింహాగర్జనంబులతో వారిరువురును పోరుచుండ, ఎవ్వరును వారిదరి చేరలేక పోయిరి. అట్లు కొంతతడవు మల్లయుద్ధము చేసి యిరువురును విడిరి. అది గమనించి రాక్షసవీరులు నలువురొక్కసారి సుగ్రీవుని పైబడి వానిని బట్టుకొనిరి. సుగ్రీవుడును భీమబలులయిన వారలనొక్కసారి విదిలించి సువేలా పర్వతముపైకెగిరిపోయెను. అప్పుడు రాముడు వానినక్కునజేర్చుకొని వాని శ్రమ నివారించుచు - మిత్రమా! ఏమి నీ సాహసము శత్రువుల కడకు నంటరిగా పోదగునా! అట్టి నీకైన ప్రమాదము సంభవించిన యెంతటి నగుబాటు అని మందలించెను. 82

అంగద రాయబారము

శ్రీ రాముని ఆజ్ఞతో సుగ్రీవ విభీషణులు సైన్యము నాయత్తము చేసిరి. నీలునకు సైంధవ, ద్వివిదులను కొంతమందిని నిచ్చి నీ సైన్యముతో నీవు తూర్పు దిశను ముట్టడించుమని చెప్పి, అంగదునికి గజ, గవయ, గవాక్ష, శరభులను మరి కొంతమంది వానరవీరులనిచ్చి నీవు దక్షిణదిశను ముట్టడించుమని చెప్పి, హనుమంతునకు ప్రమాథి, ప్రఘసులను అనేక కపివీరులతో నిచ్చి పశ్చిమదిశగా నని ముట్టడించుమని చెప్పి రామలక్ష్మణులతో సుగ్రీవుడును, [illegible] [illegible] [illegible]

చక్కబెట్టవలయు గనుక మనము సంధి చేసుకొనుటకే
ప్రయత్నించవలయు నీవు రావణు నొద్దకు రాయబారముగా
చెప్పుము.

తే.గీ.:- ప్రాణములయాశగలదేని వరతి విరది,
తప్పు చేసితినని నీవు చెప్పు బ్రతుకు,
మణుల గాదని నిచ్చిత హితముచేతు,
నేలు నీలంక నీతమ్ము డిది నిజమ్ము || 83


కం:- ధర్మము దప్పిన వారే
కర్మము చేసినను నిలువగలరే యుంకన్
ధర్మేతరులకు దుష్కర
కర్మఫలంబనుభవించ గలుగును భువిలో || 84

వచనము:- రాముని సందేశంబును రావణుని కెరిగించ అంగదుడు రావణు నాస్థానమంటపము ప్రవేశించి, సింహాసనాసీనుడగు రావణునెదుట నిలచి రాముని వాక్యములు దెలిపి, ఓదనుజేంద్రా నీవా రామునెదుర్కొనజాలవు. సీతామాతను రామున కప్పగించి యాతని శరణు వొందుము. యాతడు నిన్ను కరుణించును. నీవు నీ పుత్ర, మిత్ర, కళత్రాదులతో సుఖంబుననుందువు, అని నచ్చచెప్పె 85

కం:- అప్పలుకైనను నీయా
తప్పునుగమనించి శాంతి దనరగ నిటుపై
ముప్పును దొలగించేయుము
నిప్పుడవు సుఖంబు నొందవేలుము దిర్ఘై || 86

వచనము:- అని పల్కు నంగదుని జూచి రావణుండు మండిపడి, వెంటనే వీనిని బట్టి వధింపుడని తనసైనికులకానతిచ్చిన, వారును గద, శూల, పట్టిసంబులతో అంగదుని జొచ్చిరి. అంగదుడు వారలను తన వాలమున చుట్టబెట్టి ఆకసముపైకెగిరి అచటనుండి వారి మస్తకములు పగుల క్రిందకు విసరి గొట్టగా వారు రక్తము గ్రక్కుచు రావణు పాదములచెంత బడిరి. రావణునాగ్రహమును జూచి రాముని వద్దకు వెడలిపోయెను. అచ్చటి వారిలో ఖరునికుమారుడు మకరుడను

వీరుడు గూడనుండె. ఆరాక్షసవీరుని మరణమునకు చింతించి, రావణుడు వెంటనే తన మూలబలంబుల నాయత్తపరచి, తెల్లవారిన తోడనే యుద్ధమారంభము చేయుమని, యేయేవీరుడేయే వానరునెదుర్కొన వలయునో మంత్రులతో నాలోచించి సమర సన్నద్ధుడాయెను. అంగదుడును రా[illegible] చెప్పి సమరమునకానతిమ్ము 87



తే.గీ.:- లంకయావరమదియేల యుః కులేంద్ర[illegible]
నీతికిని ధర్మమునకును నీవెపాటి
రావణుని చక్కదిద్దుట రాదు మనకు
చెంతి వానికి శుభాది చెప్పినట్టి || 88

వచనము:- కానున్నది కాక మానదు రేపే యుద్ధము జరుగవలసియున్నది. మనవానరవీరుల యుత్సాహము నాపజాలము అని విన్నవించెను. మరునాడు తెల్లవారిన తోడనే లంకానగరమున యుద్ధభేరులు మ్రోగెను. 89

వానర రాక్షసుల యుద్ధము

వచనము:- రాక్షసవీరులు గద, పట్టిస, శూల, ముద్గలములంబట్టి నిలువ, రథ, గజ, తురగారూఢులగు వీరులు ముందునకురికిరి. విభీషణుని సూచనలననుసరించి వానరవీరులేయే రక్కసులనెదుర్కొనవలయునో యాయా విధముగా ద్వంద్వయుద్ధమునకెదురు నిలచిరి. ఇంద్రజిత్తుని నెదుర్కొన అంగదుడును, ప్రజంఘుని సంపాతియు, జంబుమాలిని హనుమంతుడును, శత్రుఘ్నుని విభీషణుడును, తపనుని నలుడును, నికుంభుని నీలుడును, ప్రహస్తుని సుగ్రీవుడును, విరూపాక్షుని లక్ష్మణుడును, రశ్మికేతు, అగ్నికేతు, యజ్ఞకేతు, సుప్తఘ్నులను శ్రీరాముడును, వజ్రముష్టిని మైందుడును, అశనిప్రభుని ద్వివిదుడును, ప్రతపుని గజుడును, మహోదరుని సుషేణుడును, మకరాక్షుని జాంబవంతుడును, కుంభుని ధూమ్రుడును, నరాంతకుని పనసుడును,

దేవాంతకుని గవాక్షుడును, త్రిశిరుని శరభుడును,ధూమ్రాక్షుని
కేసరియును, విద్యుజ్జిహ్వుని గంధమాదనుడును, మహాపార్శ్వుని
శతబలియు దలపడ సిద్ధమయ్యిరి. ఇట్లు సమాన బలవీరుల
వెన్నుగాచి వానరులు తరు పాషాణముల బట్టి నిలువ వానర రాక్షస
మహాసంకులము ప్రారంభమయ్యెను. 90

తే.గీ.:- ఇంద్రజిత్తుకు నంగదుడెదురుగానయ్యె
గదనుగైకొని పోర నాగదుడు బట్టె
వివరి వాని రథంబుతో విరుగ గొట్టె.
వచ్చెను సంపాతి పైన ప్రజంఘుండు. 91

తే.గీ.:- వికటగర్జ ప్రజంఘుడు ఖడ్గమేసి
తొలుత తరుబట్టి సంపాతియురిని వేగ.
జంబుమాలిని రథముతో జరిచి పోరి
నాంజనేయుండు నాతని నణచివైచె ॥ 92

తే.గీ.:- అప్రహస్తుని పైబడి నలుడు బట్టె
ఖడుగగొడును సుగ్రీవు డతుల శక్తి
నగ్నికేతుని సుగ్రీవు యశముకొవ
లవేక నల్లార జంపె నయ్యపనిపతియు ॥ 93

కం:- శరజాలంబులతోడను
విరుపాక్షుని లక్ష్మణుండు వేసటనిడెవో.
దురమున మైందుడు దాకెను
దనుజేశ యువనాయు దనుపుమాయక ॥ 94

వచనము:- సుగ్రీవుడా మహోదరుని పైబడి గండశిలాదిమ్మతో మస్తకము
బదుక గొట్టెను. నరాంతకుడు యుద్ధభూమిని వీడి పరుగెత్తునట్టుల
బాణవర్షంబు గురిపించెను. వీరగొంత కంఠముతో
ధూమ్రాక్షుడును పరిఘమును దృష్టిని మహాక్రోధమ్మను. ప్రతిపక్షుడు
కాలముతో గదాని కొరకు వానరుడు కొండాపు వృక్షము పెకలించి
వానిని బాదినాడు. ఇట్లు 95

కం:- వానిని యుద్ధమున బరుపు
వానిని పిడుగును ఇట్లు సమరమున వేగ

జాబిలతో గిరులెత్తి
మారుతము దిలుగంగ చేసి మర్దించెగాన్ ॥ 96

తే.గీ:- దానవులతోడతోరెడి వానరముల
జాలజాలక వరిగెనే మార్చుచనగ
దినము గతియించె వెలుగుల తేజమడగి
యంధకారమ్ము వ్యాపించె నన్నిదిశల ॥ 97

తే.గీ:- శత్రులెవ్వరో తమతమ మిత్రులెవరో
తెలియజాలక యోధులు దిక్కుతోంచ
కనకభూషణ వసనముల్ గాంచులీన
వారి రక్కసులనియెంచె వానరములు ॥ 98

కం:- హనుమంతు చేత నెర్చియు
జనియెను నాయింద్రజిత్తు జనకుని కడకున్.
దనయునితో జర్చించెను
వనిలో వానరుల నెట్లు నలచగ వలెనొ! ॥ 99

ఇంద్రజిత్తుని మాయాయుద్ధము:-

వచనము:- మరునాడింద్రజిత్తుడు రక్తమాల్యాంబరములుధరించి, హోమశాలకు జని. ానవగురూపదివ్యంబగు సద్యరథ తంత్రంబొనర్చి వేక దివ్యరథంబును బొంది మహాపరాక్రమముతో యుద్ధభూమిని ప్రవేశించి శత్రుభయంకరుడై యుద్ధమొనర్చెను. తన దివ్య రథముతో నంతరిక్షమున నెగురుచు శరపరంపరలగురియించెను. వానియుద్ధనైపుణ్యమును జూచి, రామలక్ష్మణులు చకితులయిరి. తన మాయా విద్యాబలమున, మేఘములలోదాగి యుద్ధమొనర్చు రామలక్ష్మణులతని శరములతో వాని వెదుర్కొన దరగరి. గాని బ్రహ్మకానుధేయుండగు మేఘనాధుడితరుల కదృశ్యుడగుచుండె యుద్ధముచేయ, వాని మాయాజాలమును తెలియజాలక లక్ష్మణుడన్నతో విమానాదానవుని

జంప బ్రహ్మాస్త్రము బ్రయోగింపక దప్పదు. గాని ఆ బ్రహ్మాస్త్రమును వానింబరి మార్చుమని రాముడు బ్రహ్మాస్త్రప్రయోగము చేయ సంకల్పించిన సమయముననే ఇంద్రజిత్తు నాగపాశమను నొక మహాస్త్రము బ్రయోగింప నది భయంకర సర్పములతో భూమండలమంతయు గప్పి రామలక్ష్మణులను పాశబద్ధులను జేసెను. ఆ సర్పములచే జుట్టబడి వానరులు మూర్ఛనొందిరి. రాముడది జూచి యము కర్మబంధము దప్పదనునట్లు సర్పములచే బంధింపబడియుండెను. వానరులు గోలున నేడ్వ విభీషణుడు వారలనోదార్చి, కొంత తడవున పాశముల నుండి విముక్తులు కాగలరని, భయమంద వలదని తెలియజేసెను. రామలక్ష్మణులు మరణించిరని యింద్రజిత్తు విజయగర్వమున లంకకేతెంచెను. రావణుడు త్రిజటను పిలచి, మన ఇంద్రజిత్తుచే రామలక్ష్మణులు మరణించిరి,గాన సీతకావిషయముజెప్పి రామునిపై యాశవీడి నన్ను సేవట్టుమని నచ్చజెప్పుమని పంపెను. త్రిజటయు రామలక్ష్మణుల వృత్తాంతముజెప్ప సీత గోలుగోలున నేడ్వుచుండ త్రిజట ఆమెనోదార్చి, తన మాయాశక్తితో ఆకాశగమనమ్మున సీతను దీసుకొని పోయి యుద్ధరంగములో నాగపాశబద్ధులైయున్న రామలక్ష్మణులను జూపెను. వారిని జూచి యేడ్చుచున్న సీతనోదార్చి, దేవి! వారు అస్త్రబద్ధులైరిగాని మరణింపలేదు. నా మాటనమ్ముము. 100

తే.గీ:- నరుడుగాదు వినుము నళినాక్షి రాము
డా హరియె యని మాపెద్ద లనగ వింటి
నరుల చేత గాని సమర వాధనతను
మరణమేలేదని హరియె మనుజుడయ్యె ॥ 101

ఆ.వె.:- రావణుని జంపి రాముడు రాగలడు
నిన్ను గొంపోవు వింతేల నీవు భయము
జెంత నీదు మనోరథము దీరగలదు
రామసంగమము పొందగ రమణి వినుము ॥ 102

సంభాషణ.:- అవిశ్వాసము జెప్పుచు సీతనూరడించి తిరిగి యశోకవనమునకు

గొంపోయెను. అప్పుడు నాగపాశబద్ధులైయున్న రామలక్ష్మణులకడకు
బ్రహ్మమానసపుత్రుడగు 103

ఆ.వె.:- నారదుండు వచ్చి నారాయణా నీవు
నాగ పాశమునకు నలిగి పోతె
నీకు దగునటయ్య నీవు నరుండవె
మరచి నావె విష్ణు మహిమలన్ని? 104

ఆ.వె.:- ఆదివిష్ణు నీవు యదినెరుంగగలేక
చిక్కినావు శత్రు చేతనీవు
మరచి యుంటివన్ని మనుజుడ ననుకొని
తెమ్ముమాయ దెలసి కొమ్ము వేగ ॥ 105

కం.:- అవిన విని రామ చంద్రుడు
కనుగొని విభమరసి పిలచె గరుడుని, సతతున్
ఘనమగునహి పాశంబులు
వినయంబున ద్రెంచి ప్రభుని విడిపించెదగన్ ॥ 106

వచనము.:- గరుత్మంతుని చూచిన అనాగముల వ్రియుపశించెను. వానరులు నిద్రనుండి మేల్కొనినట్లు లేచిరి. రాముడును గరుత్మంతుని మన్నించెను. అందరును సంతోషించిరి. గరుత్మంతుడు తిరిగి తన స్థావరమున కేగెను. రామలక్ష్మణులు బంధవిముక్తులై తిరిగి వానరులతో యుద్ధమునకు సిద్ధముగా నిలచిరని రాక్షసులవలన విని మేఘనాధుడు క్రోధంబున మండి పడి తాను యుద్ధమునకు బయలు దేరుచు ముందుగా తనమంత్రులగు ధూమ్రాక్షుని, అకంపనుని, మహాకాయుని నరాంతక, దేవాంతకక, అతి కాయులు మొదలగు వీరులం సైన్యసమేతముగా ముందు బంపిన, వారును రణరంగంబున ప్రవేశించి అనంత తేజోవిరాజితులై వానరులపై అస్త్రజాలములగుప్పించిరి. రామలక్ష్మణులు వారిపై అనేక మహాస్త్రంబుల నేసిరి. వాయునందనుడు ధూమ్రాక్ష అకంపనుల నెకడారుచే మడియించెను. అంగదుడు మహాకాయుని బంపి సింహనాదంబు జేసెను. ప్రహస్తుడను రాక్షస వీరుడు మహాబలమ్ముతో

ముందున కురికి వానరుల మర్దింప దొరంగెను. నీలుడను వానరుడా ప్రహస్తుని జంపెను. 107

రావణునికి మండోదరి నీతిగరపుట

మహావీరులగు ధూమ్రాక్ష, అకంపన, మహాకాయ ప్రహస్తుల మరణమునకు రావణుడు చింతించె.

తే.గీ.:- ఏమి మాయయో యింతయు నెరుగరాదు
అట్టి వీరుల జెనకంగ నెట్టి వారొ
ఎట్టు వచ్చెను వీరల కింతబలము
విధియె గాకేలు విధియన నెంత యింత ॥ 108

వచనము.:- అని తానే యుద్ధభూమి కరిగెదనని నిశ్చయించెను. అది తెలిసి మండోదరి భర్త చెంత కేతెంచి నయవినయంబుల బోధింప సాగెను. 109

సీ.:- దనుజనాయకుడవు ధర్మమూర్తివి నీవు
నీకు జెప్పంగనే నెంత దాన,
పరమేష్ఠి చేబలు వరములు బొందియా
పరమేశు మెప్పించి బరగినావు
కైలాస శైలంబు గదలించి నీశక్తి
భక్తితోడను జూపి బలియనంగ
నీశక్తి కంటెనె నేనుబలుక లేదు
ధర్మపథమువీడ ధర్మమగునె ! 110

తే.గీ.:- పరసతిని బట్టి తెచ్చుటే భక్తులకును
యెందు బోయెను నీ ధర్మ మేది నీతి
దెలిసి యుండి యధర్మంబు జేయనేల
ధర్మదూరుడు బొందునే ధర్మకీర్తి ॥ 111

కం.:- వాలంబు కలిసి రావవు
కేలా విజయంబు గల్గు నెరుగవె నీవే

చాలగ యోచింపుము నీ
బరికించి ప్రజల మేలును గనవే ॥ 112

కం.:- లెమ్మప్పుడైన రాముని
కిమ్మా జానకిని దెచ్చి యొప్పితమొదవన్.
మమ్ముల గాచుము దయతో
నిమ్మహిలో కీర్తిబొంది యేలుము ప్రజలన్ ॥ 113

వచనము:- శ్రీరాముని సామాన్యమానవునిగా దలంచరాదు. ఖరదూషణ త్రిశిరుల జంపినమేటి. మహాబలశాలి యైన వాలిని జంపిన పరాక్రమవంతుడు. తండ్రియానతిని తమ్ముని తోడను జానకి తోడను వనములందిరుగుచు దుష్టశిక్షణ శిష్టరక్షణ జేయుచున్నాడు. అతని భార్యనపహరించినీవతనికి శత్రువైతివి. తనుజాల బరిమార్చునతనికి సురల సహాయముగల ధర్మపక్షమున విజయముండుటెరుంగవా? శ్రీరాముని జయించుట నా శక్తికిమించినపని. నీవధర్మపక్షమున నుండి ధర్మనాశనము జేయుటనుచితము. నీ సాహసమువలన ధూమ్రాక్ష, అకంపన, మహాకాయుల వంటి వీరులంబోగొట్టుకొంటివి. యిప్పుడైనను సంధిచే కార్యము చక్కబరచు కొనుము. నరవానరులల్పులని భావించక, రాముని శరణుబొంది రాక్షసకులమునకు గలిగిన యీ ముప్పును దప్పింపుము. అనాడు కార్తవీర్యార్జునునితో సంధి జేసుకొని శుభంబులం బొందితివి గదా! నేడా కార్తవీర్యునే జయించిన పరశురామునిపై విజయము సాధించిన జగజ్జెట్టియైన రాముని వంటి మహావీరునితో సంధి జేసుకొనుటకేల సంకోచించుచుంటివి? రాముడు శరణాగత రక్షకుడు. నీవు శరణన్న నీతప్పుమన్నించి నిన్ను మిత్రునిగా ఆదరించి గౌరవించును. గాన నీమనమున నెట్టి సందేహంబును నుంచక రాముని శరణు బొందుమని బల్కిన ప్రియమైన వాక్యంబులు విని రావణుడు ఓహో! నీవాక్యములు సముచితములు. గాని సురాసురులచే జయించని నేను నేడీ నరాధముల శరణు జొచ్చిన లోకులు నవ్వరే? అప్పటికప్పుడులే అరిశక్తి. నేను నరవానరులముందు శిరమువంచగలనే? ఏమైనను యుద్ధము తప్పదు.

జయాపజయంబులు దైవాధీనములు. ముల్లోకములు జయించిన రాక్షసేశ్వరుని ధర్మపత్నినై, ఇంద్రజిత్తువంటి కొమరుని గన్న వీరమాతనై యుండి వీరికి మాటలాడ దగునే. నేనే అపరవానరములజంపగలను భయము దక్కియుందుము. అని యుద్ధభూమి కరిగెను. చండ ప్రచండుడై, పరాక్రమము మెరయ వానరవీరుల నెదుర్కొనెను. ఇందరులు తమ శక్తి సామర్థ్యంబులు మెరయ యుద్ధమొనరించిరి. రావణలక్ష్మణులు ద్వంద్వయుద్ధము చేయ, రావణు ధాటికి తాళజాలక సొమ్మసిల్లిపడెను. పడిన లక్ష్మణునెత్తితన రథముపైనిడి పోవుటకుద్యుక్తుడయ్యెను. హనుమంతుడు రావణునెదిరించి లక్ష్మణుని తన భుజంబులనిడి రాముని వద్దకు జేర్చెను. లక్ష్మణుడు తెలివొంది రావణుని గదిసెను. శ్రీరాముడు తమ్ముని వారించి తానే రావణునెదుర్కొనెను. ఇరువురును కొంత తడవు ఘోరముగాపోరిరి. రావణుడలసి పోయెను. రాముడు నవ్వుచు, వానరులతో పోరి అలసిపోయితివి. నీపైబాణము వేయదగదు. నేడు పోయి రేపు రమ్ము అని వానిని వదలి పెట్టెను. రావణుడు రథమును మళ్లించుకొని నగరమున కేగెను. వైరి బలంబును గమనించి- 114

తే.గీ.:- పద్మజాని చేతబడసిన వరములెల్ల
నేడు నేలమయ్యె. రాముని నేను గనయ
నష్టదిక్పతులందర నణచి నట్టి
కర్తులేమయ్యెనాబాణ శక్తియేమి ॥ 115

తే.గీ.:- నరుల యందున నిల్లె వానరులయందు,
నాశమయ్యెనునాశక్తి నాదు బలము
యుక్తి నరవానరములంప దిక్కనైన
కుంభకర్ణుండు గలడింక గొరతయేల ॥ 116

వచనము.:- అని చింతించి ఉద్దండులగు నావానరుల సమయింపదగిన వాడా కుంభకర్ణుడే. కాన వానిని మేల్కొలుపుడని, యూపాక్షుడు, మహోదరుడు మొదలగు రక్కస వీరులంబంప, వారును, తకతకలంబులనింపుగావద్యములను, దానికి తగిన రసవర్ణంబులు,

పదియంగుళ్లపై నింపి. మాంసముతో నింపిన కడవలు ఇండ్లపైనుంచి.
పదియేను కోతులును. రెండు వందల గొఱ్ఱెలను. వేయువందులు
ను. మధువు నింపిన పీపాలను ఇండ్లపైవెత్తించి ముప్పది ఇండ్లపై
వేయించి ఇరువది యొక్కమంది మానవులనునరమాంసమునకైదేలు
గాని కుంభకర్ణుని. శయనాగారమును తెరచి. వానిని మేల్కొలు
పదలంగిరి. 117

తే.గీ.:- యోజనత్రయవితతమై యున్నయట్టి
దీర్ఘచతురస్రమైనయా దీపగృహము.
నందు శయనించి యున్నట్టి యమిత బలుని.
ఘోరకాయుని జూచిరా కుంభకర్ణు ॥ 118

తే.గీ.:- గుఱ్ఱుపెట్టుచు నిద్రించు గుంభకర్ణు
నాసికారంధ్రముల తెరచి గాలివెంచి
యతని యుచ్ఛ్వాసనిశ్వాస మందునున్న
వాయువేగములోని కీవలకు నిర్య ॥ 119

తే.గీ.:- పదన గహ్వరమున బడి పరల లేక
పరుగులెత్తిరి రక్కసుల్ దూరమునకు
నిచ్చనలవెక్కి వానిని నిదుర లేప
యతని తలదిక్కు జేరిరా యసురులంత ॥ 120

కం.:- శూలముల నెత్తి భుజముల
పెలుగకర్ణముల గ్రుచ్చి చేసిరి హారా!
పెళిల విని గడవన్
జాలుదుముది వారు బిగుల నతమతమగుచున్ ॥ 121

సీ.:- పర్వతంబన నిద్ర బహుపెద్ద శయ్యపై
నిద్రించుచుండె నాధినికరుండు
పెనునిద్రభయన నవిసింప నలెమన
రాజ్య యనుమను రాజభటులు
మదగజంబులు తెచ్చియుత్తుంచి మరి మరి

సింహంబు గర్జించి చెవుల సోకి,

భేరిలు మ్రోయించి భీకరంబుగనార్చి

శూలంబుల బట్టి పొడిచి పొడిచి. 122

తే.గీ.:- గోల సేయుచు వాడిని గుంజిగుంజి,

గట్టిగా మోదసాగిరి రాళ్ళపైన

యొడలు విరుచుకునాతడు యొత్తిగిల్లి

ఏనుగు జనియింప కన్నులు విప్పి జూచె ॥ 123

ఆ.వె.:- కనులు తెరచి జూడ, కళవళ పడివారు

భక్తితోడ మ్రొక్కి భయముగదుర

దనుజనాధునాజ్ఞ, దయసేయుమని బల్కి

వేగిరించిరతని వినయమునను ॥ 124

వచనము.:- రక్కసులు కుంభకర్ణునకు నమస్కరించి విధేయులై రాజాజ్ఞ

నెరిగింప- 125

ఆ.వె.:- ఏమివచ్చెమనకు నేయాపదలు గల్గె

నీమొల్లతెరచి నేడు నన్ను

యేలలేపిరిట్లు నిసమయంబున

దెలుపుడంతనాకు దెల్లముగను ॥ 126

వచనము.:- అని దన్ను లేపిన దానవులనడుగవారును, అయ్యా! యేమి చెప్పుదుము. ఇద్దరు నరులు వానరులను దోడుగ జేసికొని సముద్రమును దాటి, మనలంకనుముట్టడించిరి. అతివీర భయంకరులగు మన రక్కసుల నుక్కడించిరి. అందువలన రాక్ష సేశ్వరుడు వారలను జంపుటకుగాను

మిమ్ముమేల్కొలుపమన్నుయిత్తించెనన- 126

కం.:- అనరుల బట్టియుప్పుడె

వానరములతోడ ముంచి వారిధి లోనన్,

నేనిపుడే ముంచెద

దానవ నాథుండుమెచ్చ దగుదగునటుగా ॥ 128

కం.:- ముందుగ యాకలిగొనియు

న్నందున నాథోజనంబునమరింపుడు నా
కిందున ననగానే వా
రందరునటదెచ్చిరోసిరన్నపురాశుల్ ॥ 129

వచనము.:- కుంభకర్ణుండటనుండి గదలి నిత్యవిధులనొనర్చి యా ఆహారపదార్థంబులన్నియు దిని, మధువును ద్రావి. అన్నగారిని దర్శింపనేగెను. అతడు వీధిని బడినడచుచుండ నొకమహాభూతంబువలె చూపరులకు భయమును గలిగించెను. గగనోన్నతంబైన శరీరముగలిగిన కుంభకర్ణుడు దూరంబుగానున్న యుద్ధ భూమిని జూచెను. అరణ్యస్థలమంతయు వాని ఛాయచేగప్పబడియె. నదిచూచి రాముడాశ్చర్యంబున యిదియేమి! ఈ మహాభూత మెందుండి వచ్చెనని అడుగ విభీషణుడు రామచంద్రా! అది భూతముగాదు. మా అన్నయగు కుంభకర్ణుడు. అసమానబలపరాక్రమము గల వాడు వీనికి బలము జన్మజాతంబై వచ్చెను. ఇతడారు నెలలు నిద్రలోనుండి ఒక్క రోజు మాత్రము జాగ్రదావస్థలో [illegible] ఆరోజున వీనిని జయింప హరి [illegible] గమున కాతని విషయము [illegible] 130

కుంభకర్ణుని గురించి విభీషణుడు రామునకు చెప్పుట

కుంభకర్ణుడు పుట్టుక తోడనే భీకరమైన శరీరమును, విపరీతమైన బలముతోడను జన్మించెను. వీని పరాక్రమమును, బలమును సహజాతములే గాని పరలబ్ధములు గావు.

కం.:- పుట్టిన దాదిగ జీవుల
బట్టియు మ్రింగుచుమనుండ బలరిపుడతనిన్
బట్టవధింపగవచ్చిన
దట్టుచు నాతని గజంబు దంతము విరచెను.॥ 131

కం.:- దానవుతలఁచువేగము
గానిలి పరువిడెను బ్రహ్మకడకునవుడే,
దానవుభయమును బాపుము
దానవ్యవిదాని శాపమువుడేవిచ్చెన్ ॥ 132

కం.:- దానవ వీరకమీదను
బూనిరియుపుడు నిద్రయుండె బుచ్చుముదినముల్
యూనిర్థిరరూపము
గానగలేరనగ్రవణల కంటము బ్రదకన్ ॥ 133

కం.:- అదివిని దానవనాథుడు
మదిలోసంకటమొంది మరిమరవేడెన్,
ఇదియేమి! తాతా! యా
విదురందున నీవి నటచవికుంతగునే 134

కం.:- అనవిని విధియిటులనియెన్
గనుగొమ్మిక నారునెలలు కాలముకొకటి
దినమున దెలివొంది పరిన్
దినునాహారమ్ము మరలదెలివిని దప్పున్ ॥ 135

కం.:- ఆరునెలల వారికని
కేరగ పెరచెదరు నీవి కొంతకునెవరున్
ఘోరబలమున్నునీవికి
దారగలేరక్షితరిని ప్రుడము నెపంతున్ ॥ 136

వచనము.:- అనిచెప్పిన విధాతమాటలు విని రావణుడు కుంభకర్ణుని
నగరికి దూరముగా కయ్యాగారమేర్పరచి శయనింపజేసెను.
ఆరునెలలు గడచిన తరువాతొక్కదినమున మేల్కొని యారునెలలకు
సరిపడు నాహారమును తిని అమేయబలసంపన్నుడగును. నిద్రాభంగమును
జయింపజాలడు. గాని అతడు నిద్ర జాగరదినముగాడు గాని ఏమెంత
అలసటతయ్యు ననుకూలకాలముగానందున నేడు మేమేల అయ్యెను?
వినుము. అని రాముకు వివరించెను. 137

కుంభకర్ణుని యుద్ధము

కుంభకర్ణుడు రావణుని సభాభవనము చేరి యున్నత సమున్నతరించిన, రావణుడాతనికి దశరథ నందనుల బల్మి తెలిపెను. ఆ నరవానరులల్పులనుకొంటిని, గాని వారుద్ధండులై, ప్రహస్తుని, జంబుమాలిని మొదలగువీరులంజంపిరి. గాన వారల సమయింపజాలిన వాడవు నీవేనని నిన్ను మేల్కొలిపితిమన, కుంభకర్ణుడును, నిక్కింతయాలోచించి నేనుముందుగనే నీకు చెప్పితి. పరదారా పహరణము పాపహేతువు గదా! దీని వలన నింతయ్యెను. అజేయమగు మనలంకకు నరవానరులరుదెంచి భీభత్సము చేసిరన వారెంతబలవంతులో గమనింపుము. రాజులకు ధర్మార్థ కామంబులర్హమైనవి. అందు ధర్మవిరుద్ధమైన అర్థకామంబుల బొందజూచుట అవివేకము. నీవ ధర్మమార్గంబున కామము బొందదలచితివి. ఇది నీకు సాధ్యంబుగాదు. లంకకు గలిగిన యీ ముప్పును గమనించి సీతాదేవిని శ్రీరామునకిచ్చి శరణు బొంది సుఖింపుమన రావణుడు కోపించి యింత వరకును వచ్చిన పిదప యుద్ధమునకు వెనుకతునా? నీవు యుద్ధము చేయజాలనేని బోయి పరుండుము నేనే యుద్ధమునకేగెదనని లేచిన కుంభకర్ణుడు-

క.:- నేనుండగనీకేలను
నేనేయుద్ధంబుసేతు నీవుండుమటన్.
మానవులనగానెంతటి
వానరులనగానదెంత వారలకెనకన్ ॥ 138

వచనము:- తమ్ముని మాటలకు రావణుడు సంతసించి వానికి గావలసిన కవచాదులనిచ్చి దీవించి పంపెను. సేనాసమేతుడై యుద్ధభూమిని ప్రవేశించి ప్రళయకాలరుద్రుని వలె నిల్చుగాన్పించు కుంభకర్ణుని యాకారంబునుజూచి వానరులెల్లరు భయకంపితులై రాముని వెనుకకు బరుగిడిరి. 39

తే.గీ.:- ఘోరకాయుండగు నట్టి కుంభకర్ణు
జూచి వానరులందరు శౌర్యముడిగి
యుద్ధభూమిని విడచి యెల్లవారు
భయమునే రాముసన్నిధికి బరుగులిడిరి ॥ 140

కం.:- వారల భయముందీర్పగ
ధీరుడు సౌమిత్రి యేగె తేజముతోడన్
జేరగ వచ్చెడి లక్ష్మణు
నా రాముని కరకు నవరె సందరునకలన్॥ 141

వచనము.:- అంత సుగ్రీవుడు కుంభకర్ణునిపై బండలతో మోదియు, తరువులచే నొప్పించియు, యుద్ధమొనర్ప కుంభకర్ణుడు వాని మూపు పైనిడు కొనిలంకాపురాభిముఖుడై జనుచుండెను. వానరులు భయాక్రాంతులై చేష్టుచుండ నా సుగ్రీవుడు కుంభకర్ణుని మూపుపైనుండి వాని కర్ణంబులను నాసికను గొరికివాని పట్టునుండి విడిపించుకొని యెగిరి పోయెను. అంత కుంభకర్ణుడు కర్ణనాసికంబులు గోరక బడి రక్తము గారుచుండ నొక్కింతవిచారించి 142

తే.గీ.:- కాని సమయంబు మాకిది గనుకనిట్లు
విధియె మమ్మిట్లు వంచించె నింతయయ్యె
నాడు సోదరుడే గాదు నన్ను గూడ
వికట రూపంబు జేసిరా యింత బలులు ॥ 143

కం.:- కానున్నదికాకుండక
నేనిట్లుంనావగలను విధివిధియా
జానకి దెచ్చిన ఫలమిది
యానాటి యింత గాయమెచ్చెర తరమా ॥ 144

వచనము.:- అని విశ్రమించి తిరిగి యుద్ధభూమిని జొచ్చె. అధర్మ వర్తులైన మన్ను తనకు చావు తప్పదు గాన ప్రాణములున్నంతవరకు ను జయాపేక్షతోనే పోరవలయు ను. ఈ విధముగా నా యన్న భూమి ఋణమును తీర్చుకొని నా యన్నకు సంతోషంబు గూర్చెదననిదృఢ నిశ్చయమొనర్చి, వారి సింహనాదంబు జేసి వానర సైన్యంబుపైబడెను.

వాని ధాటికి తాళజాలక వానరులు రాముని మరుగు జొచ్చిరి. అంత
దశరథ నందనుడు ప్రచండ క్రోధంబున వారి పారించి 145

కం.:- రారా! రాక్షస విలువిలు
జోరుమునా ముందు నిలచి జోరజోర కేలన్
వీరుడనని దెగబలసిన
క్రూరుడ నిన్నుపుడె యముని కొంపకు బుత్తున్ ॥ 146

కం.:- వాడి గల బాణతతులన్
జోడుగ గుప్పించి వాని సుశరీరంబున్
గాడించి నివ్వెరసిన
వాడి తనువు గూలె క్రింద వానరులణగన్ ॥ 147

కం.:- కనులను నిప్పులు గ్రక్కుచు
ననిలోన కుంభకర్ణు నణగించేయన్,
గనుగొని రక్కసులెల్లరు
దను జేంద్రుని వద్దకపుడె తరలిరి భీతిన్ ॥ 148

కం.:- అనుజుని మరణము వినియా
దనుజేశుడు నేలగూలి తల్లడమందెన్
వినరాని వింతలిదియ
గనవయ్యెను నేడు మనకు గాలముదప్పెన్ ॥ 149

కం.:- ఘనబలుడు కుంభకర్ణుం
డని లోగూలంగ దలచె నానుజునిచే
గనజాలరమరులేయా
దనుజుని నణచింపగలిగె దశరథసుతుడున్ ॥ 150

కం.:- ఏముందును విధివాయిత
ఏమముదప్పించి యొరుగు విలవెను నేడే
రాముడనే మాటంతయు
నేమగుకే చేయుమింక యేమనుచిత్తున్ ॥ 151

కం.:- అని యింతనీకి రావణు
గనియింతరు భీతిచెంది గ్రక్కునవచ్చెన్.

అని మేఘనాథుతోడన్

వినిపించిరి కుంభకర్ణు వృత్తాంతంబున్ ॥ 152

మేఘనాథుని యుద్ధము

వచనము:- కుంభకర్ణుని మరణమును, రావణుని నిర్వేదమును విని ఇంద్రజిత్తు కోపముతో- ఏమి! యీ నరవానరులయాగడము! మహాబలుని కుంభకర్ణుని గూర్చి మా తండ్రిగారికి చింత గలిగించిన వారలందఱ్ని జంపక విడువను. అని మహారౌద్రముతో యుద్ధసన్నద్ధుడై బయలు దేరి, తండ్రికి నమస్కరించిన కుమారుని జూచి, మహావీరులగు నీ సోదరులు నరాంతక, దేవాంతక, అతికాయ, మహాకాయులును, మహోదర, మహాపార్శ్వాదులును ఆ నరవానరులంచెనక జాలక యుద్ధమున గూలిరి. దైవము మనకు ప్రతికూలముగా నుండెను. కావున, యా నరమర్కటములతో శ్రీయుక్తుడవై- 153

కం.:- అనిన విని తనయుడు తండ్రికి

వినయము చూపించ మ్రొక్కి వెడలెదనిపుడే

యనుమానమేలనన్నిపు

దనుజులు సంగరము జేయ నందరు మెచ్చన్ ॥ 154

కం.:- కాలము గెలువగ రాదని

యేలా యూహింప గెలువ దిట్టైనను నా

కాలమున [illegible]

[illegible] ॥ 155

కం.:- నేడ [illegible]

[illegible]

[illegible]

[illegible] ॥ 156

వచనము.:- రావణుడును ఇంద్రజిత్తుని [illegible]

[illegible] 157

కం.:- [illegible] -

గ్రామమ్మా ధారమంత గైకొనినే
యేమరపాటున్ నొందక
వామనవ శిశరముల సఱచగ వలయున్ ॥ 158

వచనము.:- అని దీవించి పంపిన, మేఘనాథుడు చతురంగబలసమేతుడై, ధవళఛత్రచామరముల మెరయ భేరి మృదంగములు ఘనఘంటారావములు నింద, లంకా నగరము వెడలి సమరభూమిని ప్రవేశించి, సింహనాదంబుచేసి, ప్రచండక్రోధంబున 159

కం.:- మేఘములయందు దాగుచు
లాఘవమున అర్ఘమెత్తి లంఘించెను దా
వేఘాతియ యొక్కరుండుని
యేఘటియను పిడుగుని యొరుగగనీకన్ ॥ 159

కం.:- సురవైరి అర్ఘధాటికి
గిరులన్నియు బారవైచి గిసెట్టుచునా
దరుచరులు భీతి తోడన్
బరువెత్తిరి రామచంద్రు పదములదరికిన్ ॥ 160

కం.:- కనుగొని లక్ష్మణుడప్పుడు
దనుజునిపై శరములన్ని దగుదగునసగన్
ఎనువిధిని గుప్పించెను
ధనువును సంధించి ఎలమె ధైర్యముతోడన్ ॥ 161

కం.:- దనుజసుతు [illegible]
మనుజేమని తనయుడంత మహామాన్యతమా
ఘనమగు బ్రహ్మాస్త్రంబును
మనమున మంత్రించి [illegible] ॥ 162

తే.గీ.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 163

కం.:- [illegible]

శంకలేలయు రావణగురు గర్వము ప్రభుని
సంకటమెల్ల భరించుని
యింకవిధి బ్రతుక గల్గు వీరాజసుమన్ ॥ 164

తే.గీ.:- రాణి యేర్పుము బరువెక్కె రాజదరికి,
యెంతచెప్పిన వినవైతి నేమి సేతు
యిప్పుడీ శోకమెల్ల సహింతు నాధ
యని విలపించి యానాథ యువని గూలె ॥ 165

తే.గీ.:- కేరలిని జారి యేర్పుము గూలబడియె
నేమి సేయుదు నాకునింకేది దారి
యెంత సేసెను దైవమ్ము వింకమనకు
యేల బ్రతుకులు రాజ్యమదేల వింక ॥ 166

తే.గీ.:- నాకన్నైతిమి సంకమే నాకమయ్యె
యిప్పుడైనను జానకినిచ్చి వేగ
శరణుకొందుము రాముని చరణమందు
నాదు మాంగళ్యమైనను నాకు నిల్చు ॥ 167

వచనము.:- అని గోలు గోలున నేడ్చు మండోదరిని జూచి రావణుడు మూర్ఛనొందిన వాని వలె నొక్కింత తడవు నోటమాటరాక యున్ను పిదప మెద బట్ట చందంబున దుఃఖించి, దేవి! యింకమనకు మిగిలిన దేమి? ఈ ప్రాణములే గదా! సర్వము నాశనమైన పిదప జీవించనేల, ఈ ప్రాణములపైయాశతో సీతను శ్రీరామున కిచ్చి యాతని శరణు జొచ్చుటా! అంతయు విధివిలాసము, కానున్నది కాకమానదు. ప్రాణమున్నంతవరకును శత్రువు నెదిరించెదనేగాని, పగవాని శరణు బొందజాలను, ముల్లోకములు గడగడలాడించిన నేను, నేడు పరుల యాచించలేను. పరమేశ్వరుని మెప్పించి మహాస్త్రములు బొంది, అప్రతిహతుడనై యుంటిని నేను, నేటిసమరమునందే మహావీరులగు పుత్రులను సోదరులను ఘోరయుద్ధమున కోల్పోయి వచ్చె. ఈ [illegible] సీతయే కారణము. [illegible] [illegible] [illegible] కలిగి [illegible] [illegible]

యుద్ధమునందే పిరస్కృతమునకేగిర అంతయు కాని, పరులయావంతయును భూతవిస్మృతుడై, వంతమూర్ఛాయుడై కంఠమొంది నిప్పులు గురియు, దుఃఖము క్రోధముగా మారి, పెద్ద పెద్ద యుంగలతో, విరచితమైన అర్థముతో ప్రకాశయుక్తాలర్చుదుడై ఆకాశపథమున కేగినీతను పరిక తోని అద్భుత వారందరు భయకంపితులై గడగడ వణక సీతయు పెను గాలికి కదలి కొమ్మ తీగ వలె భీత లోచనయై భూమిపై బడి మూర్ఛిల్లె. నంత మహాదుఃఖవశుడై వాడు రావణునర్థగించె-168

కం:- తాత పులస్త్యుడు వీరా
అ తత వేదాంగ విదుత నైయుండి యటులే
నాతిని బంపియు క్షిప
భ్యాతిని విడనాడ వాడిగాదు మురారీ! 169

వచనము:- అదియుమగాక ఈమె దేవి దప్పియున్నది యుక్తి దానిని బంపదగదు రమ్మని దీసికొని పోయెను. రావణుడు మూల బలముల నాయత్తము గమ్మని తాను శస్త్ర పాణియై రథంబు నధిరోహించి యుద్ధభూమికేగి పుత్రశోకమున క్రోధావేశంబుల నున్మత్తుడై శత్రుల నెదుర్కొని మహాశరంబుల గుప్పించెను. 170

రావణుని అస్త్రంబున లక్ష్మణుడు మూర్ఛిల్లుట

మంత్రులగు ఉన్మత్తుడును, సుపార్శ్వుడును, విరూపాక్షుడును తమ రాజుతో శత్రువులపైబడి దునుమాడ దొడంగిరి. సుగ్రీవుడు ఉన్మత్త విరూపాక్షుల నెదుర్కొని వారలం జంపెను. అంగదుడు మహాపార్శ్వుని మడియించె. అది చూచి రావణుడు మహాక్రోధంబున నిప్పులు గ్రక్కుచు యెదురుగా నున్న విభీషణుని గాంచి పినతండ్రికొనే యా మానవ మర్కటాధముల కంతబలమ్ము వచ్చెనని రోషకషాయిత లోచనుండై మహాశక్తియను దివ్య అస్త్రంబు ప్రయోగించె. నదియు అగ్నిజ్వాలలు గురియుచును విభీషణునిపై బడు సమయంబున లక్ష్మణుడు చేరినవాడై అడ్డగించెను. గాని అంతలో నా మహాస్త్రము

లక్ష్మణుని యురమునందొకి సంత. లక్ష్మణుడు నేలగూలెను, వానరులా
హాకారంబులు గావించిరి. శ్రీరాముడు తమ్మునవస్థను గాంచి
యారావణునెదుర్కొని మహాస్త్రంబులగుప్పించెను. రాముని
అస్త్రధాటికి నిలువజాలక రథంబు మరలించుకొని రావణుడు
లంకాపురాభిముఖుడై పోయెను. రాముడు సౌమిత్రి బడియున్న
చోటునకేతెంచి తమ్ముని ఒడియందిడుకొని విలపింప దొడంగెను.

సీ:- తమ్ముడాననువీడి తరలిపోతివిగదా
యయోధ్యకేనెట్లు నరుగుదెంతు,
నీదుతల్లి సుమిత్ర, నీపత్ని యూర్మిళ
కేమనిచెప్పుదునేను. సీత
నయోధ్యవిడనాడి యడవిలో నాతోడ,
పతికష్టములునొంది తనుజ నీవు
నీవుపోయినచో నేనెట్లు బ్రతుకుదు, .
ఏసీత యారాజ్యమేలనాకు! 171

తే.గీ:-అత్యపాయంబులోనైనయున్ననిన్ను
వదలలేనని నాతోడ వచ్చినావు
యమునిచేతనుతమ్ముడా యిదిదక్కు
నిన్నువిడనాడనేనెట్లు నిలువగలను!! 172

వచనము:- అనుచు రాముడు శోకభారంబునోపజాలక, దుష్టశిక్షణ, శిష్టరక్షణ
చేసి దేవబ్రాహ్మణులకు శాంతిభద్రతలు చేకూర్చవలయునని నేను
నిశ్చయించితిని. గాని ఆ దేవతలుసహితము నాకు పగవారై నన్నునేక
కష్టంబుల పాలుచేయుచున్నారు. ధర్మబద్ధుండనగు నాకు పత్ని
వియోగమును, భ్రాతృశోకమును గలిగించి యూరక చూచుచున్నారు.
యాభయంకరములతో ముందుగా నింద్రాది దేవతలనుసంహరించి
తరువాత రావణుని జంపెదను. అందరును నాకును చేసి
నాతమ్మునితో నేను ప్రాణత్యాగము చేయుదునని దివ్యాం
[illegible] [illegible], విభీషణ, జాంబవంత, సుగ్రీవాదులు
[illegible] రామునకు [illegible]. [illegible] [illegible]

మూర్ఛితుడు [illegible]

నగు మీకు మరణించుటేల గలుగును? లక్ష్మణుడు మూర్ఛితుడైనాడు.

మూర్ఛిల్లియున్నాడు. అతనిని దివ్యౌషధములచే బ్రతికింపవచ్చును.

అని జాంబవంతుడు హనుమంతుని జూచి 173

తే.గీ:- అంజనీపుత్ర వినుము [illegible]
ద్రోణపర్వతమున్నది దూరమున
నందునున్నది దివ్యమౌ ఔషధంబు
దానిఁగొనితెచ్చి బ్రతికింపు దాశరథిని॥ 174

తే.గీ:- అచ్యుతుఁడయిన రాముని యత్నమందు
తెల్లవారకముందునే తెమ్ము నీవు
విఘ్న కార్యంబు సాధింపనెప్పుడును
అమిత బలశాలివేగాంజనేయ 175

కం:- తెల్లని యాకులు గలిగియు
వెల్లివిరిసియూనియుండు ఏరులంటెరుపై
పుల్లని పచ్చని పండ్లతో
చల్లని రాత్రులవె మెరయు సంజీవకరుణ్ 176

వచనము: రాత్రియందే దానిని సాధించవచ్చును. దానికి సంజీవకరణి, సావర్ణ్యకరణి, సంధానకరణి, విశల్యకరణియను నాల్గుభాగంబులుండును. దానిని దెచ్చిన లక్ష్మణుడు మనకు దక్కును. గావున నీవుత్వరిత గతిని జని సంజీవని సాధించి తేవలయును. రామచంద్రునకు దుఃఖోపశమనము గావింపవలయునని పలుక శ్రీరాముడు అంజనేయుని హస్తములందుకొని హనుమా! లక్ష్మణుని బ్రతికించి నాకు తోడుని ప్రసాదింపుము. ఇంతవరకును మేము నలువురమున్నవారము. నేటినుండి నీతో ఐదుగురమగుదుము. యోజనముల దూరమందు గల ద్రోణ పర్వతము దరిఁగ కార్యసాఫల్యముతో [illegible] నా [illegible] 177

కం:- [illegible]

మదిలోన సంతసించి మానవనాథున్
పదములకు మ్రొక్కి భక్తితో
గదలెను సంజీవి కొఱకు గదయాదివరిదన్ ॥ 178

కం:- జలనిధిని దాటి యెగురుచు
బలతేజము వెల్లివిరియ భక్తిదలిర్పన్
దలచుచు రాముని నామము
కలకల నాదంబులెలగ కపివరుడంతన్ ॥ 179

వచనము:- ఆంజనేయుడు సంజీవినిదెచ్చుటకై పోయిన సమాచారము వేగులవారి వలన వినిన రావణుడు మారీచపుత్రుడగు కాలనేమిని పిలచి సంజీవిదెచ్చుటకు పోయిన వాయుపుత్రుని కార్యమునకు విఘ్నము గావించుము, సూర్యోదయమగువరకును నిలిపిన జాలును. అటుపై సంజీవి దెచ్చినను లక్ష్మణుడు బ్రతుకజాలడు అని ఆదేశించిన కాలనేమియు రావణుని యెదురాడ జాలక రాజాజ్ఞ మేరకు మాయా తాపసియై ఆంజనేయుని మార్గమున ఆశ్రమము గల్పించి మహాతపస్వియై యనువదుల గనిపెట్టెను. ఆ వనమునగల మృగంబులన్ని పరస్పర వైరముచే సింహంబులును బులులును, హరిణశాబకములను, గోవులను మసలుచుండ ఆంజనేయుడా వనియందు గల ఫల పుష్పంబులును కమనీయజల పూరితమైన సరోవరంబును జూచి యొక్కింత దప్పి దీర్చుకొనగోరి యాతాయాతాపసికి నమస్కరించి, మహాత్మా! తమరుసెలవిసంగిన నిర్మల జలంబులచే నాకలిదప్పులందీర్చుకొందునన, కాలనేమియునావిని దీవించి తియ్యనిమాటలతో బలుకరించి ఆ వనఫలములందిని ఆ సరోవర జలముల గ్రోలుమన అతడట్లే సరోవరమున దిగి కాలుచేతులు కడిగికొని నీరంబుల ద్రావెను. నిగలింతయు రణరంగమున నలిగియుండి సయాతవిశా జలములన్నియు లోపలచేరినవి. ఇంతలో ఆసరోవరములోనున్న ఒక మొసలి హనుమంతుని పాదములట్లు లోని కీడ్వ సాగెను. అది చూచి హనుమంతుడు-అయ్యో! నేనంతకాలమువాదను.

తెల్లవారక మునుపె నందుని దేవలోకమునందు మూర్ఛమూర్ధముగను
దరసితివి గదా! దాహపేక్షనే స్వామికార్యము నాలస్యము
చేయుచుంటివే! యిప్పటి మొదలినుండి ఏడవదవలయునని చింతించి
కతవిధములా ప్రయత్నించినను దానివల్లను
ఎడబింపుకొనలేకపోయెను. 180

తే.గీ:- ఏమిచేయంగ వలెనిపుడెట్టుదిని
పట్టువిడిపింపగా దగు బలమదేది
అనుచుయోచించి హనుమంతుడయ్యె నెక్క
దివ్య రూపము ధరియించి తీర్పదాని ॥ 181

తే.గీ:- ఉదరమున జొచ్చి జిల్వము నుండ నపుడె
మకర రూపంబు విడనాడి మగువయయ్యె
చోద్యమందంగ నంతనా సుదతి బల్కె
నాదుశాపంబు మోకార్చినావు నీవు ॥ 182

తే.గీ:- వందనమ్ములు గొనుమయ్య వానరేంద్ర
పూర్వభవమందు నచ్చర పుటిక బుద్ధి
శాండిల్యుని శాపమున నైతి జలచరంబు
నేటికయ్యెను నిజరూపు నీదు దయను ॥ 183

వచనము:-నేను ధ్యానమాలినియను అచ్చరను ఒకనాడి సరోవరమున జలకమాడుచుండ శాండిల్య మహాముని నన్నుగనయుగోరెను. గాని రజస్వలనగు నేను మూడుదినములు గడచిన పిదప నీకోర్కె దీర్తునని బలికితి. నంత నాముని యుద్రేకుండాయెను. తరువాత దనుజనాథుడగు రావణుడు నన్నుగోరిన, విషయమంతయునెరిగించి నేను ముని దత్తనైతినని చెప్పినను వినక రజస్వలనగు నన్ను గనిని తన కోరిక దీర్చుకొనియెను. [illegible] నేను నర్భగర్భనై యుండ మృతునిగంటిని. రావణుడా మృతుని తన వెంట దీసుకొనిపోయి అతి కాయుడను పేరుపెట్టి పెంచుకొనెను. తరువాత శాండిల్యుడరుదెంచి విషయమంతయు గ్రహించి, నాకు దత్తమైన నీవు పరుని గూడితివి గాన నీకే భయంకర మకరమై యా సరోవరమున జలచ యుండుమని

చియుండెను. తరువాత రామ కార్యార్థమై వచ్చు వాయునందనుని వలన శాపవిమోచనమగునని బల్కిన ముని వచనములు విని యుందు నీరాకకొఱకెదురు చూచుచు నిచటనేయుంటిని. నీవలన నేటికి నా శాపము దీరె నాకు సెలవిమ్ము పోయెదనని, రావణుని పంపున కాలనేమి అను రక్కసుడు మాయాతాపసియై నీకార్యమున కాటంకము గలిగించెను. గాన నీవామాయాతాపసి మాటలు నమ్మక వంటనె పొమ్ము నీ కార్యము సఫలమగునని బల్కి దివంబున కేగెను. ధాన్యమాలిని పలుకులకాశ్చర్యమొంది వాయునందనుడు కాలనేమిపై క్రోధంబున వానివెంట కరిగి తన ముష్టి ఘాతముచే వానిని జంపి ద్రోణ పర్వతము వైపునకు పోయెను. 184

తే.గీ:- చేరి హనుమంతుడా ద్రోణ గిరిని జూచి
పర్వతమునంత శోధించె బాగుగాను
దృశ్యమగుచుండె వెలుగుచు దూరమునకు
నంతమంబున దరి జేర నంతరించు ॥ 185

వచనము:- జాంబవంతుడు తనకు చెప్పిన పోల్కిన వంతు దరికేగి ఆ మొక్కలు తీయ ప్రయత్నించెను. కాని నదృశ్యమగుచుండెనంత హనుమంతుడు విసిగి యా పర్వతమునే పెకలించుకొని పోవ సంకల్పించిన వాడై తన వాలమును పెంచి, ఆ పర్వతమును చుట్టి పెకలించుట జూచి అచ్చటనున్న గంధర్వులు హనుమంతు నెదిరించిరి. రామ కార్యార్థమై వచ్చిన వాయునందనుడు వారినావలకు అతిరథాతి బలుడగు వారును జైకొనిరి. అంతట వాయునందనుండా పర్వతమునెత్తి తన అరచేత నిడుకొని వెంటనె వేరొక చేత తన గదమునెత్తి ఆకాశ గమనంబున నందిగ్రామము మీదుగా పోవుచు [illegible] భరతుని జూచెను. భరతుడును [illegible] మహాభూతముగా తలచెను. [illegible] ఆకాశవాణి ఓ భరతా! వాని [illegible] [illegible]

అనుచు రాముడేల పల్కెను. అతిశయముగాక, ఈ రాత్రి తెల్లవారులోగా
లంకాపురి నుండి అంతదూరము వచ్చుట అసంభవము. ఈ ఆలోచన
లేని అనిలసుతుడు మంచి తోపున లంకాపురాధిపుల్లై
తోడెను. 186

కం:- ఒక చేత ద్రోణ పర్వత
మొకచేతను గదను బూని యొప్పెను జూడన్
వెకిలించి మందరాద్రిని
సకలంకుడైన విష్ణు వన భీకరుడై ॥ 187

కం:- రావణు పంపున కొందరు
రావణునను చరులు వచ్చి రాముని దూతన్
చే విధముల చిడించిరి
రావణు వంతమ్ము దీర్చ రాగల మనుచున్ ॥ 188

తే.గీ:- మాల్య వంతుండు వచ్చెను మదముతోడ
అంజనేయునితో బల్కి నిగ్రహించి
వారధేయుడు జలధిలో పర్వతమ్ము
గానితో విస్సు బలిసేను గాడుగాయ్యు ॥ 189

కం:- అని బల్కి వాయునందను
గనుగొని యుద్ధంబు నిలుప కపివరుడంతన్,
తెనువాలంబున వానిని
బనిచెను లంకాధి నాథు పట్టణమునకున్ ॥ 190

వచనము:- మాల్యవంతుని పీటమునకు హనుమంతుడు యుద్ధభూమిని
చేరగా — 191

కం:- వింటను వాయుజు డపుడే
మెండుగ దూరంపు తెలుగు కొండయు మందున్
... రాముడంతట
... ॥ 192

తే.గీ:- ...
...

వాని పరితప్త ముంచెదన్ వారియందు
సమయమున తీరంత మెత్తనయ్యెవనరమున ॥ 103

వచనము:- చింతకొనిత్తై మంచిపడుచున్న రాముని చూచి జాంబవంతుడు - రామచంద్రా! శాంతింపు మింకను మూడవ ఝాముమాత్రమే గడచెను. అది సూర్యోదయముగాదు. అనిల తనయుడు సంజీవి తెచ్చుచుండెను. ఆ దివ్యౌషధము కాంతియే యిది సందియము లేదు. లక్ష్మణునకు ప్రాణాపాయము గలుగదు. నామాట నమ్ముమని పలుకుచుండ అంజనేయుడా ద్రోణాద్రిని సువేలా పర్వతమున నిల్పెను. అది చూచి జాంబవంతుడును సుషేణుడును పరుగునపోయి ఆ ద్రోణాద్రిని చూచిరి. వారలతో వాయుసుతుడు 104

తే.గీ.:- ఇందు సంజీవి యిదియా యెరుగలేక
యద్రి పెరికితిని జూడు దృఢియందు
నెవటనున్నది సంజీవి యేర్పరంగ
రామతమ్ముని బ్రతికింప రండువేగ ॥ 105

వచనము:- వాయునందనుని మాటలకు ముదానందంబున సుషేణుడా పర్వతమంత శోధించి యందుండి సంజీవకరణియు, సావర్ణ్యకరణియు, సంధానకరణియు, విశల్యకరణియు వేరిదెచ్చి లక్ష్మణుని మేనపెట్టెను - విశల్యకరణి వలన అంబులవాడిన చేత గాయము గూడ గానరాక శరీరమెవ్వ్యయట్టి యుండెను. సావర్ణ్యకరణి వలన గాయముగు చేత శరీరంబున్నట్లు అసమానముగాను గానరాదయ్యెను. సంధానకరణి వలన శరీరము తునకాయలతో కాంతివంతమయ్యెను. సంజీవకరణి వలన ప్రాణవాయువులు సంచరించెను. నిదురనుండి లేచినట్లు తక్షణ లక్ష్మణుడు లేచికూర్చొనెను. రామచంద్రుండానందమున తమ్ముని కౌగిలించుకొనెను. వానరులందరును సంతసించిరి. హనుమంతుని ప్రశంసించిరి. సుషేణుని రాముని లక్ష్మణుడన్నను కౌగిలించుకొని రేపటి యుద్ధమున రావణుని సంహరించి శిరసెత్తెద నిశ్చయముగా అనుచు ధైర్యమును

[illegible] యుద్ధమునకై [illegible]
భువన [illegible] వారల [illegible] [illegible] [illegible]
ప్రభాతసమయమాసన్నమయ్యెను. 106

రావణుడు పాతాళహోమము చేయబూనుట

సీ.:- సంతతదివ్యుల నామిత్ర బ్రతుకుల
  నారయుచు సంతోష వార్ధులం,
వారలు వేవేగ వేతెంచి
  యెటువంటి కార్య మెరుగ చేయ.
కళవళ పడి రాజు [illegible]
  నవి లోనగెలువంగ నజాని తరమె
కాలంబు దప్పెను గాకున్న నీలంక
  నరవానరులచేత నాశమగునె ॥ 107
తే.గీ.:- యేమిచేయుదు నాకింక యెదిదారి
మేటి వీరులు నాసుతుల్ [illegible]
పాలబడి వారలివారు బడుగు[illegible]తి
సరబలమ్ములు సర్వము వ్యర్థమయ్యె ॥ 108
తే.గీ.:- అనుచు చింతించి గురువుల నడిగెనిట్లు
వారు ప్రాణంబు మానంబు నాకుముగుల
యేమిచేయుదు నియ్యెడ దోవ తెరవు
తెలియజేయుడి గురువర తెల్లముగను ॥ 109

వచనము:- [illegible] దాశరథుం గెలువగలను! [illegible] [illegible] రాక్షసుల కులగురువును సర్వశాస్త్రప్రవీణుండును, [illegible] శుక్రాచార్యుడు [illegible] [illegible]. [illegible] [illegible] మంత్రము. [illegible] [illegible] [illegible] - [illegible] [illegible] [illegible] మంత్రము [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] పాతాళహోమ [illegible] మంత్రము [illegible].

విఘ్నములను కల్పించును. ఎట్టి పరిస్థితి గల్గినను మనస్సులో రావణ
వధనే చేయవలయునయా! అనిహెచ్చరించెను. ఇటు రావణుడు చెంతనే
వ్యూహాదిక క్రియలు విరమించెను. పాతాళ హోమమునకొప్పుకొన్న
నికుంభిలాంతర్భాగమున ప్రవేశించెను. గంధపుష్పార్చితమైన వేదికయందు
అగ్ని ప్రతిష్ఠాది సర్వంబదగినవసతికలుగుటచేసెను. ఏకాంతమున
నిశ్చల మనస్కుడై పాతాళహోమము చేయుచు. శుక్రుని
గురూపదేశమంత్రరాజమును జపియించదొడంగె. రావణుడు
పాతాళహోమముచేయు వార్తను రామలక్ష్మణులకు విభీషణుడు
రామునికి తెలిపెను, రామచంద్రా! మాఅన్నయగు రావణుడు
విశేషయుద్ధము చేసి విసుగు జయింపజాలక శుక్రాచార్యుని సంపుత
మాయోపాయమున జయింప పాతాళహోమముచేయుచుండెను.
ఆహోమము నిర్విఘ్నముగానెరవేరినచో వానిని జయించుట
హరిహరాదులకైనను దుర్లభము. 200

కం:- కావున వేదవిధమున
రావణుయాగంబు చెరచి రావలెనిపుడే.
యీ వానరులం బంపిన
పావన కార్యంబు సఫలమగు మీకనిరెన్ ॥ 201

వచనము:- ఆ విభీషణుని మాటలువిన్నంతనే, అంగదుడు, హనుమ,
సుగ్రీవ, సుషేణాదులు పెక్కు వానర వీరులందరికొని
లంకానగరమునకొచ్చి 202

కం:- వానరులందరునపుడే
వికటతర రూప్యవిరుచు వీరులరోషన్
వారిచెను గంధర్వులు
నా శక్తులము పరుగులు గగనోదయన్ ॥ 203

కం:- ఎక్కడ చూసిన పెరా
[illegible]
[illegible]
[illegible] ॥ 204

వచనము:- వానరుల [illegible] [illegible] [illegible]

పరుగిడుచుండ రాక్షసస్త్రీలును ఒళ్ళెరుగక శిశువులను ఒళ్ళెరుగక
దుఃఖించుచు రావణుని భార్యలు దెబ్బమని హింసించుచు
అంతఃపురము ప్రవేశించిన - 205

సీ.:- ఆ విభీషణు పత్ని యాదావరుల గూడి
వేడుక్క జేసియాచెంతనున్న
మందిరాంతర్భాగ మర్మంబు దెలిపిన
పరుగులెత్తిరి రాజ పత్నిదలది
యుద్ధంబు జేయుచు చేకరిక్షుమ ఖాని
విశ్వల మనముల్ విలయుటరని
హోరామంబు జేసెడి హమ్మగి నంతయు
జూదు చేసిరి వారు పంతగించి 205

తే.గీ.:- ఎంత జేసిన సత్యం చేయుత్తున
కదవలేరైరి రావణు కఠిన దీక్ష
వెళ్ళిలకు సంగదుడేగి దెప్పె
పల్లమహాశివ రావణు పత్నిబళ్ళ || 206

వచనము:- మండోదరియు పుత్రశోకమునవోగులుచు, విగతోకబిడ్డ
ముడిచిన పుష్పంబులు నేలరాల, రామున్నవాశమొరింగివచ్చి,
దుఃఖభరంబున వెలుగురాక ప్రాణేశ్వరునుద్దేశించి - 207

సీ.:- మంత్రి సామంతులు మహావీరులందరు
భటువర్గమెల్లను భగ్నమయ్యె,
వీరాధివీరులు విహిత గుణాఢ్యులు
పుత్రులు మిత్రులు పౌత్రులెల్ల
అతికాయురక్షయు రామహాకాయుండు
మేటిబలుడు జూత మేఘనాథు
దంతరే యుద్ధాగ్ని కాహుతి జేసితి
వరిమోజానరయుంక నెప్పమేల 208

ఆ.వె.:-దనుజ నాథుండ ఓవముయుద్ధాన ఈ
నేలవయ్య ఆయువుకేలవయ్య,

ధర్మపథము నీవె తరుణి దివ్యసుధా
లంకేశ్వరమయ్యె కుశలీ ॥ 209

కం:- వెల్లువ దైవాంశయున
మెల్లని వాయుంద్ర వరమ మందినయుంటన్
వల్లని లంకాధిపుని
వల్లుబడిని విల్లునేడు వగవారలవే ॥ 210

కం:- వీరులవు లోకమునగం
ధీరులవును దివిజ ధైర్య శోధన ధారీ
ధీరుల వతి పత్కర్మ
పారంగైనట్టి నీవు వాయుస్తుతవే ॥ 211

కం:- పాలింపుము నీ హొనుము
దూలింపుము శత్రువులను దర్పమునన్
దేలింపుము వానరులను
పాలింపుము నన్ను యుగుల నంతము వరకూ ॥ 212

కం:- ఎలితినీ లోకమ్ముల
దెలితివింద్రాది సురల కొర్యమునన్
తెలుపవె యెంల యుద్ధం
శేలా రాముండు నింక శేలా ముందునే ॥ 213

తే:- తాలితనే ముందునకు సాగుము యుద్ధము చేయు మయ్యెదవ్
శ్రీరాము శత్రువర్గమును దూపులనాడు జాడి యుంటని
శ్రీతిత యుగ్ముహొత్రము నీకును నేను రాక్షసేంద్ర నీ
[illegible] 214

కం:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 215

కం:- [illegible]
[illegible]

రమ్యా! చేతను బట్టి
రమ్య వన వానరాళి విపుల బలవన్ ॥ 216

వచనము:- అని మండోదరి గెలుగెలునేడ్చుచు భయవిహ్వలయై భర్తను ప్రార్థించుచు పౌరుషము గలుగునట్లు నిష్ఠురముగ బల్కె. రావణుడు విగ్రహము వీడి పౌరుషగుండము వచ్చినంత లేచి వానరుల చేత చిక్కిన ప్రియపత్నిని జూచి ప్రళయకాలరుద్రుడై చంద్రహాసము చేబూని, అంగదుని ముష్టియు. అంజనేయుని యురమున దొరిదియు, సుషేణుని నెప్పురియు వీరవిహారము చేయ రావణుని ధాటికాగలేక మండోదరిని వదలి వానరవీరులు పారిపోయిరి. రాము వచ్చిన పని నెరవేర్చి హాహాకారములు చెరించితిమని యుత్సాహంబున రామునిదరికి పరుగులెత్తిరి.

రావణుడు ప్రియసతినక్కునచేర్చుకొని యూరార్చెను. అంతట మండోదరియు భర్తకార్యదీక్ష కొలుక్కొనైనది ఏలదే విధమునజైనను విజయము దుర్లభమని విశ్వయించి భర్తను జూచి - 217

సీ.:- ప్రాణనాధయిపుడు పంతంబు దేలను
నామనోహరవిను వాదుమునని
దైవాంశమునబుట్టి దశరథ రాముడు
ధర్మ రక్షణ సేయ ధరణియందు.
పరదారచెర్చుట కాపథుంబెంచక
ధర్మమార్గంబును దప్పినార
వారి విష్ణుండు సంహారకుండాతడు
సకలలోకములకు స్వామి యతడె ॥ 218

తే.గీ.:- జానకిబ్రైన రాముని గాత్రముసుచు
శరణు గోర్చిన మేలయ్యె శంకవీడ.
సీత నర్పించి వేగమె [illegible]
మార్గ రక్షణవదలకు [illegible] ॥ 219

క:- [illegible]
[illegible]

ఘోరరుని గొప్పతెప్పుము
గావుమునిక నైన లంక గావుమునమ్మున్ ॥ 220

వచనము:- అని బల్కు మందోదరిని జూచి రావణుడు - 221

కం:- చచ్చిరి బందుగులెల్లరు
జచ్చిరి వీరులును మంత్రి సామంతాదుల్,
జచ్చిరి సుతులందరునిక
జచ్చెద నింకేల లేక చంపెద రామున్ ॥ 222

తే.గీ.:- అంతియుగాని రాముని యరుగులందు
శరణు వొందంగ జాలను సతియునినుము
సమర సుందునగెలుమో చావొగాని
నాదు పంతమ్ము విడలేను నాతి వినుము 223

తే.గీ.:- సమరమందున నాచావు జరిగెనేని
సీత జంపించ వలెనేగ వేడి నీవు
రాముపైపగ దీర్చుమా రాణి వగుచు
వేరుమాపలనను గూర చితిని బేర్చి 224

కం:- అని రోషంబున రావణు
డవిలోసంతోరవిభ్రయంబున నపుడే
తన పతి మందోదరితో
జవియెను దమయంతిపురము సాహసయుతుడై 225

రామరావణ యుద్ధము

కం:- అర్యాత్రి సంత విరతి
దూరుండై పతియు దాను [illegible]
భారముగను వేగింతురు
దూరమ్ము [illegible] ॥ 226

కం:- [illegible]
[illegible]

కాలాంతకరుద్రుడనై
కాలము సేయకయె జంపి జెప్పెద నాజన్ ॥ 227

వచనము:- రావణుడు సైన్యంబాయత్తము సేసికొని, రథారూఢుడైన
సురవీరులు పరివేష్టింప 228

సీ.:- వజ్ర పుష్పాంబులు బాగుగా ధరియించి
చంద్రహాసంబును జక్కబట్టి
వజ్రహారంబులు వైఢూర్య కాంతులు
దిక్కులనంతట దీప్తి నొంద
ఇరువది బాహువుల్ ఇంపొంద భుజకీర్తు
లందముల్ జిందగా నవవియదర
రథముపైనున్నయా రావణుతేజమ్ము
దశదిశల్ మెండుగా దళుకులీన 229

ఆ.వె.:- కండ్లనుండి యగ్ని కణములు రాలంగ
ప్రళయకాలరుద్రు పగదిదేవ
చండభాసురనగ మండించి దిక్కుల
రావణుండు వచ్చె రణము సేయ ॥ 230

సీ.:- భేరి మృదంగముల్ భోరున మ్రోయంగ
రథ గజ తురగాది రాజువంత
భీకర ధ్వనులతో భీభత్సమొనరించి
పిడుగులే యురుమున్ను భీతిగొల్ప
పంచభూతంబుల ప్రళయార్భటులనంగ
దావాగ్నులను వచ్చు ధరణివెలుంగ
రక్కసి వీరులు రథసంఘ తోడుత
నింగిని నేలను నిండియుండ 231

ఆ.వె.:- నానా వృష్టి గురిసె [illegible]
గర్జ్యపిలవడ్డ గగనమునగ
ధరణియందుండిన కలకలములు సేల
రక్తమందమును సేసె రంగుటిప్పు 232

ఉ:- ధారుణి క్రుంగ జేయుచును దానవనాథుని వారణమ్ములన్
దారిధరించగా కనుల దాక అహర్నిశలంబురాలగా
వీరులగుండియల్ బగుల వేగమె వారల ద్రుంచి క్రుమ్మి
వారము చేసి వత్తునని యంబుజనేత్రుని డెబ్బ విల్లునన్ ॥ 233
ఉ:- కోరిక వంక్తికంధరుని రాకనురంతుననంటుమెన్నియా
ఘోరశరంబులంబరమి గ్రోధమునంతయుగ్రమ్ము మహా
ధీరగభీరుడై తనదు తేజము చూపుచు పెంతయోగమున్
వీరులగుండియల్ గదల వేసెను బాణపరంపరల్ వడిన్ 234
కం:- రావణుధాటికి నిలువగ
నేవిరుసన్నైన దరమె యీయిలలోనన్
శ్రీ వరలక్ష్మీనాథుం
డా వానరుల నగిలెంత అసురేంద్రునకున్ ॥ 235
కం:- అసురేంద్రుని బాణంబులు
గ్రసియించెన్ తెరగెనవని గవిసైన్యంబున్
వసివాడి వానరులు
బసచెడి పరువెత్తె రామువల్లభు శరణున్ ॥ 236
కం:- దనుజేంద్రుని బలసంపద
మనుజేంద్రునిగూడ కొంత భ్రమరపించెన్.
వినువీధిని సురలందరు
గనుగొని విభ్రాంతిలోన గలవరమందన్ ॥ 237
కం:- సురలెల్లరు దిగుల్గ
తరుచరులా సమరభూమి తలగితనంగా
నరనాథు తనయులందరు
సల్లైరిని గెలుచుటెట్లు శోధించిరొకో ॥ 238
వచనము:- రావణుడు [illegible] యుద్ధము చేయుచుండ
[illegible] చేయుచుండగా
[illegible] నిలువ నెంత
[illegible] 239

తే.గీ.:- శ్రీమహావిష్ణు వీర్యాంశ జనితుడౌ
పంక్తికంఠుడయినయతని సంహరించు
జయము సిద్ధించు విధమేమి సంశయంబు
భాను నర్చించి చేయుమా ధర్మనిష్ఠ ॥ 240

వచనము:- ఆ పల్కుల విని యగస్త్య మహాముని ఉపదేశించిన "ఆదిత్య హృదయం" అను సూర్యమంత్రము స్మరించిన జయప్రదంబును శ్రేయోదాయకమగు ఆ మంత్రరాజమును పఠించి సవితృని స్తుతియించెను. ఆ మంత్రశక్తి వలన నూతనోత్సాహము పొంది ధనుర్బాణములు బట్టి శ్రీరాముడు ముందునకురికెను. విశ్వామిత్ర దత్తములగు మహాస్త్రంబులు రావణుపై బరపి అతని బాహువులు ఖండించెను. 241

కం:- శ్రీరాముడు రోషంబున
నారాచములైన శరపరంపరలు పెక్కుల్
నారాయణ మంత్రంబున
ధీరత బరియించి,తలలుతెగిపడ బరపెన్ ॥ 242

తే.గీ.: రత్నభూషణ హారముల్ రంగులీన
మకుట మండితమైనయా మణులు చెదర,
బాహువులతోడ శిరములు బడియె క్రింద
చూచుచుండగనంతలో చోద్యముగను, 243

తే.గీ.:- శిరములంగూడి బాహువుల్ చిత్రముగను
మరల మొలకెత్తె నదియొక మహిమ యొక్క,
అగ్ని హోత్రములంగూడి శరములన్ని
మణులభూషలు బంది సమస్తకేల ॥ 244

కం:- వేసిన శరములు జరుగా
[illegible]
[illegible]
[illegible] ॥ 245

కం:- [illegible]

గరమతిముఖ బరువునేల గొబ్బున్ జారెన్
తిరముగ మొలచెడి కరములు
శిరములుగను గగనమంత క్షతంబయ్యెన్ ॥ 246

రావణసంహారము

వచనము:- శ్రీరాముడు తన వద్దగల మహాస్త్రంబులం బ్రయోగించి రావణుని శిరములను కరములను ఖండించినను వెంటనే మొలచుచు రణరంగమంతయు రక్తమయమై అందు పొరలుచున్న రత్నకిరీటమండితములైన శిరములును హస్తకంకణ కేయూరమణిమండితములైన కరంబులును నిండియుండ యుద్ధభూమి రత్నమణికాంతులతో నిండిన కిరీటములతో కూడిన శిరములును, హస్తకంకణకేయూరములతో వెలుగొందు బాహువులును ఎఱ్ఱకాగడలవలె ప్రకాశించుచు క్రోధాగ్ని గక్కుచున్న నేత్రములతో దేదీప్యమానముగా ప్రకాశించు రావణుని జూడ ఆప్రదేశమంతయు రామునకు రావణమయముగనే గన్పట్టె. రాముడాశ్చర్యమగ్నుడై నిలువ విభీషణుడు రాముని వద్దకు చేరి చెప్పెనిగా, రామా! రావణుని నాభిదేశమున నమృతభాండముగలదు. అందువలననే వానికి మరల శిరకరంబులుదయించుచుండె. గాన నీవాగ్నేయ బాణమును బ్రయోగింపుమనెను. రాముడాగ్నేయ బాణమున రావణుని నాభిని గల నమృతభాండము నింకించె. బ్రహ్మాస్త్రంబును బ్రయోగించి దశకంఠుని శిరములగూల్చెను. అంత భూనభోంతరాళములు బగుల ప్రళయకాలపు [illegible]. ఫెళఫెళారావములతో భూమదద్దరిల్ల మహాపర్వతమే విరిగిపడెనోయన ముక్కలు రాలగా దశకంఠుని శిరము [illegible] నేలకూలెను. పంకజాక్షుడైన శ్రీరాముని [illegible] [illegible] [illegible]. [illegible].

దేవతలు సంతోషించి జయఘోషలు బ్రహ్మాండభేదకముగ చేసిరి
జయఘోషలు చేసిరి. పక్షుల సంఘములు రెక్కలు పుష్పములతో
శ్రీరాముని శరీరమును గప్పి దేవతలు గురియించిన సుమములు
వీచె ప్రకాశించెను. మేరుపర్వతమువలె ఒకటయున్న దనుజేంద్రుని
ప్రాణోత్క్రమణ అతనిని వీడి పోయెను. శ్రీరాముడు విశ్వస్థుడై.
నిర్విషయమునై స్వాధారితస్వారయుక్తుడై విలువలికెను. లక్ష్మణు
సమందానందమున రాముని గౌగిలించుకొనెను. రాముడు భ్రా
మునిన్వుడై లక్ష్మణునితోగూడి యాగ్యలయు వీడి పోయెను. 247

కం:- ముత్యాలు రాలెను ధరణిన్
ముత్యంబైపక్షి రవము ముత్యాలంటెన్
పక్షులు పతిగూర్చుచులు
దిక్కులదర దైత్యులార్చె దివిజతోరణ్ || 248

కం:- లంకానగరంబంతయు
శంకరలయమ గొల్లుమనిడు శాంతంకగునా
సంకటములు గనజాలక
పంకజమిత్రుండు మునిగె పరమునదిశలో || 249

కం: మురహరి యేర్పుచునా
దుడిమగుండైనయట్టి దనుజేసుగనెన్
దండధరువిలెరవించున
భండరు రావణునకిట్టు కాలముమూరెన్ || 250

కం:- శంకరభక్తుడువిజయ
యుంకయుడై మహావిజయుం సతమించు తుదన్,
శంకరసేలను గూర్చు
పంకజనేత్రుండు రాముడామునేతన్ || 251

వచనము:- రత్నకంకణకేయూరమకుటకుండల విరాజమానుడును,
పీతాంబరధారియు, అక్షయతూణీరము ధనుర్బాణంబులను
ధరించినవాడును, దేవేంద్రాదిసురసేవితుడును మహాబలపర్వ
[illegible]

[illegible] - 252

సీ:- [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] 253

తే.గీ.:- [illegible]

[illegible]

[illegible]

[illegible] ॥ 254

సీ.:- [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] 255

తే.గీ.:- [illegible]

[illegible]

[illegible]

[illegible] ॥ 256

[illegible]:- [illegible]

[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 257

తే.గీ.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 258

వచనము:- [illegible]
[illegible] 259

ఆ.వె.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 260

ఆ.వె.:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 261

వచనము:- [illegible]
[illegible]
[illegible] 262

కం:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 263

కం:- [illegible]
[illegible]

నాకాధిపతుల గెలిచిన
ఏ కాలయముడెటు వంక జేరితివి ॥ 264

కం:- వరబలసంపన్నుడవై
ధరయందున భోగములను దరుణులతోడన్
గరముగ గొంటియు మృత్యువు
వెరపెరుగని నిను వచ్చె విధి ప్రేరితయై ॥ 265

వచనము:- అట్లు దుఃఖించుచున్న విభీషణుని జేరవెళ్లి రాముడు - దనుజేంద్రా! నీవిట్లు దుఃఖింపదగునా "జాతస్య మరణంధ్రువమ్" అన్న నార్యోక్తి వినలేదా! దేహయుతమానవునకైన నేదయొక దినమున మృత్యువు సంభవించును. దానికి ఏడ్పుగాని, వేడుగాని కారణము గాదు. రావణుడు సామాన్యుడుగాడు. పరమేశ్వర భక్తుడు. తనతపో బలమున పరమేశ్వరునే మెప్పించి అమేయ వరంబులను గొంచి ఇంద్రాదిదేవతలనే శాసించిన ధీశాలి. భూలోకమందలి భూరిభోగ్యములన్నియును అనుభవించె. విధివశంబున నేడు దివ్యదేహంబున నీతడు వీరమరణము గొందెను. గాన పుత్రహీనుడగు నీతనికి నీవు పుత్రసమానుండవుగావున విధి విధానంబుగా అగ్ని సంస్కారము గావింపుము. ఆస్త్రీల నంతఃపురమునకు బంపుమన విభీషణుడు తన మంత్రులగు రాక్షస వీరుల సహాయమున రావణున కగ్ని సంస్కారము గావించెనుత్తర క్రియలాచరించెను. పతి ధర్మంబున మండోదరి పతితోడనే దేహంబును కరిగెను. 266

సీత అగ్ని ప్రవేశము

రాముని యానతిని లక్ష్మణుడు లంకానగరమున కరిగి విభీషణుని లంకారాజ్యమున కభిషేకము గావించె. యుద్ధమున జావగా మిగిలిన రక్కసులు ప్రజలును వదలి రాముని భక్తులై విభీషణుని వశంబును గొలుచుచుండిరి. శ్రీరాముని సెలవంత విభీషణుడు సీతాదేవికి మంగళ స్నానములు చేయించి

సప్తాభరణములనిచ్చి తోడుకొని రమ్మని దనుజకాంతలం బంపిన.
వారును శ్రీరాముని విజయమును, రావణుని వధనమును సీతకు
ఎరిగించి రాముని వద్దకు వేంచేయుమన సీతయు సుస్నాతయై
నూతనాంబరములు ధరియించి, ఆభరణములు దాల్చి శిరోంబరయై
ఒక శిబికయందుపవేశించి. తన పతిని జూడబోవు చున్నందున
ఆనందభాష్పంబులు జాలువార వచ్చి శ్రీరామునకు నమస్కరించెను.
రాముడును పెడమొగమై సీతనుద్దేశించి -

తే.గీ.:- పాప కర్ముడు రావణుపాలబడిన
నేడు నిను చెరవిడిపింప జేసినాను
సతిని గాపాడ ధర్మంబు పతికి గాన
నాదు కర్తవ్యమని యెంచి నాతి వినుము ॥ 267

తే.గీ.:- పరుల గృహమునవున్నట్టి వనితవీవు
నిన్ను జేపట్టజాలను నేను వినుము.
నీకు నాయంక మికలేదు నేటినుండి
నీకు నచ్చిన చోటికి నీవు పొమ్ము ॥ 268

వచనము:- కర్ణకఠోరంబులగు రాముని మాటలు విని సీత గుండె బగుల
వేయుచు - 269

సీ.:- వసుధలో జన్మించి పరమపవిత్రనైతిని
జనకుని తనయనై జానకియన
ధరణిలో వెలుగొందు దశరథునకునే
పెద్దకోడలనైతి ముద్దుగాను
శ్రీరామచంద్రుని చేపట్టియయోధ్య
పురమందు ముచ్చటల్ గొంటినాను
[illegible]
జగదేక [illegible] జనులు దొగడ ॥ 270

తే.గీ.:- [illegible]
[illegible]
[illegible]

భర్త చేతఁ గుందిన వనితయేను ॥ 271

సీ.:- ప్రాణనాథుఁడయిన పతికి దూరంబైన
బ్రతుకెల్ల నాకింక భగ్నమయ్యె
పాపకర్ముని పాలబడియుంటి విన్నాళ్ళు
దూరంబునైతి నే చెఱలో
నైతిక మనుష్యులెవరు కనరింక
నమ్మరు ముందెవరు నాదు బ్రతుకు
మెచ్చరు నానాధు మెచ్చరు వారును
శ్రీరాముడెప్పుడు చేరుకొనడు ॥ 272

ఆ.వె.:- అనుచు విన్నవించి వలయుచునుండగా
వచ్చి చెప్పె రాము నాయకునకు
రాముడొగి దెంచు రమణివిన్ గనరావు
సతిలోనెన్ను యమునియనుము ॥ 273

వచనము:- అని సీత రోదనమాయెత రోదనచ్చె. నామదేవాగ్నియు
కర్మంబులా శ్రీరాముని చింతదవ్వున్నమెరుంగ ఈ పంచభూతంబులే
సాక్షి. పరిశుద్ధనగు నన్ను పరమేశ్వరుడే రక్షించు. నాయెడ దోషము
గలిగిన నన్ను భస్మంబు చేయును. యిన్ని మాటలేల 274

తే.గీ.:- నమ్మియుంటిని విన్నాళ్ళ నాదుగాంచ
పతికి పనిలేని పతితోఁ బ్రతుకులేల
చితిని వెలిగింపు లక్ష్మణా! చింతయేల
సందడించుచు చేసెదనగ్నిపరీక్ష ॥ 275

వచనము:- అని సీత దుఃఖ విన్యయమ్ము బలికిన లక్ష్మణుడన్న మొగంబు
గాంచి యాతని అభీష్టమెరింగి నాయెడ సహాయంబున అగ్నిని
బలికిన అగ్నియంచు నిర్మలమగు చిత్తంబున సీత తనతో బ్రవేశించి
తన్మయత్వ పరిప్రదక్షిణంబు నాచరించినదై నమస్కరించుచుండె అగ్ని
ఆహ్వానించెను. సీత మనోహరంబగు శ్రీరాముని
ప్రదక్షిణ మొనరించి, అగ్ని ప్రవేశము గావించి 276
సీతాదేవియగ్నియందుకే

[illegible]
[illegible]
[illegible] ॥ 277

కం:- [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 278

వచనము:- అని సీత అగ్నియందు ప్రవేశించెను. సీత తాకగనే అగ్ని శిఖలు ప్రజ్వరిల్లి అణిగిపోయెను. హాహాకారములతో భూమి దద్దరిల్లెను. పరమసాధ్వియు, అయోనిజయునగు సీతను తలంచిన రామునపై క్రోధము, [illegible] యని లక్ష్మణుడు, సీతయేమగునేమోయని భయమును, మున్ముందుగా అశ్రువులు కన్నులు మూసికొని రోదించెను. వానరులందరు హాహాకారములు గావించిరి. విభీషణ, అంగద, సుగ్రీవ, హనుమ [illegible] భయోద్విగ్నులైరి. దేవదుందుభులు మ్రోగె. [illegible] [illegible]కరధ్వనులతో మిన్నుముట్టిన అగ్ని అందరు చూచుచుండ చల్లబడి అందుండి సీతాదేవితోగూడ నొక దివ్యపురుషుడేతెంచి శ్రీరామునకు సమర్పించె - 279

కం:- శుద్ధవై జగములనెల్లను
శుచిగా నొనరించి నేను శోభిల జేతున్,
శుచియైన సీత నిను
[illegible] 280

తే.గీ.:- అగ్నిదేవుడు సీత [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 281

తే.గీ.:- [illegible]
[illegible]

కన్ను లైనను నగ్నిని గండలేదు
చిర ధ్యానను నలుగదు సీత సాధ్వి ॥ 282

వచనము:- అని స్తుతియింపుచుండ హర, విరించి, దేవేంద్రాదులా కసమునుండి శ్రీరామునుద్దేశించి - రామా! దశరథనందనా! కౌసల్యా తనయా! వైకుంఠవాసా! నారాయణా యింకను జాగు చేసెదవేల, లోకకల్యాణమునకే ఈ భూలోకమున నవతరించినపురుషోత్తమా! సందేహింపక సీతను పరిగ్రహింపుము. 283

కం:- సురనదికంటె పవిత్రము
తరుణీ మణి సీత యింక దరయుగనేలా!
నరుఁడ వగుట దెలియవు శ్రీ
వరలక్ష్మియె సీత నీవు వరదుఁడ వయ్యా! 284

వచనము:-అనివిన్న, రాముడు తలయెత్తి వారలకు నమస్కరించి 285

కం:- ఎరుగుదు సీతాశీల
మ్మెరుగుదు నీకలంక యామెయెప్పటనున్నన్
యెరుగరు లోకులటంచే
వెరుగంజేసితిని గాని యెరుగని సీతన్ ॥ 286

వచనము:- అని విన్న రాముని పల్కుల కందరను అమందానందమునొందిరి. సీతయు నానందభాష్పంబులు జాలువార రాముని పాదములకు ప్రణమిల్లెను. రాముడు సీతను లేవనెత్తి మన్నించెను. సీతారాములను జూచి అందరును సంతోషించిరి. పితృలోకమునుండి దశరథుడానందంబున సీతారాములను దీవించెను. లోకకంటకుడగు రావణుని సంహరించిన శ్రీరాముని కొనియాడుచు దేవేంద్రుడు - రామచంద్రా! నీవు సాధించిన యీ యుపకారమునకు సంతసించితిమి. యేదేని వరమును గైకొనుమన రాముడు నానిమిత్తమై యీ వానరవీరులందరును ప్రాణించి నాకు సహకరించిరి. కొందరో వానరులు రాక్షసులచే హతులైరి, గాన వారలకు పునర్జీవనము గలిగింప వలెనని కోరెను. దేవేంద్రుడట్లే చేసి దివిలోకమునకేగెను. మృతవానరులందరును నిదురలేచినట్లుగా లేచి హర్షాతిరేకంబున

శ్రీరాముని స్తుతియించిరి. విభీషణుడు అంతఃపురమునుండి అనేక భూషణవస్త్రములను వజ్రాభరణములను సీతారాములకర్పించెను. గాని రాముడవి స్వీకరించక మానవునాన దీక్ష పూర్తియగు వరకును మాకివి నిషేధంబని విభీషణుడవి అన్నియు వానరులకు కానుకగానిచ్చి తన కృతజ్ఞతలు తెలుపుకొనెను. శ్రీరాముడు విభీషణునితో 287

తే.గీ.:- అనుగు మిత్రులరైనారు వనచరవర్య
సత్ప్రీతిని వారికార్యంబు సఫలమొంద
యింక నీవింట కేగి నీయింతి తోడ
రాజ్య సౌఖ్యంబులందుమా, రాక్షసేంద్ర! 288

వచనము:- అని వానరులనుద్దేశించి - 289

తే.గీ.:- అంతవరకును నాకొఱకిచ్చినారు
సతుల విడనాడి మీ ప్రియ సుతుల విడి
కష్టములకోర్చి రికపోయి గనుడు సుఖము
వానరోత్తములార మీ వాసములకు 290

వచనము:- మీ అందరకును నా కృతజ్ఞతలు. నేను అయోధ్య కేగెదనని అని. విభీషణ, సుగ్రీవ, జాంబవంత, హనుమ, అంగదాదులు శ్రీరామునికి నమస్కరించి దేవా! మేమును మీతోడ నయోధ్య కేతెంచి భవదీయపురంబును, భరతశత్రుఘ్నాది బంధు జనులను దిలకించి తమపట్టాభిషేకము కన్నులార గాంచెదము. గాన మాకొరక మన్నించి మీతోడ దీసుకొని పోవలెనన రాముడు సమ్మతించెను. విభీషణుడు రావణుని కౌబేరపుష్పకంబును దెచ్చి, రామచంద్రా! మీరెల్లరును అందు విచ్చేయుడు. ఆకాశగమనంబున నది క్షణములో మిమ్మయోధ్యకు దీసికొని పోగలదు. ఎందరధిరోహించినను ఇందుఇంకొక్క స్థలముచొప్పున మిగులుచునేయుండును. అది దీని విశేషముగాన దయచేయుడని ముందుంచి జూపెను.

మణిమయసాలభంజికలు గల్గిన మందపస్తంభములును, అందు కనకములును, శ్వేత వైడూర్యగోమేధిక రత్నములు పొదగబడిన, చంద్రకాంతశిలావేదికలను, ముత్యము రత్నములను గల్గి, ఆ

వేదికలయందు మెత్తని పట్టుతో వేయబడిన ఆస్తరణములును, ఉపరభాగంబున ముత్యములు, పవడములు జాలు వారు తోరణంబులును గల్గి, విశ్వకర్మ నిర్మాణచాతుర్యమునకు మచ్చుతునకవలె, ధగధగాయమానమై వెలుగొందుచున్న అపుష్పకవిమానమును జూచి రాముడాశ్చర్యచకితుడయ్యెను. అంత సీతా లక్ష్మణులతో పుష్పకమధిరోహించెను. సుగ్రీవ హనుమ, దంగద జాంబవంతాది వానరవీరులందరును ఆనందోత్సాహంబున దానినెక్కిరి. విభీషణుడు కొంతమంది మిత్రులతో నావిమానము నందెక్కిన తోడనే నాదివ్యవిమానము రివ్వున నాకసమునకెగిరి పోవుచుండ వానరులందరు ఆనందమున శ్రీరాముని స్తుతించుచుండిరి. రాముడును సీతకాభూభాగమును యుద్ధభూమిని జూపుచు -

సీ.:- ఇంద్రాది దేవతలెల్లర నేడించి
యష్టదిక్పతులనే యణగ జేసి
ధనదుని నెదిరించి దగునని యాతని
ఘనపుష్పకంబును గల్గి దెచ్చి,
మహిలోన మకుటాయ మానమై వెలుగొందు
లంకాపురంబును లంకలేక
అరివీరుడై యేలె నభవుని కృపచేత
పామాన్యుడే జూడపాధ్వి యితడు 202

తే.గీ.:- బ్రహ్మదేవుని మెప్పించి బడసినట్టి
వరసముచ్చయ శక్తియువ్వొంగవరలె
అవార బలశాలి యైయీ యమరవరుడు.
విధివశంబున గూలెను వింతగాను ॥ 203

కం:- అచ్చుత బలిమెను లక్ష్మణు
చిచ్చుల సంజీవి దెచ్చి యిచ్చెను సముపుల్
మెచ్చిరి వానరులందరు
పిచ్చుకులాండంగ బ్రతికె హనుమంతునివే ॥ 204

ఆ.వె.:- [illegible] [illegible] వచ్చె నైరిచి [illegible]

కల్పనాము దీని దిక్షముగను
పర్వతంబులన్ని బల్లి తెచ్చినయట్టి
వారువీరె మమ్ము వానరములు 205

శ్రీరాముడు సేతువుదరిని రామలింగని స్థాపించుట

వచనము:- అని శ్రీరాముడు సీత కయ్యా విశేషంబులుదెలుపుచు సముద్రమును దాటుచుండ నట నొకభూతంబోయను నటుల జీమూతసంఘమై. విమాన మార్గంబున కర్ణమై శ్రీరాముని కన్నులకంధకారబంధురమై దేవ రాముడు విస్మయాంతరంగుడై. యిదియేమి! దారియంతయు నంధకారమయ్యె.! లక్ష్మణా! జూచితే! మున్నిది మనకగు పదెనా! యన లక్ష్మణుడన్నా! తెరవుబాగుగ గన్పట్టు చున్నదే. అంధకారమేమి! ఇది దివసమేగదా! యన రాముడు మరింత ఆశ్చర్యమునొంది తన నేత్రంబులు దుడుచుకొని జూచిన తనముందు భయంకరాకారము ఛాయా మాత్రముగా గోచరించెను. ఆఛాయతన నర్థగించునటులుండ రాముడు తలపైకెత్తి ఆకసముదెస జూచెను. అంత ఆశరీర వాణి బల్కులు వినసయ్యె - 206

కం:- భూసుతకొఱకును నీవా
భూసురు బంపితివి గాన బొందెను. నిన్నా
భూసుర హత్యాపాపము
గాసించుచు వెంట బడియె గావున నిపుడే 207

కం:- ఆపాపము దొలగంగా
నీ పావని భూమియందు నీశ్వరలింగం
బేపుగ నెలకొల్పిన నీ
కావరమేశ్వరుడొయిచ్చు సన్నిశుభంబుల్ !! 208

కం:- సాగరతటమున నిచ్చట
నాగారివాహనుడైన నభవుని పూజల్
వేగమె జేసి అయోధ్యకు

వేగము దేవుల దెలిగి యొర్పడు సుఖముల్ ॥ 299

వచనము:- అది విని రాముడా సాగరతటమున సమారాధింప దిగెను.
యుద్ధము జరిపి అచ్చట పరమేశ్వరునిల్లు ప్రతిష్ఠింప వలయునే
యని హనుమంతునితో 300

కం:- ఈ తీరంబున నీశ్వరు
నే తీరున నిలుపవలెన యోచించుచునన్
వాతాత్మజుండు దేవతి
కైలాచలమునకు వేగ శివలింగంబున్ ॥ 301

కం:- అని పలుక హనుమంతుడు
గనుగొని రాముండు హనుమ! కడువేగంబున్
జని తేవలయును లింగం
బన నప్పుడేయేగె హనుమ యతివేగమునన్ ॥ 302

వచనము:- శ్రీరాముడా సాగరమున స్నానమాచరించి శుచియై సీతాలక్ష్మణ
సహితుడై సుగ్రీవ విభీషణాది వీరులు పరివేష్టింప హనుమంతుని
రాకకొఱకెదురు జూచుచుండె. అంత 303

తే.గీ: భానుడస్తాద్రి చేరంగ పరుగులిడ్డె
అంజనేయుండు రాడాయె సమయమేగ
సైకతంబున చేసెను జక్కనైన
లింగమొక్కటి శ్రీరాము లింగమనగ ॥ 304

తే.గీ.:- సీతదరిచిన్న శివునకు చేసెపూజ
అర్చనలు చేసి స్థాపించె నఖిలపావను
అఘము తొలగంగ ప్రార్థించి రంతలోన
వచ్చె లింగమ్ముతోగూడ వాయుసుతుడు ॥ 305

తే.గీ.:- తేనుదెచ్చిన లింగమే నిలుపవలయు
ననుచు పంతమ్ము పట్టగా అనిల సుతుడు
రాముడా లింగమును విశ్వనాథుని విఖ్య
నీవు తెచ్చిన శివునకే విశ్వపూజ 306

తే.గీ.:- జరుగగాగలదియుపైన జగతియందు

ననుచు రాముడు దీవించె నాంజనేయు
హనుమదెచ్చిన యాలింగమందుచుండి
సర్వాభిషేక జలంబులవ్విగూడ ॥ 307

వచనము:- అని పలికి రాముడు సీతాలక్ష్మణ సహితుడై విభీషణ, సుగ్రీవ, హనుమదంగదాదులతో మరల పుష్పకమధిరోహించి, సయోధ్యాభిముఖుడై పయనించుచు భరద్వాజ మహాముని ఆశ్రమమున దిగి, ఆ మహాత్ముని సేవించి యాతని ఆతిథ్యాశీర్వాదములనంది, అయోధ్యవైపు పయనము సాగించెను. హనుమంతుడు ముందుగా వేగినంది గ్రామమునయున్న భరతునకు రామాగమనమ్ము నెరిగించెనంత సంతోషంబు భరతుడు శత్రుఘ్నునితోడను, మంత్రిసామంత పరివార జనంబులతో రాముని రాకకై వేయికన్నులతో నెదురు చూచుచుండగా పుష్పకము నంది గ్రామము వద్దవాగెను. శ్రీరాముడు సీతాలక్ష్మణులతో పుష్పకము దిగెను. విభీషణ, సుగ్రీవ, జాంబవంత, అంగద, హనుమదాదులా వెనుకనే దిగి రాముని వెనుకగా నిలచిరి. ఆనందభాష్పంబులు కన్నులంజాలువార 308

కం:- ఎదురుగ వచ్చెడి యగ్రజు
పదములపై బడియెనపుడె భరతుడు నతుడై
ముదమునక్కుగొనియె రాముడు
మదినలరుచు ప్రేమతోడ [illegible] ॥ 309

తే.గీ:- చిన్నతమ్ముడు శత్రుఘ్ను చెంతచేర్చి
కౌగలించెను రాముడు కరుణతోడ
సచివ నిలిచిన మంత్రుల నాదరించి
గురువులకు మ్రొక్కి వారల కుశల మడిగె ॥ 310

తే.గీ:- [illegible] వేరు వేరుగ వందనించె
ప్రేమమీరగ వారలు [illegible]
కనుల నానంద భాష్పాలు గ్రమ్ముకొనగ
[illegible] ॥ 311

సీ.వ:- అయోధ్య యంతయు నానందమొందెను
పౌరుల హృదయాలు పల్లవించె
కౌసల్య తనయులు కమనీయ గాత్రులు
తల్లికి మ్రొక్కిరి తనివిదీర
కౌసల్యయు సుమిత్ర కన్నీరు లొలుకంగ
గారాబు బిడ్డల గాగలించె
తండ్రిని మరపించి తల్లుల నూరార్చి
వేదదీర్చెను రామచంద్రుడంత ॥ 312
తే.గీ.:- అత్త జగదేకవీరుని నల్లునరసి
కని యపకీర్తి బొందితి నంచు కైక
చిన్నబోయెను మిక్కిలి సిగ్గుచెంది
కైక దరిచేరి రాముడు కలత దీర్చ ॥ 313
కం:- దనుజారి రామచంద్రుని
గనుగొని కైకమ్మ చాల కలవర పడియెన్
మనమున శంకాకులనై
వనజాక్షుని జూడలేక వంచెను శిరమున్ ॥ 314
వచనము:- శ్రీరాముడు కైక పాదములంటి జననీ! నాయందు గలది ప్రేమ అపారమైనది. నీ ఆజ్ఞవలన జగద్విఖ్యాతమైన పనులను సాధించి మహాత్ముల ఆశీర్వాదములను బొంది పవిత్రత. నీ మనమునగల శంకను విడనాడు. యిన్నటియట్లుగ నన్ను మన్నించుమని కైక రాముని గాగలించుకొని, రామా! నాకు భరతుని కంటెను నీవే ప్రియమైనవాడవు. మనోవాక్కాయకర్మల నీ క్షేమమునేగోరు నేను. ప్రారబ్ధ వశమున విపరీతమైనది. మీ తండ్రి గారి మరణమునకు కారణమైతిని. సుగుణాభిరాముని యడవులకంపితినను లోకాపవాదమును బొందితినని రోదించెను. రాముడు కైక నూరార్చి ఆమె మనో వేదన దీర్చి కలత బాపెను. 315

శ్రీరామపట్టాభిషేకము

సీ.:- అయోధ్య యంతయు సంబరా [illegible]

రంగులు దిద్దిరి రమణులంత
గస్తూరి గలిపింది గల్లాపు జల్లింది
ముంగిళ్ల ముత్యాల ముగ్గులు నిడి
పచ్చని తోరణాల్ బవరంపు దీపాలు
రత్నాల కాంతులు రంగులమర
చెప్పంగ జారిన చెప్పిరియా సందడుల్
వెయ్యారు వేడుకల్ వెల్లివిరిసె ॥ 316
తే.గీ:- మంచి ముహూర్తమునుచు యోచించి మునులు
సకల తీర్థంబులను దెచ్చి సంభ్రమముగ
వేదమంత్రాలు పఠియించి వేదవిధిని
రాజ తిలకమ్ము దిద్దిరి, రామునుదుట ॥ 317
కం:- బంగారు గద్దె పీఠము
శృంగారము బంద రఘుకులతిలకుండుండెన్
బంగారు రత్నమకుటము
రంగులు జిందంగ నిడిరి రాముని తలపై ॥ 318
కం:- కుడుపులు పరిష్కలవ్వుడు
పట్టాభిషిక్తుడైన రాము భూమీశునిగా
వరములొసగి దీవించిరి
పరమాత్ముడె రాముడంచు భక్తి దలిర్పన్ ॥ 319
కం:- వినుతించిరి సభలోగల
జనులెల్లరు సంతసమున జానకిరామున్,
కనుగొన్నవారి జన్మలు
కనులును సార్థకములంచుగవులనుతింపన్ ॥ 320
కం:- మ్రోగెను భేరీరవములు
మ్రోగెను ఢంకానగర మద్దెలమ్రోగెన్
మ్రోగెను సురదుందుభులే
మ్రోగెను కీర్తులు రామమూర్తి జగతిన్ ॥ 321
కం:- కురిపించిరి విరులెన్నొ

సురవరులు దివంబునుండి వేడ్కంబొందన్
సుర్వైరి వైరి బొగడుచు
గరతాళధ్వనులు వింత గగనము వెలిగెన్ ॥ 322

కం:- శ్రీరామచంద్రునకు జై
మా రామప్రభువునకును మంగళమిదిగో
శ్రీరఘువంశోద్ధారక
శ్రీరామా నీకు జయము సీతారామా ! ॥ 323

వచనము:- అని ప్రజలానందోత్సాహంబులతో శ్రీరాముని కీర్తించిరి. కనక పీఠమున పట్టాభిషిక్తులగు ఆ సీతారాములు సాక్షాత్ వైకుంఠవాసులైన లక్ష్మీనారాయణుల వలె విరాజిల్లుచుండ మునులానందంబున చేతులు జోడించి-- 324

శ్లో:- కౌసల్య పుత్రం కమనీయగాత్రం,
కౌమారతుల్యం కరుణాలవాలం ॥
రామాభిరామం రఘువంశ తేజం,
శ్రీరామచంద్రం శిరసానమామి ॥ 325
దేవాదిదేవం దివిజాళి సేవ్యం
దివ్య ప్రభావం దురితాఘనాశం
సీతా కళత్రం త్రిశరారినాశం
శ్రీరామచంద్రం శిరసానమామి ॥ 326
వీరాధి వీరం విబుధాది స్తుత్యం
వేదాంతవేద్యం విహగాధిరూఢం
శ్రీ విష్ణుదేవం సకలార్థ దాత్రం
శ్రీరామచంద్రం శిరసానమామి ॥ 327

వచనము:- అని యుత్సాహంబున దేవ, గురు, మాత, జనకులును, కవి,బుధజన,పండితులును,పురజనులును కొనియాడ, రఘువంశయశోధనుండగు దశరథరాముడు సీతారాముడై పట్టాభిరాముడై, ఆశ్రిత జనవత్సలుడై 328

సీ:- పట్టాభిషిక్తుడై ప్రభువయ్యె రాముండు

మునులెల్ల దీవించి మురియుచుండ
ఛత్రచామరములు చేబట్టి నిలువగ
భరత శత్రుఘ్నులు భక్తితోడ
సౌమిత్రి ధనువుతో సరసనే నిలువగా
నాంజనేయుడుభక్తి నడుగులొత్త
వామదేవులు గురునైన వశిష్ఠులు
స్వస్తి వాచకములు జదువుచుండ ॥ 320
తే.గీ:- రామచంద్రుండు సర్వోర్వి రాజసగుచు
నేలుచుండెను రాజ్యమ్ము నింపుమీర
ప్రజలు వేనోళ్ల రాముని ప్రస్తుతింప
తల్లులందరు నెంతయో తనిసియుండ ॥ 330
కం:- నెల మూడు వర్షములతో
నెలవిల్లెను భూమియంత వేడుక గూర్పన్
ఫలియించెను సస్యంబులు
కలకల లాడుచును నుండె కనువిందగుచున్ ॥ 331
కం:- ఎరుగరు జనులే కరువులు
నెరుగరు రోగములు చౌర్యమెరుగరు తిండి
త్తెరుగరు నకాలమరణము
లెరుగరు శ్రీరామచంద్రు డేలుచునుండన్ ॥ 332
కం:- స్వస్తి సమస్త జగముకు
స్వస్తి సకల లోకభూత చయమునకెపుడున్
స్వస్తి యగు గాక సర్వము
స్వస్తి స్వస్తి యనుచుదేవ సంఘము బల్కెన్ ॥ 333

ఇది శ్రీపరమేశ్వర భక్తి తత్పరులును, సదాచారసంపన్నులును, వార్ధ్యుల వియోగి బ్రాహ్మణులును, ఆత్రేయ సగోత్రులును, దాగంటి వంశీయులునునగు కోగిరాజుగారి ధర్మపత్నియు, శివభక్తి ధురంధరయునగు గౌరమాంబచే విరచితంబగు "శ్రీ గౌరీరామాయణము" నందలి యుద్ధకాండము పద్యము సంపూర్ణము.

సర్వము శ్రీ పరమేశ్వరార్పణమస్తు
లోకా సమస్తా సుఖినోభవంతు.
లోకే సమస్తాం పూర్ణంభవతు.
లోకే సమస్తాం శాంతిర్భవతు.
లోకే సమస్తాం మంగళం భవతు.
ఓం శాంతిః శాంతిః శాంతిః

యుద్ధకాండ సంపూర్ణము

శ్రీ గౌరి రామాయణమునందలి

ఉత్తరభాగము

శ్రీ ఉత్తర రామాయణము

కం:- శ్రీరామచంద్రలక్ష్మీ
నారాయణ వాసుదేవనళినదళాక్ష!
తారకనామా రామా
శ్రీరఘు వంశార్ణవసోమ సీతారామా! 1

ఉ:- శ్రీరఘు వంశభూషణుడు సీతనుగూడి యయోధ్యయందునన్
పౌరజ నంబుసంతసిల భిన్నత లేకయె యేలుచుండెనా
వారవపత్రలోచనుడు సజ్జనులందరు ప్రస్తుతింపగన్
ధారుణి శాంతి బొంద తన ధర్మము దప్పకనెల్ల వేళలన్॥ 2

కం:- భరతుడు శత్రుఘ్నుండును
వరసనె నిలువంగ ఛత్రచామరములతో
చరణముల ప్రోల హనుమయు
వరధనువుతో లక్ష్మణుండు వరుసగ నిలువన్॥ 3

కం:- కరుణాకరుడగు రాముని
పరిపాలనయందు పాడిపంటలతోడన్
వరలెను సస్యములన్నియు
కరువులెరుంగము భూమి కళకళలాడన్॥ 4

కం:- చనుదెంతురు ముదమందుచు
మునివరులెల్లరును రామమూర్తిని జూడన్
గనుగొని జన్మతరింపగ
వివరింతురు ధర్మములను వివరముతోడన్॥ 5

తే.గీ:- రామరాజ్యంబులో ప్రజల్ రమ్యముగను
వేద ఘోషంబులెప్పుడు వినబడంగ
సరస సంగీత వాద్యాలు చవులు వింప
నాట పాటలయందున నలరుచుండ్రు 6

కం:- రాజును పేదను భావము
నేజనులకు దెలియరాక నెప్పుడు విధురై
యీ జానకి నాధుండే
రాజై వరలంగవలయు రాజ్యము సేయన్!! 7

కం:- పన్నులు లేవని తమతమ
మన్ననలను దెలియ జేసి మహారాజునకై
యెన్నగ తమ ధనప్రాణము
లన్నియు సర్పింప సిద్ధ మగుదురు ప్రజలున్!! 8

వసంత ఋతువు వర్ణన

కం:- కాలము గడుచుచు నుండగ
నాలోపల వచ్చెనంత నామని తోడ్త
పూలన్ని వెల్లివిరిసెను
కాలము కోరికలు రేపె కాముని రథనన్!! 9

కం:- మల్లెలు బూసియుదెందము
నుల్లసిలంజేయ మనుజులుత్సాహమునన్
పల్లవ పాణుల జేరగ
తల్లడ మందుదురు సంధ్యతరుణము కొఱకున్ 10

కం:- కోయిలలు కంఠమెత్తెను
హాయిగొలిపి వినులకును హర్షము గూర్చన్
వాయువు శీతలమై మది
హాయిగపులకింప దనువు పలరించిగడున్ 11

కం:- చివురాకుల తోరణంబుల
నవ నవలాడుచును బాలునాట్యము సేయన్
నవమకరందపుగంధము
పవనంబున నాల్గుదెశల బరుగులు వెట్టన్ 12

కం:- కంతు వసంత జయంతులు
మంతనములు జేసి జేసి మనుజుల హృదయా
భ్యంతరముల గలగింపగ
నింతులు తమపతుల జేరి రిష్టము దీర్పన్!! 13

కం:- యువతులు తమకముతోడన్
జవరాండ్రన్ గలసి రతులు సల్పుచునుండన్
వసనుని దెరుగ జేకొని
యవకాశముజూచి మదనుడంబులనేయన్ 14

కం:- ఎక్కడ జూచిన నందడి
మిక్కుటమై వెల్లివిరియ మేదిని పతియున్
జక్కగ వనమున సతితో
నక్కంతుని కేళిదేలి యానందింపన్ 15

కం:- తలచెను మదిలో రాముడు
జలకేళిందేలవలయు, జలజాక్షులతో
నలువవలె విహారములవి
బిలచెను తమ్ములను దరికి బ్రేమ దలిర్పన్ 16

కం:- వనమునకేగి వసంతుని
మనమలరగ పూజ జేయ మనమందరమున్
జనక తనయలందర్మిని
జనగవలయు నుత్సవంబు సల్పుట కొఱకున్ 17

వచనము:- గావున వసంతోత్సవమునకు తగుఏర్పాటులు జేయవలయునని భరతుడు [illegible] [illegible] వనవిహారమునకై [illegible] [illegible] [illegible] ప్రయాణమగు [illegible] [illegible]

విహరింపదొడంగెను. 18

తే.గీ:- ఆవసంతుని జతయన నరుగుదెంచె
పాలమున్నీటి ముద్దుల పాపడంత
వెలిగి నింగిని నేలను వెండిజేసి
మనుజ హృదయాలయందున మరులు నింపె 19

ఉ:- కంతుని మేనమామ నిశికాంతుడు వెల్గగ దూర్పుదిక్కునన్
వింతగుకాంతి పుంజములు వేడుక జేసెను మానసంబులే
వంతులులేక హర్షరసవారిధి దేలగ సంతసంబునన్
జంతలువీడి జేరుదురు చిత్తజకేళికినెల్ల వారలున్ 20

శా:- సీతారాములు చింతవీడి మదిరంజిల్లంగ క్రీడించి తా
మాతంకమ్ములు లేకయే మనసిజున్నారాధనల్ జేయుచున్
ప్రీతింబొంద సమస్తలోకములు సంప్రీతిల్లి రంజిల్ల ప్ర
ఖ్యాతిం బొందిరి కామకేళి విదులై కాకుత్స్థులా తోటలో॥ 21

కం:- రేపులు మాపులు నెరుగక
నా పూదోటలను దిరిగి రానందపర
వ్యాపూరంబుగ దంపతు
లా పూవిల్తునికి జిక్కిరందురుగూడన్॥ 22

కం:- మరచిరి తమతమ విధులన్
మరచిరి నగరమున కేగ మరచిరి యిండ్లన్
మరచి మరుచేత జిక్కిరి
మరచితి మని రాఘవుండు మదిలో నెరిగెన్ 23

కం:- మరచితిమి రాజ్యపాలన
మరచితి మిటుమరుల జిక్కిమన తల్లులనే
మరచితిమి తమ్ములారా
మరల వలయు వేగపురికి మనమలసింకన్॥ 24

కం:- అని పలికి రామచంద్రుం
డనుజాల సంతసము నేరి యతివేగమువన్
జనుడని తొందర జేయున్

వినయంబున జయనమ్మైరి వేగమె పురికిన్. 25

వచనము:- శ్రీరామచంద్రుడు సీతా సహితుడై రథమెక్కి నగరము ప్రవేసించెను. ఆ వెనుక రాజపరివారమును దేర్కొని భరతుడు పురము ప్రవేశించెను. నగరమందలి యువకులు దమ తమ సతులందేర్కొని యిండ్లకు జేరిరి. కొన్ని దినంబుల వరకునా మధురస్మృతులలో నానందంబున నుండిరి. 26

కం:- నగరంబు జేరి రాముడు
తగు విధముల ప్రజల సుఖము తనసుఖమనుచున్
జగములు గొనియాడంగా
దగునని దేవతలు మెచ్చధారుణి నేలన్ll 27

తే.గీ:- అలసి వచ్చిన కోడండ్ర నాదరింప
అత్తలరుదెంచజూచి యా యతివ సీత
మ్రొక్కి వినయమ్ము దీపింప, ముదము పొంది
గారవంబున కౌసల్య గౌగలించె 28

కం:- పదముల వాలిన సీతను
ముదమారగ లేవనెత్తి ముద్దుగ నవురా
వదనము వీక్షింపగనే
మదిలో సందియముదేరి మగువతా జల్కెన్ 29

తే.గీ:- చిక్కిపోయితివేలనే చిట్టి తల్లి
నడుము సన్నము పొడవాయె మెడనుజార
కంకణమ్ములు వదులుగా కదులుచుండె
వదలె నగలన్ని నీ మేను వదలియుండెll 30

తే.గీ:- అనుచు కౌసల్య కోడలి నడుగుచుండ
సిగ్గులొలుకంగ సీతమ్మ శిరము వంచె
ముద్దుకోడలి భావమ్ము ముదము గొలుప
సంతసంబున కౌసల్య చాలమురిసెll 31

తే.గీ:- రఘుకులంబును జంటించ రామచంద్రు

దేవి సీతమ్మ గర్భమ్ము తేజరిల్ల
అంతిపురమందు స్త్రీలెల్ల హర్షమొంద
రాజు హృదయాన సంతోషరాశి నిండె 32

సీతాదేవికి సీమంతము జేయుట

కం:- గురువులు దెల్పిరి సీతకు
సరిగా నీమాసమందు జరుపగవలయున్
త్వరలో సీమంతంబును
పరమాముల పిల్వబంపవలయు పటించున్॥ 33

కం:- సందడి పడుచును పరిజను
లందరు సీమంతమునకు నచ్చియు గూడన్
సందముగా సమకూర్చిర
మందానందంబు తోడ నా వేడుకలన్॥ 34

ఆ.వె:- మునులు ఋషులు వచ్చి ముందుగా నగ్నిని
హోమగుండమందు నుంచి భక్తి
మంగళ మగుగాక మనరాజు కంచును
స్వస్తి వాచకములు చదివిచదివి॥ 35

కం:- మంగళ జలకము లార్చిరి
మంగళమగు పంచరామ ముహూర్తకాలలో
అంగన అందరు జనకజ
శృంగారము చేసిదిద్ది సిద్ధము చేయన్ 36

కం:- వచ్చిరి బందుగులెల్లరు
తెచ్చిరి కానుకలు పెట్టి, దీవెనగూర్చన్
మెచ్చిరి సీతారాముల
ఇచ్చిరి దీవెనలు ప్రేమ మెచ్చగ సిద్ధుల్॥ 37

సీతారాముల పేర సీమంతము చేయించి,

వర్తింపజేసి, అభిషేకార్చనలుజేయించి, సీమంత కార్యక్రమంబులు జరిపింప, శ్రీరాముడును బ్రాహ్మణ దేవతారాధనలు జేసి బ్రాహ్మణులకనేక గోభూహిరణ్యాదులు దానముజేసి వారలం సంతృప్తుల జేసెను. పరివార జనములకనేక వస్త్రాభరణములు ప్రసాదించెను. బంధు జనుల నాదరించి ఉచితరీతిని సత్కరించెను.వారును సీతారాముల నాశీర్వదించి తమతమ నెలవులకరిగిరి. కౌసల్యయు సీతాదేవికి నేయే సమయములందేయే కోరికలుండునే మనసెరిగి అపురూపముగా జూచుకొనుచుండెను. శ్రీరాముడును ప్రియసతినొక క్షణమ్మైనను విడువక ప్రేమాదరంబుల మన్నించుచుండెను. రఘువంశము వర్ధిల్లు సీతా గర్భశుక్తి ముక్తాఫలమునకై వేయి కన్నులతో నందరును యెదురు జూచుచుండిరి. 38

ఆ.వె:- ఒక్కనాడు సీత నక్కున జేర్చుచు
రాముడనియె నిట్లు రమణి నీవు
యేమి గోరుచుంటి వెరుగంగ జేయుమా
నీదు మనసు దీర్తు నిక్కముగను॥ 39

కం:- అనవిని జానకి పతితో
వినయము దీపింపబలికె విపినమునందున్
ముని పత్నులతో నాడగ
మనసయ్యెను నాకు నాథమన్నింతురొకో॥ 40

కం:- గంగా తీరంబున గల
యంగపలము గూడి జలక మాడగ మరియున్
మంగళ కరమౌ వారల
సంగతిలోనున్న నెంత శాంతవిదలతున్॥ 41

తే.గీ:- నాతి యా సమయమున వనుబులోన
నెట్లు దిరుగంగ జాలుదు వెఱుగ లేవె
అన్ని యొండ్లుండియును గూఢ్వ నరపులందు

మరల దిరుగంగ దలచితే మగువ యిపుడు॥ 42

వచనము:- అనిరాముడు మనమున సంకోచమును బెదురును గలవాడై సీత కోర్కెను మన్నించ లేకను కాదనలేకను యొక్కింత యోచించి సమయమరిసిని కోర్కె దీర్పగల వాడనని యుజ్జగించెను. 43

కం:- చదరంగంబుల నాడుచు
పదిలముగా జూచుకొనుచు సతిని యెపుడున్
హృదయం బలరం జేయును
మదిలోనా రాముడెపుడు మరిమరి ప్రేమన్॥ 44

కం:- సొగటాలనాడు చుందురు
తగునని పందెములు వైచి దగవులుబడుచున్
జగదేక వీరుడగుతన
మగనిని యోడించి సీత మరిమరి మురియున్॥ 45

కం:- సతిచేత నోడి యొకనా
డతి పంతము మీరనాడె నవని పతియున్
వెతనొందగ నాపందెము
లతివను గెలిపించి రాము నవమానించెన్ 46

ఆ.వె:- పంతగించి విభుడు పలికె కోపంబున
నాడనింక నీతో నాడ నెనుము
మంత్రించి నావె మరియేమి చేసితో
మాయ జేసి నావు మగువ నమ్ము 47

వచనము:- అని రాముడాటను గెలిసి లేచిపోయెను. సీతయు రామునోడించి యుడికించిన ఆనందంబున్న అటచాలించెను. యీ రీతిని సీతారాములాడుచు పాడుచు మహదానందంబున ప్రొద్దుబుచ్చు చుండిరి. 48

సీతా పరిత్యాగము

వచనము:- దేవలోకమున దేవ వరులు వైకుంఠవాసులగు ఆ మహావిష్ణువును భూలోకమునుండి యెట్లు రప్పింపవలయునా యని ఆలోచించుచుండిరి

49

ఆ.వె:- అది విష్ణువచట నాలక్ష్మితో గూడి
అవనియందు సుఖములందు చుండె
అసురవిభుని జంపి అవనిజాతను బొంది
మరల వచ్చుటయును మరవి యుండె|| 50

ఆ.వె:- విష్ణుమూర్తిలేక వేసారి పోతిమి
యెట్లుమనగ వలయు నేమి జేయ
మరలవచ్చు కొరి మనకథకంచును
యోచనంబు జేసి వేచియుండె|| 51

కం:- ధారుణియందున దుఃఖము
పారముగా గలుగ వలయువారికి విపుదే
వేరుగ జేయుంగలిగిన
కారణమును జూపవలయుకాకుత్స్థునకున్ 52

తే.గీ:- వాణియేతించి నొక చిన్నవాదయందు
రజకులువున్నట్టి యిండ్లలో రంధి జేసె
ఒక్క వాచాలురగు వారు విక్కుచుండె
పతిని యేలను బొమ్మని పతితయనుచు 53

తే.గీ:- పెద్దలేతించి జెప్పిరి బుద్ధులెన్నొ
గలతలమవిడి జేయుంగ కాపురమ్ము
పరుల కొంపమున్నట్టి యా పడతినేల
వెళ్ళి రాముండనేగాను ఏమడు పొందు 54

వచనము:- అని శ్రీరామునే విమర్శింప దొడంగెను 55

తే.గీ:- నిత్యము దశరథరాముడు
సత్యము దప్పకనుయేలు జనులను దయతో
సత్యంత మోదమందుచు
ప్రత్యక్షపరోక్షములను ప్రజలునుతింపన్ 56

తే.గీ:- అట్టి రాముని పాలన మందు గుప్త
చరులు సత్యంత దీక్షతో సంచరించి
చేరి జనులలో విషయముల్ సేకరించి
విన్నవింతురు రాజుకు విశదముగను 57

వచనము:- ఒక్కనాడొక గుప్తచరుడరుదెంచి తాను విన్న విషయములు రాజునకు నివేదింప శ్రీ రాముడు సంతుష్టాంతరంగుడై తన పాలనలో ప్రజలకేలోపంబులు కలుగ రాదు వారల సంతృప్తి యే తనకు కావలయుననియు బలికి నాపాలనయందేగాక నా నడవడి యందును గూడ ప్రజలు సంతృప్తులే గదా! అని అడిగిన, నావేగుచరుడు నిరుత్తరుడై యూరకుండె. అతని సంకోచమును గమనించి రాముడనుమానించి ఏమి? భద్రా! ఏమయిన విశేషముగలదా! నా యెడల జనులు యిష్టులై యుండిరా! సంకోచింపక చెప్పుమన భద్రుడు - ప్రభూ! పండిత పామర రంజకమగు తమ శాసనము నందులోపములుండునా. అయినను ముష్కరుల మనస్సు రంజపజేయుట దుష్కరము కదా అన రాముడు - 58

తే.గీ:- ప్రజల భావమ్ములెరుగుటే ప్రభుని విధియు
ఖ్యాతిగానిమ్ము లేకన ఖ్యాతిగాని
సంశయం బేల దెల్పుమా సంగతేమొ
విదు కర్తవ్యమును నీవు నెఱప వలదె 59

వచనము:- అని బల్కు రాజునకు భద్రుడు - పట్టణమందలి ప్రజలు తమను కొని యాడుచుండ నొక ముష్కరుడేమేమొ వాగి మిమ్ములను విమర్శించెను. మూర్ఖులును వాగుబోతులును వాగినవి లెక్కలోనికి రావుగదా! అన రాముడు - అధికులైనను

అల్పులైనను మన్ముల గురించేమను కొనుచుండిరో మాకు తెలియవలయునుగదా! అందులకే మమ్ము నియోగించినది. ఎట్టి విషయమైనను దెలియజేయుమని రాజాజ్ఞ. దానిని ధిక్కరింపక దెల్పుమన, భద్రుడు గద్గద స్వరముతో ప్రభూ! ఒకరజకుడు మద్యపానమత్తుడై భార్యను సంశయించి రాత్రి యొంటరిగ నేడకు పోయివచ్చితివి నిన్నేలను, ప్రజల మలినములను బాగొట్టి పవిత్రము జేయు పవిత్ర రజకకులమున జన్మించినవాడను. పౌరుషహీనుడను గాను పొమ్ము అని - పరుల పంచనున్న భార్యనేలుటకు నేను వెర్రి రాముడను గానని మిమ్ము విమర్శించెను. అట్టి మూర్ఖుని మాటలు తమకెరిగించలేకను రాజాజ్ఞను ధిక్కరించలేకను సంశయించితిని. మన్నింపుడు ఆ మాటలు తమరులెక్క చేయవలదని ప్రార్థించుచున్నానని జెప్పి నమస్కరించి యేగెను. కర్ణ శూలంబులగు నా మాటలు విని రాముడు కూలబడియెను. కొంతవడి దుఃఖించి అయ్యో! సీతా! అయోనిజవగు నీకపవాదమా! నీ పవిత్రత నెరింగియు లోకాపవాదమునకు భయపడియే నిన్నాహావదగ్ని బ్రవేశింప జేసితి అయినను ప్రజలను మానించు చుండనేవు. హా! హతవిధీ! ప్రజలు సంశయింబున జూచుచుండ నేనెట్లు రాజ్యమేలగలను, రఘువంశమును పండించి కులదీపకుని ప్రసాదించ బోవు పవిత్ర మూర్తివి, నిన్ను విడనేనెట్లు బ్రతుకగలను! నీతో సుఖించుచు ప్రజలనేలగలనా! నీతోగూడిన నా జీవితము ముఖ్యమా, ప్రజలు ముఖ్యమా, వద్దువద్దు, ఈ ప్రజలు ఈ రాజ్యము మనకు వద్దు ఈ రాజ్యము భరతునకిచ్చి మన మడవులకు బోయి సుఖముగా నుందము, అని దుఃఖాక్రాంతుడై కిరీటమును దీసి నేలకూలబడియెను. ఇంతలో అద్భుతముగా పీఠముపై నుంచబడిన కిరీటము ధర్మమూర్తిగా ఎదుట నిలచి-

ఓ రామచంద్రా! రఘువంశ యశోభూషణా! దశరథనందనా! నేనీ రఘుకులవీరులు ధరించిన ధర్మరూపమును,

నీవు నన్ను ధరించిన వాడే నా వశవర్తి నైతివి. యిక నీవు నీవుగావు. ధర్మానువర్తివి. ధర్మ స్వరూపుడవు. నీ స్వార్థమునకై నన్ను పరిత్యజింతువా! ధర్మరక్షణకై దిలీపుడు తన ప్రాణముపై నను త్యాగమొనర్పదలచెను. ధర్మరక్షణకైరఘువు తన సర్వస్వమును దానము జేసెను. సత్య ధర్మరక్షణకై నీ తండ్రి దశరథుడు ప్రియ పుత్రుని విడచెను, ప్రాణమును విడచెను గాని ధర్మమును విడువలేదే! ఇట్టి ధర్మమూర్తుల వంశమున బుట్టి, ఇంతవరకును ధర్మరక్షా పరతయే జీవన పరమావధిగా దలంచిన ధర్మదీక్షాధురంధరా! నీ స్వార్థమునకై, నీ ప్రియపత్ని సీతకై ధర్మపరిత్యాగమొనర్తువా! ఇదియేనా నీ కర్తవ్యము! ఇదియేనా ప్రజారక్షణ! ఇదియేనా రాచపాడి! ఇదియేనా వంశప్రతిష్ఠారక్షణ? నీ సుఖమునకై ఈ రఘువంశకీర్తిని మంటగలిపెదవా! నీ పెద్దలందరును సుఖాపేక్షలేకయే కష్టములనుభవించిరా? లెమ్ము, కర్తవ్య విమూఢుడవుగాకుము. ధర్మరక్షణకే జన్మించిన నీవు ధర్మమునకై నీ సర్వస్వమును త్యాగము చేయవలెనన, యిక సీతయననెంత! అని ప్రబోధించి తిరిగి కిరీటముగా మారిపోయెను. రాముడు నిశ్చేష్టుడై కొంత తడవనట్లేయుండి, దుఃఖభరితమైన మనస్సును దిట్టపఱచుకొని ధర్మ బద్ధుడై, కృతనిశ్చయుడై, లేచి లక్ష్మణుని తోడితెమ్మని సేవకుని బుత్తెంచెను. ఝాము రాత్రి గడచెను లక్ష్మణుడు శయన మందిరమునకేగె, వంతలో రామాజ్ఞ వినిన వాడై వెంటనే అన్నగారి మందిరమున కేగెను. గంభీరవదనుడై యున్న శ్రీరాముని జూచి నమస్కరించెను. 60

కం:- అన్న పదంబుల కెరగిన
అన్నియమునుజూ జూచి బల్కె సీతాకాంతుం
డన్నా లక్ష్మణ వినుమా!
యిన్నగరావల్లి వింద యొంతయొ గలిగెనో! 61

కం:- లోకాపవాదమొదవెను

కాకుత్స్థుల కేమయింక గౌరవముండున్
లోకులనిందను బొందిన
లోకులెటుల బ్రతుకగలరు లోకమునందున్ 62

కం:- అన విని లక్ష్మణుడెంతయు
వినయముదీపింప భక్తి వెలయగ బల్కెన్
మన కపవాదము గలుగునె
ఘనులీ యిక్ష్వాకులందు గానరె ప్రజలున్॥ 63

వచనము:- ధర్మరక్షా ధురంధరులీ రామచంద్ర ప్రభువుల కపవాదమా! అని రోషకషాయితలోచనుడై లక్ష్మణుడు బలుక రాముడు గంభీర వదనుడై, తమ్ముడా! ధర్మరక్షణకై మన మెట్టి త్యాగమైనను జేయవలయును గదా! ప్రభువు యెడల ప్రజలెల్లవేళలా భక్తి విశ్వాసములతో మెలగ వలయును. ప్రభువు అదర్శప్రాయుడై, సత్ప్రవర్తనుడై యుండవలెను. అట్టి ప్రభువునే ప్రజలాదరింతురు. లోభమోహంబుల జిక్కి, స్వార్థపరుడగు రాజును ప్రజలు శంకింతురు. శంకాస్పదుడగు వాడు శాసకుడు గానుండదగడు. ప్రజారంజకమైన రాజధర్మమే నాకుగావలయును. అందుకొఱకు నేనేమయినను త్యజింతును. ఆ ధర్మము కొఱకు నేడు సీతను త్యజింతును. లంకాధిపాధుని చెరలోనుండిన సీతను రాముడు మోహంబున స్వార్థపరుడై యేలు కొనుచున్నాడని నా ప్రజల చేతనే నాకపవాదము సిద్ధించెను. అగ్నియందు పునీతయైన సీత శీలమును శంకించు ప్రజలనెట్లు నమ్మించగలము. కావున సీతా పరిత్యాగమె తక్షణ కర్తవ్యము. అని బలుక లక్ష్మణుడు గుండె ఝల్లుమన శోకముతో అన్నా! ఇదియేటి ధర్మము. అయోనిజయు, పతిసేవా పరురాలును, పరమ పవిత్రయునగు జానకీదేవిని త్యజింతువా! అమెను విడిచి నీవు బ్రతుకగలవా? ఈ మాటలు వినిన జానకీ దేవి ప్రాణములు నిలుచునా! యెవరో బాలిశుని పలుకులకు విలువనిచ్చి వైదేహిని త్యజింతువా!

రఘుకులదీపకులగు రామచంద్రుని యిల్లాలు, వంశోద్ధీపకుని ప్రసాదించు పూర్ణ గర్భవతియైన సీతాదేవిని శంకించి పికింత మనస్తాపమును గలిగించిన యాతుచ్ఛుని నాలుకనుదీర్చి వేసెదనని యొరనుండి ఖడ్గము దీయ - రాముడు తమ్ముడా! ఒక్కని జంపిన వచ్చిన కళంకము బోవునా! రేపు సూర్యోదయమునకు మున్నుగనే సీతను రథముపై గొనిపోయి గంగా తీరమున విడిచి రమ్ము. ఈ విషయమెవరికిని దెలియరాదు. నేనిక సీతను జూడజాలను. నీవిందేయుందుము. తెల్ల వారుఝామున సీతనరణ్యములదించి రమ్ము ఇది రాజుగా నా ఆజ్ఞ. కాదనిన నా మీద ఆన, అదియునుగాక సీత గంగాతీరంబున మున్యాశ్రమములందు ముని కన్నెలతో నాడగోరెను. కాన ఆ నెపంబున గొని పొమ్మని జెప్పి తన శయ్యయందు గూలబడియె. లక్ష్మణుడును చేయునదిలేక దుఃఖముతో నారేయి వేగించెను. 64

కం:- తొలి ఝాముగడిచి నంతనె
మలిఝామరుదెంచెగాని మందిరమునకున్
గలియగరాలేదనుచును
పలుమారా సీతజూచె పతిరాకకునై॥ 65

ఆ.వె.:- చూచి చూచి సీత వేచియుండగనంత
కలత నిద్దురందు కలను గనియె
తమ్ము వెక్క గుహను తరిమ్రోయుచునుండె
ఘాతమొక్కటి తన భుజము బట్టె॥ 66

వచనము:- అట్టి భయంకర స్వప్నమును గని భయభ్రాంతయై సీత మనసునందు కీడు దెచ రామచంద్రుడు గూడ మందిరమునకు రాలేదని విదురకు దూరమై కలతనొందిన మనస్సుతో నారేయి వేగించెను. అంత లక్ష్మణుడు తెల్లవారు ఝామున అశ్వశాలకేగి అశ్వములను రథమున బూన్చి ద్వారమునమ్ముడై సీతామాత

మందిరమున కేగి దుఃఖముతో - 67

తే.గీ.:- ఎంత ఘోరమ్ము గలిగెనేదింతలోన
పతిని యెడబాసి జానకి బ్రతుకునెట్లు
రాముడెటులనుండు రమణి బాసి
విధి విలాసమదెంతటి [illegible]తయయ్యె॥ 68

తే.గీ.:- నాదు దుర్భాగ్యమేగదా నన్ను బంపె
పరమ సాధ్విని యడవుల పాలుజేయు
యేమి జెప్పుదు సీతకు నెట్లు యిప్పుడు
దీసికొని పోయి యడవిలో దింపవత్తు॥ 69

తే.గీ.:- రామచంద్రుని దేవి యీ రమణి సీత
కొమరుగని వెలిగించు మాకులమటంచు
తల్లులందరు యెంతయో తనియుచుండ
యెంత జేసెను దైవమ్ము నేమనందు॥ 70

కం:- ఏమని విలువగదగునే
నేమని జెప్పుదును వనముకేవిధి సీతా
భామామణి గొంపోవుదు
నేమని యా రామునాజ్ఞనెరిగింతునికో॥ 71

వచనము:- అని దుఃఖించుచు సీతను జేరి నమస్కరించిన సౌమిత్రిని జూచి సీత దీవించి యింతపెందలకడనే యేమి పనిగలిగె మీ అన్నగారు రాత్రి మందిరమునకు రాలేదని యడుగ, లక్ష్మణుడు తల్లి రాచకార్యమునమండి రాలేదు. గంగా తీరమున మునికొన్నెలతో వారగోరెనుగాన సీతను గంగా తీరమునకు గొని రమ్మని అన్నగారి ఆజ్ఞ. తేరు సిద్ధముగానున్నది దయచేయుడని కంపిత స్వరమున బలికెను. సీతయు సంతసంబున ముని పత్నులకు కొన్ని వస్త్రాభరణములు కానుకలుగానిచ్చుటకై రథముపైనుండి మీ అన్నగారి సెలవంది వత్తునన లక్ష్మణుడు తల్లి రాత్రంతయు నిద్రలేక అలసి పరుండెగాన యిప్పుడు నిద్రాభంగము

చేయవలదని ప్రార్థించి, తన వంచనకు తానే దుఃఖించుచు రథమెక్కెను. సీతయు తన వల్లభునింత తొందరగా తన కోర్కె తీర్చుచున్నందున సంతసంబున రథమెక్కెను. రథమధిరోహించుచుండ దక్షిణ నేత్రమును భుజమును నదరి అపశకునము సూచించెను. లక్ష్మణుడతివేగముగా రథము దోలుచుండెను నగరవీధి దాటకుండగనే మార్జాలమెదురయ్యెను. అది చూచి సీత భయముతో లక్ష్మణా! అపశకునములు గననయ్యెను. మీ అన్నగారి చెప్పకయే వచ్చితిని నాకు రాత్రి దుస్వప్నము వచ్చినది సుమా! నా మనస్సాందోళనగా నున్నది. వన విహారమునకు మనసం గీకరించకున్నది. రథమును వెనుక త్రిప్పుము. మరియొక దినమున వెళ్లవచ్చును అని చెప్పుచున్నను లక్ష్మణుడు మౌనముగా రథవేగమును హెచ్చించెను. 72

తే.గీ.:- ఏమియునుమాటలాడక యేగు చున్న
చిన్న మరదిని జూచి యా సీత బలికె
దిగులు జూపించె నీమోము తీరు జూడ
చిన్నబోయితి వేలనో యన్న నీవు॥ 73

తే.గీ.:- నాడు కోరితిగాని యీ నాడు నేను
రామచంద్రుని విడచియా రామమందు
దిరుగ జాలను వేగమే త్రిప్పు రథము
వేడు నామది కలవ కీడు దోచె 74

తే.గీ.:- దుష్ట శకునమ్ము లెన్నియో దోచుచుండె
కష్టములు గల్గునని మది కలత జెందె
గంగ తీరంబునకు బోవగాదు యిపుడు
మరలిపోవుట నగరికి మంచిదయ్య॥ 75

వచనము:- అని సీత భయాందోళిత మనస్కురాలై లక్ష్మణునాడ, అతడు దుఃఖమ్మున బొగులుచు 76

తే.గీ.:- మరలిరావంగ తరమౌనె మనకు నింక
వచ్చి వారమదియెగను వనము తల్లి
పరమ పావని యాగంగ వరతియింక
నిందు దిరుగంగ గోరితిందు వరద|| 77

వచనము:- అని రథమునాపిన సీతయు రథము దిగి లక్ష్మణుని దెస జూచిన నతడు కన్నీరు మున్నీరుగా ఆమె పాదముల బడి వెక్కివెక్కి యేడ్చుచుండ సీత భయముతో కంపించుచు లక్ష్మణుని లేవనెత్తి ఏమిది? లక్ష్మణా, యేమయ్యె! నాథుడు శ్రీరామచంద్రుడు క్షేమమేగదా! అయోధ్యయందు మన వారందరును క్షేమమేగదా! పతి సేవా పరాయణులును, సుకుమారులునగు నా చెలియండ్రు కుశలమేనా! రఘువంశదీపకులగు మీ సోదరులు క్షేమమేగదా! నీ దుఃఖమునకు కారణమేమి! చెప్పుము తండ్రీయని అడుగ లక్ష్మణుడు కొంత తడవు మౌనము గా నిలచింది - తల్లి నీకేమని చెప్పగలవాడ 78

ఉ:- పావను రక్కసుండు చెరబట్టిన సీతను యేలె రాముడం
చేసగు నిందపాపినిని నేలుట దోషమటంచు దుర్జయుం
బావలుగాక కూతలకు సంబుజనేత్రుడు చింతనొంది ని
న్నవగదిచ్ వనాంతరమహిస్థలి విడగ బంపెతల్లిరో||| 79

కం:- ఆ మాటలు విని జానకి
యేమేమీ మరల చెప్పు మేమంటివి శ్రీ
రాముడు నను విడనాడెనె
నా మూలంబునను నిందనాథునకగునే||| 80

కం:- నాదగ్నిని ద్రొక్కించను
వేడి విధనమున్న విడువనితియె దనకి
నాతిదనిన యపవాదము
వీడుటకై నన్ను వదలి విడువగ బంపెన్ 81

కం:- సీత వరమపావనియని

యా తాపసివరులు దేవతాదులు బల్కన్
నాతోనేమియు జెప్పక
యీ తీరున విడువదగునె యిక్ష్వాకునకున్॥ 82

వచనము:- అని సీత గోలుగోలునేడ్చుచు - లక్ష్మణా! నేనెట్టి నిర్భాగ్యురాలను నా జీవితమంతయు గానలకే అంకితమయ్యెనే, నా ప్రారబ్ధవశంబున గంగా తీరమున మునికాంతలతో వాడగోరితి. చివరకు నాకోరికలడవుల పాలుసేయునని యెరుంగనైతి. అనెపంబున నన్నడవులకు దీసికొని రమ్మని మీ అన్నగారు సెలవిచ్చిరా! యెంతటి అన్యాయము లక్ష్మణా! శ్రీరామునెడబాసి నేనెట్లు బ్రతుకగలను! పతికి దూరమగు సతికి బ్రతుకేల! అయ్యో! నన్ను నీ ఖడ్గమున దెగటార్చి ఈ దుఃఖము నుండి నాకు విముక్తి గలిగింపుము. అట్లుగాదేని అదిగో పరమపావని గంగాదేవి యుండనేయున్నది. నా దుఃఖమును బోకార్చి తన గర్భంబున దాచు కొనునని యేడ్చు సీతతో లక్ష్మణుడు తల్లీ! నీ వెట్లు బలుక దగునా! నిన్ను బాసి శ్రీరాముడు సుఖముగా నుండ గలడా! 83

కం:- ఆ వార్త విన్న దాదిగ
నేరీతి సీతకును జెప్పి యే విధి నతినే
నేవిధి విడతును నడవుల
హా! విధి మమ్మెంత జేసెయని రోదించెన్॥ 84

వచనము:- తన బహిఃప్రాణమవగు నిన్ను విడుచుట కెంత వ్యధ జెందునో నీవెరుగవా! రఘువంశవిభుడగు రామచంద్రుని తేజము నీ గర్భంబునందుండ నీవు ప్రాణత్యాగమునకు బూనుకొనవచ్చునా! తల్లీ! జానకీదేవీ!! శ్రీరాముని యందు నీ ప్రేమ అనన్యమేని, మనోవాక్కాయ కర్మలా రాముని క్షేమమునుగోరు నీవా రాముని వంశాంకురమును రక్షించి కాపాడుదువుగాక! దానికి దప్పిన శ్రీరామునిపై ఆన సుమా! అని బలుక సీత - అయ్యో లక్ష్మణా!

నన్నెంతటి శిక్షకు గురి చేసితివేయి. మీ రఘువంశ నృపులెంతటి నిర్దయులు, ఎంతటి స్వార్థపరులు! మీ వంశ రక్షణ కొరకై అబల జీవితమునే బలిపెట్టుచున్నారే! లక్ష్మణా! మీ అన్నగారికి ప్రజారక్షణయే ముఖ్యముగదా! నేను మాత్రమయోధ్యాపుర వాసులలో నొకతెనుగానా! ఇదియేటి రాజధర్మము, పూర్వప్రజలలో నేస్త్రీకైనను ఈ కష్టము గలిగిన మహారాజా తన ప్రాణమైనను ఇచ్చి వారి యార్తి దీర్చియుండును. నాదురదృష్టము వలన నేను రాణినైతిని. రామరాజ్యములో నొకస్త్రీకి గలుగు రక్షణ, అదృష్టమునాకు లేవుగదా! హా! పరమేశ్వరా! యెంతజేసితివేయి! మరణించుటకును జీవించుటకునుగూడ స్వతంత్రము లేకుండా మీ అన్నగారు నన్ను శిక్షించిరిగదా! ఇప్పుడీ కష్టమెవరితో జెప్పుకొందును! ఎట్లు బ్రతుకుదును! అయ్యో! అని యేడ్చుచు

\- 85

ఉ:- కైక వరంబుతో నపుడు కానలకేగితి సంతసంబునన్
నా కదియే వరంబనుచు నాథుని సంగతి వీడలేక నే
నా కటివాట్ల రావణుని యాచెరలందున రాముకై
యాకలి దప్పులన్ మరచి యచ్చట నుంటిని జీవితాశతో॥86

కం:- నేరేమని జీవింతును
నారీ నన్నగ్నియేల నాశముగాకన్
నేరీ విధి శిక్షించెను
రారే నాథుడింక రక్షింప ననున్॥ 87

కం:- లోకాపవాదమనుచును
కాకుత్స్థులు కరుణలేక కారణమైనన్
నాకొరిగింపకయే యిపు
డీ కానల నన్ను విడువ నిది ధర్మంబే?॥ 88

వచనము:- లక్ష్మణా! లోకాపవాదమొదవినపుడు, అర్ధాంగినగు నాతో వర్జింపవచ్చునుగదా! రాముని ధర్మపాలనకద్దు విలువకు!

రాజధర్మమునందు రాజునకున్న బాధ్యత రాజునకు
లేదా! నేనే నా నాథుని వెంటబడికొని అడవులకు వచ్చెదిరానను
నన్ను పాతివ్రత్యమర్థము చేసికొనలేకపోయెను. నా కొఱకు యీవిధముగ
వంచనతో నన్నడవుల కంపుట నన్నవమానము చేయుటయేయని
మహారాజునకు మనవి చేయుము. రామచంద్రునికి నాకరవారి
వందనములని చెప్పుము. అని గంగాతీరము వెంబడి యేడ్చుచు
జనుచుండ, లక్ష్మణుడును దుఃఖముతో రథము మరలించుకొని
పోయెను. 89

కం:- ముని బాలురు సమిధలకై
వనములదిరుగుచును నటకు వచ్చిరి, సీతన్
గనుగొని యచ్చెరువందుచు
మునివరు వాల్మీకి తోడ ముందుగ దెల్పన్ 90

వచనము:- శిష్యుల మాటలు విని వాల్మీకి సీత కడకు వచ్చి,
శోకమూర్తియైయున్న యామెను జూచి యోగదృష్టితో
విషయమంతయు గ్రహించి దరికి చేరి నిలచిన 91

కం:- గురువులు వాల్మీకుల కా
పరమాత్ముని దేవిలేచి భక్తి దలిర్పన్
కరముమోగిడి వినయంబున
పరమానికి మ్రొక్కినిలచి వదనము వంచెన్॥ 92

తే.గీ.:- రామచంద్రుని పట్టంపురాణివైన
సీత దప్పులు గల్గునే వెంత వినుము
అగ్ని వంటివె మునివము లవనిజాత
అమ్మ! రావమ్మ! జానకి యదలనేల॥ 93

వచనము:- అని వాల్మీకి మహాముని ఆమెనోదార్చి, సీత జనక
వముందము చింత వీడి నా ఆశ్రమమున నుండుము.
నీకు శుభంబగునని దీవించి ఆశ్రమమునకు దోడితెచ్చి, అచ్చట
మునికాంతల కామెను జూపి తమ వనదేవత మన ఆశ్రమమున

తమకే లోటును గలుగనీయక సేవింపుడని వారల కొప్పగించెను.
వారును సీతాదేవిని భక్తి శ్రద్ధలతో సేవించుచుండిరి. 94

వచనము:- లక్ష్మణుడయోధ్యకేగిన తోడనే సీతా పరిత్యాగ వృత్తాంతము అంతఃపురమంతయు వ్యాపించెను. రాజమాతలును సీతా వెలియందున్నను గోలుగోలున నేడ్చుచుండిరి. పరివారజనమంతయు పరితపింప దొడంగెను. గంభీరుడై మౌనముద్రతో నున్న రాముని కదలెవ్వరును వెళ్ళలేకుండిరి. 95

కం:- సీత వెడబాసి రాముడు
యాతనతో గ్రుంగుచుండెనట విస్మయుడై
ఆ పాతక మర్దనుడా
సీతనుమది వీడలేక చింతిలుచుండున్|| 96

కం:- జనవెల్లరు రాముడు సభ
వినవెల్లరు రాజకీయ విషయములేవన్
గనవెల్లరు యేరిని తన
మనమున నా సీతనెపుడు మరువక యుండున్ 97

తే.గీ.:- చేరవెరతురు రాముని చెంతకెవరు
మంత్రులైనను ప్రముఖసామంతులైన
తల్లులైనను భరతాది తమ్ములైన
అంతఃపురమంత విరస మావరించె|| 98

తే.గీ.:- మందిరమ్మును వదులడా మనుజ విభుడు
ప్రజల కష్టాలు వినడాయె ప్రముఖులైన
విన్నవించరు మాటాడ భీతులైన
భరతు డేలుచు సామ్రాజ్యభారమంత|| 99

తే.గీ.:- సీత వెడబాసి రాముని శక్తిజేసి
ప్రజలు సౌఖ్యమ్ముతో విధి జరుప గలరు
కరువుతో గర్జి జనులెల్ల గలత జెంద
లక్ష్మి లేకయా యాపుర లక్ష్మిపోయె|| 100

కుశలవుల జననము

వచనము:- అచ్చట వాల్మీకి మహాముని ఆశ్రమమున నున్న జానకీదేవిని వనదేవతగ నారాధించి ముని కాంతలు యెల్లవేళలా సేవించుచుందురు.
101

కం:- ముని పల్లెయందు సీతకు
మునికాంతలు సేవజేయ మురియుదురెపుడున్
మనమలరగ జేయుదురా
వనఫల పుష్పములు దెచ్చి వనితలు ప్రేమన్ 102

కం:- అనవరతము రాముని దన
మన మందున దలచు సీత మగువలతో నా
ముని యాశ్రమమున గల యా
వనతరు లతికాని కుంజ వాటిక పెంచున్ 103

వచనము:- ఆశ్రమమును శుభ్రపరచుట యందును, అందలి మృగపక్షిశాబకముల పెంచుట యందును మునికాంతలు వారించుచున్నను సీత వారితో ఆయాపనులయందు పాల్గొను చుండును. ఒక్కనాడా సీతాదేవి పూలమొక్కలకు నీరు పోయుచుండ వాల్మీకి మహాముని ఆశ్రమమునకు వచ్చి ఆ సాధ్వీమ తల్లిని జూచి విచార వ్యగ్రమంబుల - 104

సీ:- పాలిత నాథుని పత్నియైన సీతమ్మ
కష్టాలు పడుచుండె కానలోన,
పట్టు వస్త్రంబులు బాగుగా ధరియించు
కాంత గట్టెను నేడు నార చీర
పెంకత్తియల తోడ సేవలొందెడి రాణి
మునుల సేవలయందు మునిగి యుండె
[illegible] సహియించు వనిత సీతాదేవి

పడియుండె నీరీతి పతిని బాసి॥ 105

తే.గీ.:- రామచంద్రుని యిల్లాలు రమణి సీత
నిండు చూలాలి తే యుర్వి నందగలిగె
విధివిచిత్రమ్ము లెంతయు వింతగాదె
యనుచు చింతించె మదిలోన యతివరుండు 106

వచనము:- అంతనొక్క శుభ ముహూర్తంబున - 107

తే.గీ.:- పంచ గ్రహములు గురునితో మించి వెలుగ
శుభమునే రామలైదింటి జూపుచుండ
రఘుకులేశుని యిల్లాలు రమణి సీత
గనియె సుతులిద్దరిని నొక్క కాలమందె 108

వచనము:- మునికాంతలు పరుగున బోయి వాల్మీకిముని పుంగవున
కావార్తనెరిగింప నతడును సహర్షంబుగ 109

కం:- కుశలంబేగొని వారల
కుశలముకై నాలవంబు గూర్చియునపుడే
కుశలార్థమంత్రములతో
కుశ రక్షలుగల్గజేసె గురువుల జేర్చిన్॥ 110

కం:- కుశలవ మార్జన వలనన్
కుశలవులని పేరులుంచి గులవర్ధనమున్
యశమును గలుగగ వారిని
బశుపతి రక్షించుననుచు బలికెను మునియున్॥ 111

వచనము:- వారి జనన లగ్నములు పరిశీలించి అమందానందంబున
జానకి దేవి, శతశేగి - తల్లి! నీ బిడ్డలనమాన
వరాస్త్రశస్త్రశోభిరాజులు. రఘువంశయశోభూషణులు,
శ్రీరామచంద్రునే, మించు పరాక్రమ సంపన్నులు
అయోధ్యాసింహాసన మధిష్ఠించి పెక్కేండ్లు భూమిని పరిపాలింతురు
సుమా యని జనక జానకీదేవి కన్నీరు మున్నీరుగా విలపించుచు

- పితృదేవా! నాకెంతటి అదృష్టమో! రాజాంతఃపురముల నల్లారుముద్దుగ పెరుగవలసిన శ్రీరామచంద్రుని అనుంగు బిడ్డలీ యడవులలో ప్రచ్ఛన్నముగా నుండ వలసి వచ్చెనే! అయోధ్య యందు వైభవోపేతముగా జరుగ వలసిన పుత్రోత్సాహము ఏ విధముగా అడవుల పాలయ్యెగదా! ఇది వినిన రామచంద్రుడెంతటి ఆనందము నొంది యుండును. జనని కౌసల్యాదేవి యెంతటి సంతసముగలిగెడిది నా దురదృష్టమువలన వారికిని నాకును గూడ సంతాపమే మిగిలెను. అని వాపోవు చున్న సీత నూరడించి తల్లీ! చింతింపకుము. నీ కష్టములు దీర్చ నిన్నారాముని కర జేర్చెడి అసహాయ శూరులు నీ వద్దనుండ నీకు చెంగేల నమ్మా! వీరిని విద్యాధికులంజేసి అయోధ్యాసింహాసనమధిష్ఠింప జేసెద, నీవును నీ భర్తతోసుఖించగలవని యూరడించెను. వాల్మీకియు వారికి జాతకకర్మలు జరిపించి కుశలవులని శుభనామములుంచెను. సీతయు తన బిడ్డలను జూచుకొనుచు వారి ముద్దుపల్కుల నానందించుచు, వారల సంరక్షణలో తన బాధనా పని వారలతో చెప్పుకొనుచు ఒక్కొకప్పుడు దుఃఖించుచు, నొక్కొపరి ఆనందించుచు వారల లాలన పాలనలతో ప్రొద్దుపుచ్చుచుండును.

112

కం:- జోజో రఘు కులదీపక
జోజో నానోముపంట జోజో తనయా!
జోజో మామాదశరథ
జోజో మాజనక రాజ జోజో తనయా!|| 113

కం:- మీ తండ్రి రామ చంద్రులు
మీ తాతా దశరథేశమేదిని పతియే
మాతా మహులా జనకులు
మా తండ్రివిడుత నొందు మీ సంకటముల్|| 114

వచనము:- ఈ విధముగా రక్షలందించు కొనుచుండ వారు ఐదువత్సరముల ప్రాయము గల వారైరి. వాల్మీకియు వారల విద్యాభ్యాసమునకై వాల్మీకి యుపనయన సంస్కారము చేయించి విద్యలు నేర్పుచు ధనుర్విద్యయందుగూడ వారల ప్రవీణులజేసెను. సింహకిశోరముల వలె నా కుశలవులు పదివత్సరముల ప్రాయమునకే సమస్త విద్యలయందును ఆరితేరిరి. వాల్మీకి తాను నారదప్రబోధము వలనసర్వజ్ఞుండై శ్రీరాముని దివ్యచరిత్రను "శ్రీ మద్రామాయణము" ను గ్రంథమును గాయత్రీ మంత్ర బీజాక్షరములతో సంపుటీకరణము చేసి ఆరు కాండలుగా రచించెను. (ప్రస్తుతము తన యెదుట జరిగిన చరిత్రను శ్రీరామనిర్యాణము వరకును ఉత్తరకాండగా చేసి మొత్తము యిరువది నాలుగువేల శ్లోకములతోనేడు కాండలను రచించెననునది జగద్విదితము) తాను రచించిన "శ్రీమద్రామాయణము" ను కుశలవులకు నేర్పి వారిచే నారామాయణచరిత్రను దేశమంతటా ప్రచారముగావింప సంకల్పించిన వారై వారలనా యత్నముచేసెను వారును రామగాథను మధురాతి మధురముగా గానము చేసి వినిపించెడివారు. కుశలవుల గానమాధుర్యమునకు ఆశ్రమ వాసులా బాల గోపాలము ఆనందమున తన్మయులై రామ భక్తులై రాముని పూజించెడివారు. కుశలవులకు శ్రీరాముని చరిత్రమత్యంత ప్రియమైనది. శ్రీరాముని తమ ఆదర్శ పురుషునిగా, గురువుగా, దైవముగా నారాధించెడివారు. శ్రీరాముని ధైర్యసాహసములు గానము చేయు నపుడు తామే శ్రీరామునిగా భావించి ఆ పాత్రయందు లీనమగు చుండిరి. వారిని జూచి జానకి ఆనందమును దుఃఖమును గూడా ననుభవించుచుండెడిది. 114

తే.గీ:- గురువు వాల్మీకిగాని కుశలవులును
శ్రుతులు శాస్త్రంబు దవ్యక కృతులు గూర్చి
రామచరితంబునంతయు రమ్యముగను

పాడు చుందురెంతయో భక్తిమీర॥ 116

తే.గీ:- చదివి వినిపించు కుశలుంత చక్కగాను
అర్థమును చెప్పువారలపురవినయముగ
మధుర భావంబు లొలికించి మత్తుగొల్పి
తెలియజేయుదురా కథ తెల్లముగను॥ 117

సీ:- అయోధ్య కేతెంచి యా బాలురిద్దరు
శ్రీరామచరితంబు చిత్రముగను
వీధుల దిరుగుచు వినిపించుచుందురు
ప్రజల వేనోళ్లతో ప్రస్తుతింప
చిన్నారి కుశలవుల్ చిత్తమ్ములలరించి
గానంబు జేయగా కాంతలంత
పరుగున నేతెంచి పలుమారు జూతురు
రాచనగరునున్న రమణులంత 118

తే.గీ:- ఎంత చక్కని బాలురో యింతి జూడు
ఇట్టి తనయులు గలుగగా నెట్టి తపము
జేసెనో తండ్రి యే పూజజేసె తల్లి
అనుచు బల్కుదురా పుర యతివలెల్ల॥ 119

వచనము:- కర్ణాకర్ణిగ వారిగురించి విని రాముడు వారలబిలిపించి పాడ మనెను. తన చరిత్ర కన్నులకు కట్టినట్లుగా వినిపించిన వారి గానమాధుర్యమున కలరి, హర్షాతిరేకంబున నరలు పులకింప తన సీతయే యా బాలుర రూపంబున నగుపడెను. ఆబాలురేగాక ఆ ప్రాంతమంతయు సీతామయమై కన్ను క్రుశువులట్లై మోహావేశంబున నేమియుగనుపింప లేకపోయెను. చిరునవ్వులొలికించు వారి ముఖారవిందములును అమృతప్రాయములగు వారి మాటలును జూడ తన సీత యేతన్ను పలుకరించుచున్న భ్రాంతిగలిగి సీతాసీతాయని దుఃఖించుచులోనికేగెను. కుశలవులును తమముని వద్దకు జనిరి. 120

"శ్రీరాముడశ్వమేధయజ్ఞము చేయుట"

తే.గీ:- రామచంద్రుని యిల్లాలు రాణి సీత
అడవి పాల్జేసినందున నసుభరింపు
దమము భూదేవి కోపించె ననగ కరవు
కాటకంబులతో ప్రజల గాసిజెందె॥ 121

వచనము:- సుభిక్షమైన రామరాజ్యమున దుర్భిక్షము చేసుకొన్న దురదృష్టవంతులము. పరమసాధ్వీమతల్లియగు జానకీదేవిని నిందించిన పాపమూరకపోవునా! అని అయోధ్యావాసులు కరువుకాటకములతో బాధపడుచు- 122

తే.గీ:- ప్రభుతో చెప్పుకొనలేక ప్రజలు మిగుల
తల్లడిల్లుచునుండి రాతరుణమందు
గురువులరుదెంచి రామున కెరుగజేసె
అశ్వమేధమ్ముతో శాంతినందు ననుచు 123

కం:- సతిలేకను యజ్ఞంబులు
సతులేవిధి చేయగలరు పద్ధతి లేకన్
గతి దప్పి పనులు చేసిన
మతిమంతులు మెత్తురొక్కొ మహిపతినైనన్- 124

తే.గీ:- ఏకపత్నీవ్రతుండనే నెరుగరొక్కొ
ఒజ్జచేయంగగలుగుదు యాగమనిన
గురుసమూహము ప్రజలమేల్కోరి యట్లు
స్వర్ణసీతతో యాగము సల్పుమనుచు 125

తే.గీ:- సమ్మతించెను రాముడు సతియు సీత
స్వర్ణరూపముతో తన సరసనుండ
సంతసంబున యజ్ఞము సల్పుటకును
పురజనంబులు చాలముచ్చటగు చుండ 126

కం:- గురువుల యాదేశమ్మున
వరవలవారిగను మందివస్తువులెల్లన్
పురమందు జనులు దెచ్చిరి
మరియాదలు దప్పకుండ మహారాజునకై 127

తే.గీ:- ఒక్క మూహూర్తమందున వెనరగాను
అశ్వమేధము జేయగ యవనిపతియు
పంచకల్యాణి గుఱ్ఱమ్ము పట్టి దెచ్చి
పట్టికను వ్రాసి శాసింప వదలి రపుడు 128

వచనము:- శ్రీరాముని అనతిని శత్రుఘ్నుడు చతురంగ బలములు వెంటరా అశ్వము వెనుకొనితరలెను. అదియును అంగ, వంగ, కళింగ, మగధ మాళవాది దేశంబులు దిరిగి తిరిగి వాల్మీకి మహాముని తపోవన భూముల బ్రవేశించెను. యొక్కడ జూచినను ప్రజలు భక్తి ప్రపత్తులతో దానికి మ్రొక్కుచు, పూజించుచు రామునికి విధేయులై యుండిరి. ఒక్కనాడు లవుడు మునిబాలురతో నాడుచు అటుదిరుగుచున్న 129

కం:- యాగాశ్వమ్మును గనుగొని
వేగమె నాదరికి జేరి వింతగ జూచెన్
బాగుగ నున్నది భళిరే
యీగుఱ్ఱంబనుచు దానినెక్కగ దలచెన్ 130

వచనము:- ఆ లవుని జూచినంతనె యాగుఱ్ఱము మాలిమయ్యైన రౌతునొద్దకు వలె కదలక బెదరక నిలచెను. లవుడు దానిని, నిమురుచు, బుజ్జగించుచు, దాని నుదుట గల పత్రికను జూచెను. అంతట లవుడాశ్చర్యంబున అగుఱ్ఱమునొక తరువుకడకు దీసికొనిపోయి, అచెట్టు మొదలకట్టి దానినుదుట గల పత్రికను విప్పి క్రిందకుదిగి అందలి విషయములు చదివెను- 131

సీ:- శ్రీరామ చంద్రుడా శ్రీహరి జాతుడు
రఘువంశరాముడు రామ విభుడు

ధర్మావతారుండు దశరథరాముండు
కౌసల్యబంగారు కడుపు పంట
వీరాధివీరుండు విక్రమోపేతుండు
రావణ సంహారి రణవిజేత
దేవాదిదేవుండు దివ్య ప్రభావుండు
సాధురక్షకుడుసా జన్మమూర్తి 132

తే.గీ:- అట్టి అయోధ్యాధిపునిది హయము దీని
బట్టగాలేరు యెంతటి దిట్టలైన
పట్టగలవీరులెవరైన పట్టికట్టి
మమ్ము గెలిచిన యిత్తుము మావురమ్ము!! 133

తే.గీ:- అనుచు బదువుచు మరిమరి యాగ్రహమున
మండిపడియెను లవుడంత మదిని చాల
వీరులే లేరు రామ్మని విశ్వమందు
వీరి దర్పమ్మునడగింది వేతునేను!! 134

తే.గీ:- వీరులేలేర భువిలోన వీరిగాక
యెరుగ జేసెద మాశౌర్యమెంత గలదొ
హయము బట్టెద లెవ్వారడ్డమైన
గర్వి గరపింతు వారల గర్వమడచి!! 135

కం:- హరిహరులడ్డంబైనను
దురగంబును విడువ నేను దురమున గెలుతున్
అరివీరభయంకరులము
ధరలో లవకుశుల గెలువ దరమెవ్వరికిన్!! 136

వచనము:- అని లవకుమారుడు రోషకషాయిత లోచనుడై యుక్తారతో వాగుర్రము నెకవెత్తుకుకు గట్టి, వదియును వానికి లొంగి యుండెను. మునిబాలురు భయముతో లవకుమారా! మనకీగుర్రమెందులకు! అదిగో! యుద్ధకోలాహలము వినబడుచున్నది. దివ్యైగాలోయను. దీనిని వదలి పారి పోవుదమురమ్మన, లవుడు వేసిగుర్రమును

నిలువను మీకు భయముగలిగినచో పొండని అక్కడనే ధైర్యముగా నిలచెను. వారును అవుని బాలబాలక భయముతో అక్కడనే నక్కియుండిరి. ఇంతలో శత్రుఘ్నుని సైన్యము అశ్వము జాడలంబట్టి అక్కడకు వచ్చి బంధింపబడిన అశ్వమును దాని ప్రక్కనే నర్తిన చేతులుంచుకొని వీరరసావతారమోయను నటులనిలచిన తేజోమూర్తిని జూచి ఆశ్చర్యంబున - బాలకా! నీవేనా యీ అశ్వమును బంధించినదని యడుగ, లవుడు దర్పముట్టిపడ అవునని బలికెను. శత్రుఘ్నుడా బాలుని గర్వమునకు ముచ్చటపడి - 137

కం:- ఎవ్వరి బాలుడవోయీ!
యెవ్వరి దరిబట్టినాడ వీయశ్వమున్
ఎవ్వని దిరిగేడి వారవు
యి వ్వారునమేల నీకు యెరుగంజెప్పుమా॥ 138

వచనము:- అన లవుడు - 139

కం:- పేరడుగుట మర్యాదయె
పేరులెందైనగాని పేరుగవందున్
పేరును జెప్పుటె లోకపు
తీరును గమనించి బల్కు తెలియదెనీకున్॥ 140

కం:- ఎవ్వరి వారని జెప్పి
ని వ్వనిలో రణముచేయ నెంచితో జెప్పుమా
యివ్వారుణంబు ఏదువను
రెవ్వరు జెప్పినగాని యెన్నైననికన్ ॥ 141

కం:- బాలుని జూడగ మదిలో
బాలగ సంశయము గలిగె శత్రుఘ్నునకున్
లీలగ సీతారాముల
పోలికలే గానుపించి పొందెను భ్రమమున్ ॥ 142

కం:- బాలక నీమాటలువిని

చాలగ సంతసము గలిగె కార్యము జూడన్
బాలుడవే వీరుడవన్
బాలురతో పోరవమ్ము పరుగున నింకన్ ॥ 143

వచనము:- అది విని లవుడు - 144

కం:- వీరుడవగుదవ యేనిన్
పోరుమునాతోడ లేద పొమ్మువలకు నీ
పూరకమాటలతోడన్
పోరకయే దివిచితలు పొందగ గలవే ॥ 145

కం:- బాలుని పల్కులు వినినే
బాలకవిను విదుభలేదు జగదమునంగా
బాలుర యాటలుగావుర
వాలావును దెలియలేక నను జెనకెదవే ॥ 146

కం:- అనిపల్కి శరము బట్టెను
ఎనరాబాలకు దయింక వేయుదు శరముల్
గనబాలవు బ్రతుకిమ్మోర
మన బాలవు నుమ్ము యింక మరలుము వేగన్ ॥ 147

తే.గీ.:- చిన్న వారవు నీవని చెప్పుచుంటి
పొమ్ము హయముమువిడచి పోయమ్మదరికి
యెరుగ బాలవు యుద్ధము లేల నీకు
ఈడు వారలతో పోయి ఆడుకొమ్ము ॥ 148

వచనము:- ఆ మాటలు విని లవుడు - 149

తే.గీ.:- చిన్నవారము నేనని యెన్నబోకు
కార్యముండిన ముందుకు సాగవమ్ము,
వట్టి మాటలతోడని వారవమ్ము
పొంద గలుగుదువే నీవు పోరుగాక ॥ 150

కం:- అని గర్వమున బలికెడి
చినవానిని జూచ జూచ చెంతమ్ము క్రోధం

అని చేయముందు కురికెను
ధనువును సంధించి వేసె దగిన శరంబుల్ ॥ 151
కం:- ఇరువురు పోరిరి యచటన్
సరియగు శౌర్యమ్ముతోడ సరివీరులనన్
మురిమురి బల దర్పమ్ముల
గరిపై లంఘించి పోరు కరియేయవగన్ ॥ 152
కం:- శత్రువులను నిర్జించెడి
శత్రుఘ్నుడు గురియ జేసె శరవర్షంబున్
శత్రు జితుండగు రాముని
పుత్రునిపై సంతలవుడు పుడమినిబడియెన్ ॥ 153
తే.గీ.:- పడిన బాలుని దరికేగి పట్టి జూచి
ముద్దులొలికెడి యామోము ముదముగొల్ప
పట్టితన రథమందున బెట్టజనియె
వచ్చి మునిసుతుల్ కుశుని కావార్త చెప్ప ॥ 154
కం:- అది తెలిసి పరుగు పరుగున
మదిలో భీతిల్లి రథము మార్గములోనన్
పదములు తడబడ జాలిం
బదరుచు వేయంగ చెరగినా కుశుడపుడే ॥ 155
తే.గీ.:- ముందు జనుచున్న శత్రుఘ్ను ముందువేసె
శరము మంత్రించి సమ్మోహ శరమునపుడు
మంత్ర శక్తికి వారలు మళ్ళవేగ
లేచి వచ్చెను లవుడప తీరగాను ॥ 156
కం:- అగ్రజకుశుడున్నిలువగ
ముద్దులొలుకుచున్నవారి మోములుజూడన్
అగ్గి దిఖలయని మనమున
వీర్జరి ధైర్యమ్ము మెచ్చె నెంతయుప్రేమున్ ॥ 157
వచనము:- ఆ కుశలవులచే జాయము పరధ్యానముగానున్న

శత్రుఘ్నునిపై వాడియైన బాణములిరువురును ఒకేసారి వేయనతడు నేలకొరిగెను. రాజభటులు పరుగున పోయి శత్రుఘ్ని విషయమెరిగింప రాముడు విషాద విస్మయంబులు చెనగొన భరతుని పిలిచి పొమ్మన నతడును బాలుర గెలువుట బ్రహ్మవిద్యయా! సైన్యమేలనని తానే రథమధిరోహింప లక్ష్మణుడును వెంట వెళ్లెను. మునిపల్లెదరి జేరి, అటుబంధింపబడిన గుఱ్ఱమును దానివద్ద జగజెట్టిలవలె నిలచిన బాలురను జూచి -

158

కం:- హరిహరుల వోలె నిలచిన
సరిగానెక పోల్కినున్న చందముగనియా
దరి జేరి ప్రేమమీరగ
మరిమరి మెచ్చుచును మంచి మాటల తోడన్ ॥ 159

ఆ.వె.:- ఎవ్వరారు తెలియ రివ్వంగమీరలు
అడవి తిరుగు మీకు నక్కఱేల
రండు మాపురంబు రాజ్యకాముకులిమ్ము
రణమదేల మీకు రాముతోడ ॥ 160

వచనము:- అని భరతుడు వారలకు నచ్చచెప్ప వారును తమలోతాము నవ్వుకొనుచు 161

కం:- వీరుడవైనను యిటులన్
గారవి వాక్యములేల గాదని మమ్ము
పోరక గొనిపోజాలిన
ధీరక విడువుటయెఱుగరు పోమ్మావలకున్ ॥ 162

వచనము:- అది విని భరతుడాగ్రహావేశంబుల, మూర్ఖులారా! పసివారలని చెప్పితిగాని చాలగాదు. లక్ష్మణా యికవీరల విడువరాదు. వీరిని బంధించి అశ్వమును తీసికొని పోదము. అని శరమును సంధించి ఒరీ! దీనితో మీ ఆయువు సరిగామకొనుడు

163

తే.గీ.:- తలచుకొను తల్లిదండ్రిని దైవములను
అనిన భరతుని జూచి వారనిరి యిట్లు
పతిని బంపించి రాజ్యమ్ము సుతునకిమ్ము
తల్లి వంటిది గాదు మాతల్లి జూడ ॥ 164

కం:- అని పల్కెడి లవకుశులన్
గనుగొని క్రోధంబుతోడ కాలాంతకుడై
వినువీధి మంట లెగయగ
జనివెనక శరమ్ము వింట బంధించి విడిన ॥ 165

వచనము:- అగ్ని జ్వాలలు వెదజల్లుచు వచ్చుచు [illegible] మును
జూచి లవకుశులు ధనుర్బాణములు వదలి [illegible]
- మాతండ్రి దైవాంశ సంభూతులవి [illegible] మాతల్లి [illegible]
సత్యమేని, సాధ్వీమతియైన మా తల్లి రక్షణ [illegible] మమ్ము
నీవును రక్షింతువుగాక అనిపల్కిన -

166

తే.గీ.:- వహ్నిబాణమ్ముతు బాణమ్ము వచ్చుచుండ
బాలురా బాణముకు మ్రొక్కి భక్తిమీర
మరలె బాణమ్ము వెనుకకు మంటలన్ని
చూచి లక్ష్మణభరతులు ధరణి కొరగ ॥ 167

వచనము:- మూర్ఛిల్లిన వారిని జూచి [illegible]
అయోధ్య కరిగి సమస్త మెరింగి రాఘవునకు విన్నవించిరి 168

కం:- ఏమని చెప్పుదుమయ్యా
యీ మహిమను గలదిగాని యెరుగం దెవదున
[illegible]
[illegible] ॥ 169
[illegible]
[illegible]

బాలురు వారిని గెలువన్
బాలురుగూల్చిరి మున్నుర వశ్యుని భరతున్॥ 170

కం:- అని విని రామునికెంతయు
ఘనమగు దుఃఖమ్ము మదిని గలిగెను చాలా
విననయ్యె వింత రీతుని
గనవయ్యెను వేరు మనకు కాలముదప్పెన్॥ 171

వచనము:- అని కొంతసేపు దుఃఖించి లేచి సైన్యమాయత్తమై వెంటరా రథ మధిరోహించి ముని పల్లెదరికి వచ్చి అచ్చట పడియున్న తమ్ములను జూచి దుఃఖాక్రాంతుడై తనకింత దుఃఖము గలిగించిన వారెవరాయనివిచార- 172

కం:- దశవత్సరముల బాలురు
దశదిశలన్ వెలుగజేయు ధైర్యము తోడన్
దశరథరాముడు దలచెను
పశుపతి ప్రత్యక్షమయ్యె బ్రహ్మతోగూడన్॥ 173

తే.గీ:- చిన్నబాలుర దెస జూచి తమ్ములౌరె
మరచె రాముడు దుఃఖమ్ము మరచియంతో
తన్మయంబున వారల దరిజేరి
అక్కు నిలచుంచె తన రూప మనుచు దలచి॥ 174

వచనము:- విచారమావహించిన తేజోమూర్తిని జూచిన కుశలవులును తనువునవ్వు కలిగిన్గా యోద్ధయో తెలియని అనుభూతి లోనై
చేతులు జోడించి నమస్కరించిరి. శ్రీరాముడును విస్మయానందము
నెరుగన వారల దీవించి 175

ఉ:- ఎవరి బాలురు! మీరే
[illegible]!
[illegible],
[illegible]॥ 176

కం:- కోరిన యిచ్చెద నంటి వి
కోరుటకును యాచకులమె కోసలనాథా!
కోరినది యిదయు గలయీ
ఏరత్నమెగలదు మాకు నంటివ రాజా! 177

తే.గీ:- చిన్నవారల మేమని యెన్న బోకు
కార్యమున్నను మాతోడ జరుపు రణము
వట్టి మాటలు మనకేల బట్టు కరము
హయము గెలిచిన వారిదే అయ్యయోధ్య|| 178

వచనము:- అంత రాముడా కుశలవులతో- 179

సీ:- ఏమిరా బాలురు! యింత పంతము మీకు
నాతోడ యుద్ధమ్ము నడుపగలరె!
అల్పప్రాయము వారు తాటకి బరిమార్చి
ముక్కంటి విల్లును ముక్కడించి
దండకా వనమున దనుజుల హతమార్చి
బలశాలి యావాలి బలమడంచి
వారిధి బంధించి వడిగ లంకకు జని
దశకంఠు జంపితి దిశలువెలుగ|| 180

తే.గీ:- అట్టి నాతోడ బోరుట కెట్టివారు
చిన్నవారలు మీరు ననెన్నగలరె
హయము మీకేల బోయి మీరాడుకొండు
ముద్దు బిడ్డలు మీరెవు యుద్ధమేమి! 181

సీ:- అడుదాని జంపుటదియొక కార్యమే
సాటివారితో పోరు సలుపవలయు
శివుని విల్లువిరచి సీతను గొంటివి
చెప్పుదువే నీవు గొప్పగాను
మొదురవిలంచి బోరు వింతయా [illegible]
[illegible]

దనుజాళినమునేయ దగునని వారల
స్థావరంబులకేగి జంపదగునె|| 182

ఆ.వె:- అయు నెరిగి జంపవదివికే వెళ్లను
పట్టిమాటలేల గట్టి పెట్టు
వెట్టి రక్కసులమె వెనుకాడుటకు మేము
రమ్ము గెలుపు మమ్ము దమ్ములున్న|| 183

ఆ.వె.:- అనుచు బల్కువారి నాశ్చర్యముగ జూచి
రాముడనియె మీకు రణములేల
పప్పు దప్పళములు పలుమారు భుజియించు
విప్రసుతులు మీకు విజయమేల?|| 184

కం:- పలుమారు విప్రసుతులని
బలికిన మేమూరుకొనము బలు వీరులమున్
పలుమాటలేల రణమున
నిలచి గెలువు కార్యమున్న నిపుణులైనన్|| 185

కం:- ఆ పలుకులు విని రాముడు
కావున బాలురకు నింత ధైర్యము శౌర్యం
బేవగదిగల్గెనని మది
ఆ వనిబాలకుల జూచి యాలోచించెన్|| 186

తే.గీ.:- ఎవరిబిడ్డలు తలిదండ్రు లెవరిమీకు
యేది నామము కులమేది యెరుగ జేయు
డెవరునేర్పిరి యీవిద్య లెవరు గురువు
ధన్యులైనమ్ములనుగన్న తల్లి దండ్రి|| 187

వచనము:- రాముని మాటలు విని లవకుశులు నవ్వుచు - 188

కం:- కులగోత్రంబులు దెలిపిన
ఫలమేమియు గలుగబోదు సమరంబునకున్
కులనామము లడ్గనేల
[illegible]|| 189

కం:- [illegible]
[illegible]

వియ్యమునకు గాదుయిప్పుడు
కయ్యమునకు వచ్చినావు గద ఓరాజా!॥ 190

కం:- తియ్యని మాటలతోడన్
నెయ్యంబున హయముగొనగ నెంచితివేమో
కయ్యంబున గెలువకని
కియ్యమునిక దీనినంచు యెరుగుము నీవే॥ 191

వచనము:- ఇన్ని మాటలేల రమ్ము రణమున గెలచిన వారదే హయమును అయోధ్యయుగూడ అవినపాలుచేయుచున్న లవకుశులజూచి రాముడాగ్రహావేశమ్ములతో శరమునంధించి విడచిన ఆ శరమునకు మ్రొక్కుచు బాలురు - 192

కం:- మాతల్లి పరమపావని
యా తల్లియె మాకు రక్షననవరతంబున్
మాతండ్రి దేవదేవుం
డాతడు ప్రేమైకమూర్తియై గాచుమమున్॥ 193

వచనము:- లవకుశులపై వేసిన యారామబాణము వెనుకకు దిరిగి రాముని సైన్యమును మరియుంచెను. అది చూచి రాముడాగ్రహంబున నారాయణాస్త్రమును సంధించి సమంత్రకముగా విడువనెంచిన సమయమున వాల్మీకిమహాముని వచ్చి రామచంద్రా! ఆగుము. నీవేయడిగిన లోకంబులు నిలుచునే! అని వారి మధ్య నిలచెను. శ్రీరాముడు భక్తితో మునికి నమస్కరించెను. కుశలవులును వాల్మీకి గురువర్యుల పాదములంటి నమస్కరించిరి. వారిని దీవించి, శ్రీరాముని ముందు నిలిపి రామచంద్రా! ఈ శుభక్షణము కొరకే యెదురు జూచుచుంటిని. ఈ బాలురు మీ [illegible] యశోధనులు, శ్రీరామచంద్రుని బిడ్డలు, పరమపావని సాధ్వీమతల్లి జానకి దేవి గర్భశుక్తిముక్తాఫలములు. [illegible] [illegible] మహా! [illegible]! [illegible] [illegible]

అయోధ్యాపురాధినాథులు రామచంద్రప్రభువు నమస్కరింపుచున్న కుశలవులు సంభ్రమాశ్చర్యంబున రాముని పాదములకడ మోకరిల్లిరి. శ్రీరాముడును తన్మయత్వమున, ఆనందబాష్పంబులు గురియ, బిడ్డలలేవనెత్తి, కౌగలించుకొనియెను. పుత్ర పరిష్వంగములో రాముడును, పితృప్రేమలో కుశలవులును పులకరించి కొంత తడవట్లే యుండిరి. రాముడు బిడ్డలను మరి కౌగలింపుచు వెక్కి ఏడ్చుచు కుమారుల మూర్కొని వాల్మీకిం జూచి - గురువరా! ధన్యుడను. వీరిని జూడగనే యెందుకో అనన్యమైన అనుభూతికి లోనైతిని. నాదేవి జానకీదేవి క్షేమమేగదా! మునీంద్రా నా సీతను కాపాడి, నా బిడ్డలనింతటి వీరులనొనర్చి నన్నును మా వంశమును నుద్ధరించిన మహాత్ములు మీరే. నా కృతజ్ఞతా పూర్వకమైన నమస్కృతులివి ఆ ముని పాదయుగం చెంత వాలెను. వాల్మీకియు రామచంద్రుని లేవనెత్తి రామా! నీ పుత్రులు వీరాధివీరులు అసహాయశూరులు సుమా! అన్నిటా నిన్ను మించిన వారలే [illegible] తన సేనాధిపతులందరి [illegible] అజేయులైన భరతలక్ష్మణశత్రుఘ్నాది సైన్యములతోను ఎదురొడ్డి నిలువ [illegible] రామునకును మునీంద్రులకును నమస్కరించి సంగతినంతయు [illegible] అమందానందంబున కుశలవులం గౌగలించుకొని ఆనందబాష్పంబులు గురియించిరి. రాముడును మునివరా! జానకీదేవిని రప్పింపుడు మీ పెంపుడైన సీతను పుత్రులను దీసికొని అయోధ్య కరిగెదను. వాల్మీకియు సంభ్రమంబున సీతను దోడ్కొనిరమ్మని శిష్యులను బంపెను.

[illegible]

నమస్కరించిరి. సీతయు రాముని వద్దవచ్చి చేతులు జోడించెను.
194

సీ:- కాషాయ చీరతో కాయంబునే గప్పి
భూషణ రహితయై భూమి జాత
శుష్కించె దేహమ్ము శోకవహ్నిని దాల
దీనత్వమే ముఖదీప్తి యనగ
తనువు సగమె దాల తలకట్టుముడివైచి
పేదముత్తైదువై ప్రియుని చేరి
కన్నులారగ రాముగనుగొనుచును జార
నానంద బాష్పాలు అర్ఘగించె|| 195

తే.గీ.:- ఎట్టకేలకు దలయెత్తి యుంచి సీత
నీదు తనయులగొనివచ్చి నీకొసంగ
పతితి కష్టమ్ము లెన్నియో సర్వమేత
నాకు సెలవిమ్మునని చీరె నాథునేడు|| 196

ఉ:- మోసితి నిందనేను నికమోయగ జాలను నీదు సిసుతుల
దోసిలి యొగ్గి వేడెదను దనముతెంచకు రామచంద్రనే
రోసితి జీవితమ్ము ప్రతిరూపులె నీరలు నీకు శ్రేయమో
కోసల నాథ యూవరము గోరితినింతియె జాలునాశికన్|| 197

ఉ:- కళ్ళలు నమ్మి నావతియె కానలకంపెను పూర్ణగర్భిణిన్ —
యుల్లమునందు మమతయు యోరిమితోకసుపిపమాపి యా
తల్లి ప్రజలెవ్వ నంగనిపుడేమని ఒల్కుదు నాదు శీలమున్
దల్లడమందె ప్రాణముకు తల్లిరో నాశక లావెసంగుమా? || 198

వచనము:- అని సీతముకుళితకరములయ్యై భూదేవి ప్రార్థింప
భూమిదద్దరిల్లె ఫెళఫెళా రావంబులతో సీతారాముల మధ్యగానున్న
భూమి [illegible]
[illegible]
[illegible]

అమెనమ్మనబడియుండె సీతాదేవిగారి అనుంగాసనముల గార్వానిగదే
అదివ్యసింహాసనమూ భూమిపరముగ వెళ్ళెను. ఎప్పటియట్లు
భూమిగప్పబడెను. అది చూచి అందరును హాహా కారములు
చేసిరి. కుశలవులాక్రందించుచు రామునిగాగలించుకొనిరి.
రాముడు కన్నీరు మున్నీరుగా దుఃఖించెను. ఈ హఠాత్
పరిణామమునకందరును బాధించిరి. వాల్మీకి మహామునియు
శ్రీరామునూరడించి 199

కం:॥ సీతయభిమానవతియై
రీతిని వినుతాని యిచట రేయింబవలున్
వాతాతపముల భూపై
జాతయుదివ్యమ్మైదలంచి జరిపెను దినములో॥ 200

వచనము:- అనవిని శ్రీరాముడు కొంత తడవు దుఃఖించి, సీతను తనలోనికి దీసికొని రాయి యుంత వినతృను గలిగించిన భూదేవిపై నలిగి శరము సంధించిన! పైనుండి అశరీర వాణి పల్కులు వినవచ్చెను. 201

కం:- శ్రీమన్నారాయణ నీ
వే మహిలోనవతరించి యీరూపంబున్
శ్రీ మీరగ ధరియించగ
నా మహాలక్ష్మియును సీతయై జనియించెన్॥ 202

కం:- గావున వైకుంఠమునకు
నీవును దయచేయవయ్యనిజమునగనుమా
గావలసిన పనులయ్యెను
యా వరలక్ష్మియును ముందు నరిగెను గావున్॥ 203

వచనము:- అదివిని రాముడు విశ్వాసముతో తమ్ములను సమాహరించుకొని
వాల్మీకి మహామును వద్ద సెలవంది. తనయులతోను తమ్ములతోను వైకుంఠము నరుగుచుండగా

అయోధ్యాధిపముఖారవిందము. అంతరి సుఖములయందును విహార మేమిందియుండె. తల్లికై దురపిలు కుశలవులను దరికి చేర్చుకొని శోకమూర్తియై రాముడయోధ్యకు చేరెను. ఆవార్త తెలిసి అంతిపుర స్త్రీలందరును కుశలవులను కౌగలించుకొని సీతకైవిలపించిరి. శ్రీరాముడశ్వమేధయాగము సంపూర్ణముగావించి సీతావియోగమును దిగమ్రింగి తనయులతోనే ప్రొద్దు పుచ్చుచుండెను. ప్రజలకష్టములరయుచు ప్రేమాదరంబుల పాలించు చుండెను. 204

శ్రీరాముని నిర్యాణము

రామ రాజ్యమును తిరిగి పొందితిమని జనులెల్లరును వినయ విధేయతలతో రాముని సేవించుచుండిరి. కొంతకాలమునకు కౌసల్యా కైకా సుమిత్రలు క్రమముగా యిహలోకబంధములు వీడి దివంబునకరిగిరి. భరతునకు తక్షపుష్కరులును, లక్ష్మణునకు అంగద చంద్రకేతులును, శత్రుఘ్నునకు సుబాహు శత్రుఘాతులును అను పుత్రులు దయించిరి. యుక్తవయస్కులగు తనయులకు రాముడు కోసల దేశమున "కుశావతి" యను పట్టణమును నిర్మించి అందు కుశునకును, ఉత్తర కోసలమున "శ్రావతి" యను పురమును లవునకును ఇచ్చి పట్టాభిషిక్తులంజేసెను.

పశ్చిమ తీరమున గల సింధు ప్రాంతమున "తక్షశిల" యను పురమును భరతుని కుమారులగు తక్షునికి "పుష్కరాక్ష" మను పురమును పుష్కరునకు యిచ్చి వారలనందు నధిపతుల జేసెను.

తూర్పుతీరమునగల అంగదేశమున కుత్తర భాగమున నున్న "అంగద" నగరమునకు లక్ష్మణ పుత్రులగు అంగదుని మల్లదేశమునకు చంద్రకేతుని పట్టాభిషిక్తులంజేసెను. దక్షిణ ప్రాంతమందు గల దేశములలో మధురానగరమును

సుబాహునకును విదిశాపురమును శత్రుఘాతునకు ఇచ్చి శత్రుఘ్నపుత్రులనయ్యా పట్టణముల కధిపతుల జేసెను. ఇట్లన్ని యేర్పాటుల నొనరించి తన ధర్మమును కర్తవ్యము నెరవేర్చి రాముడు సంతృప్తుడయ్యెను

శ్రీరాముని వైకుంఠమునకు దీసికొని పోవ దేవతల పంపున యముడు ముని వేషమున రాముని కడకు వచ్చి, రామచంద్రా! నీతో కొన్ని రహస్యములు మాట్లాడవలయును. గావున నెందెవ్వరును నుండరాదు. ఎవ్వరేని వచ్చిన కఠినముగ శిక్షింపవలయునని పల్కిన రాముడు లక్ష్మణుని ద్వారము కడకాపుంచి ఆమాయా మునిని దీసికొని రహస్యమందిరమున కరిగెను. ముని రూపధారియైన యముడు ప్రత్యక్షమై రామచంద్రా! నీ వచ్చిన పనులయ్యె గాన నీయవతారమును చాలించి వైకుంఠమునకు వచ్చేయుమని పల్కి అదృశ్యుడయ్యెను. వారు మాట్లాడు సమయమున దూర్వాసమహాముని వచ్చి రాముని గలుప గోరెను. లక్ష్మణుడందుల కియ్యకొనక రాజాజ్ఞ నెరిగించెను. కాని మహాక్రోధ స్వభావుడును రుద్రాంశ సంభూతుడును నగు దూర్వాసుడు కోపించి 205

కం:- శాపములనుముచు నెరుగక
నీపగిదిని నన్ను నాప నెంచిన యట్టిన్
శపించెదనని ముని
కోపంబున బల్కగాని గుందుచు మదిలో 206

కం:- ఆముని శాపముతో కుల
మేమగునో యంచు దలచి యెంతయు భీతిన్
రామాజ్ఞ మీరి లక్ష్మణు
డామందిరమునకుపోగ అన్నకు ప్రణమిల్లెన్! 207

వచనము:- రామచంద్రుడును తన సత్యవ్రత దీక్ష రాజాజ్ఞనుల్లంఘించిన లక్ష్మణుని కంఠహారముగ [illegible] [illegible] రామునిచరిత

సరయూనదిలో మునిగి యోగమార్గంబున ప్రాణత్యాగముచేసి తననిజరూపమగు ఆది శేషుడై వైకుంఠమునకు జనియెను. శ్రీరాముడును తనకార్యక్రమములన్నియు పుత్రులకొప్పగించి, దివదంబునకేగనిశ్చయించిన వాడై సభనేర్పాటు చేసిమంత్రిసామంతపుర ప్రముఖులనందరును పిలిపించి సభాసదులనుద్దేశించి - మహాజనులారా! నేను వచ్చిన పనులయ్యెను. గాన,నేనీలోకమును వీడి దివంబున కరిగెద. ఈ అయోధ్య వాసులందరును జన్మరాహిత్యము నొంది స్వర్గమున కరుదెంచగలరు. నేడు నాతో రాగోరు వారి శరీరముతోడనే దివంబునకు రాగలరని బల్కి అంతిపురము వీడి సభా భవనము గడిచి కాలి నడకనే కోట సింహద్వారమును గడచి సరయూనదీతీరమునకు బయలుదేరెను. భరతశత్రుఘ్నులును మంత్రిసామంతాదులును పురమందలి వృద్ధులును పెద్దలును శ్రీరాముని వైకుంఠగాములై బయలుదేరిరి. అపట్టణమున గల జనులాబాలగోపాలము రాముని కడసారిగా జూడగోరి వారి వెంటనడువదొడంగిరి. 208

కం:- అవారు దేవ దేవుం
డీ నగరాధిపుని యుంట యీరాముని గా
మానవుడై బుట్టి మనల
గానందము గలుగ జేసి యలరించెగదన్॥ 209

కం:- అవాటి సంతసము మది
కీనాటమయ్యె మనకు నేమనజెల్లున్
మానవ నాధుండిపుడీ
మానవరూపమున నింక మనకగుపడునే॥ 210

మ:- గావున మనమందరమును
కోసలయును రామునితో బొందగవలయున్
ధీరులయు వేగ వేగను

దేవునితో జయమన్నారు దినమును జేరగ|| 211

వచనము:- అని పరుగు పరుగున వచ్చు వారును, శ్రీరామునకు భక్తి విశ్వాసములతో మ్రొక్కు వారును, ఎవ్వరైనను పోవువారలే గదా! అప్పుడు రాముని తోయున దివ్య పదమును పొందగలమని ఒకరి నొకరు ప్రోత్సహించుకొనుచు రాముని వెనుకనే నడువసాగిరి. అయోధ్యఅంతయు గడబిడ వచ్చేనాయని పెద్ద కోలాహలమయ్యెను. రామునితో పోవువారును, వారికి సంబంధించి యువకులును పసిబాలులును శ్రీరామునితో గూడ తమపెద్దలను కడసారిగా చూచుచు విపార విశ్వయుంబులు వెనుగొన సరయూనదిని సమీపించిరి. కొద్దిమంది యువజనులను పసివారును దక్క మిగిలిన వారు రామునితో నుండిరి. అయోధ్య నిర్జన మయ్యేననునట్లుండెను. ఈవిధముగా జరుగునని తెలిసియే రాముడు ముందుగనే కోసలరాజ్యమునకు 'కుశావతి' ని రాజధానిగా చేసి కుశలవుల నందుంచెను.

ప్రజలందరును భయందోళనలతో జూడ, దివమునుండి దేవదుందుభులు మ్రోయుచుండగా అచ్యుత వారు తన్ననుసరింప శ్రీరాముడు సరయూనదిలోనికి నడచెను- 212

కం:- రాముడు జగదభిరాముడు
రాముడు వైకుంఠమేగ రయమునసదిలో
రామాయని ప్రజలు నుడువ
రాముడు దివ్యత్వమున విరాజితుడయ్యెన్|| 213

తే.గీ:- నీలి మేఘంపు ఛాయతో నింత యున్న
దివ్య దేహమ్ము ధరియించి తళుకుబెళుగ
[illegible] పుష్పవృష్టి [illegible]
[illegible] వారికి నతడ నరిగె|| 214

కం:- [illegible]
[illegible]

చరణముల మ్రొక్కి నిలచెను
శరవరదుని బ్రస్తుతించి గరుడుడు గూడన్॥ 215

వచనము:- శ్రీరాముడు శ్రీమహావిష్ణువై శంఖచక్ర గదాపద్మములు ధరియించి గరుడ వాహనారూఢుడై అందరును జూచుచుండగనే ఆకాశమార్గంబున వైకుంఠమున కేగెను. రాముని వెనుక సరయూనదిలో దిగిన వారందరును దివ్యదేహంబులతో ఆ మహావిష్ణువును వెన్నంటి పోయిరి. అది జూచి మిగిలిన వారును ధైర్యముతో రామనామము స్మరియించుచు నదిలో ప్రవేశించి కాంతి పుంజములు వెదజల్లు దివ్య శరీరములతో వైకుంఠమున కేగిరి. 216

కం:- భూతలయంబున ధర్మము
గానగన నవతారమెత్తి కాకుత్స్థుండై
శ్రీవిష్ణువె రాముడనగ
నా వరలక్ష్మియును సీతయై వెలుగొందెన్॥ 217

కం:- శ్రీరాముని చరితంబును
నేరారగ చదువ విన్న నుడివిన గాని
కోరికలెల్ల ఫలించును
కూరిమి వైకుంఠపదము గూర్చును తుదకున్॥ 218

కం:- మంగళము రామచంద్రా
మంగళమో కోసలేంద్ర మహానాయకజా
మంగళ మొసగెద నీకును
మంగళములు గలుగ జేయు - మాకందరకున్॥ 219

గద్యము:- ఇది అత్రేయసగోత్రోద్భవులును, ఆర్వేలనియోగి బ్రాహ్మణులును, రాగంటి వంశీయులును, అగు జోగిరాజుగారి ధర్మపత్నియును, శివ భక్తి ధురంధరయును, "శ్రీ రామలింగేశ్వర చరిత్ర" రచయిత్రియునగు గౌరిదేవిచే రచియించబడిన "శ్రీ గౌరి రామాయణము" నందలి ఉత్తరకాండము సంపూర్ణము-

ఈ "శ్రీ గారి రామాయణము" న బాలకాండమునుండి
ఉత్తరకాండము వరకు ఏడు కాండలును రచియింపబడినవి.
లోకాస్సమస్తా స్సుఖినోభవంతు
లోకాస్సమస్తా శ్శాంతిర్భవంతు
లోకాసమస్తా పూర్ణోభవతు
సర్వం శ్రీరామచంద్రార్పణమస్తు
ఓం శాంతి, శ్శాంతి, శ్శాంతిః
సర్వమును శ్రీరామచంద్రార్పణమస్తు.





వాగంటి గిరిదేవి

గ్రేడు I హిందీ పండిట్ (రిటైర్డ్)
R. C. M. హైస్కూలు
పెదవాడ్లపల్లి వ.గా. సత్యపట్నం
విశాఖపట్నం జిల్లా.